వాసుదేవ్ (?) 
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం f : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 160 పేజీలు: 12 వెల: 6.50

ముంబయి, అసోంలో భారీ వర్షాలు 5లో

బంగారుగనిలో ప్రమాదం: 11 మంది మృతి



# అమరావతి ఇక ఆగదు..

- నిర్మాణాలను ఎవరూ అడ్డుకోలేరు
- నవనగరాలను నిర్మించడానికి నిరంతర కృషి
- అసెంబ్లీ, సెక్రటేరియట్ సహా అన్ని విభాగాలు ఒకేచోట: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణ పనులుకు ఇక ఎవ్వరు అడ్డుపడలేరని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాజధాని పలు ఎక్కడ ఆగాయో అక్కడి నుంచే పనులు ప్రారంభిస్తాం తప్ప,వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు పరిపూర్ణ సహకారం అందించాలన్నారు.ఉద్యోగ కల్పనకు నిలయంగా అమరావతిని రూపుదిద్దుతా మన్నారు.ఆయన రాష్ట్ర ప్రజలకు అమరావతి నిర్మాణంపై సమగ్ర సమాచారంతో లేఖలు పంపారు.అమరావతికి గతంలో విశ్వవ్యాప్త బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు.గత అయిదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విధ్వంసంతో రాజధాని ఖర్చు పెరిగిందన్నారు. వెల్త్ జనరేషన్ పెరగలేదన్నారు. చిన్నపాటి ఉపాధికి కూడా పక్క రాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. అన్ని రంగాలు రివర్స్ అయ్యాయన్నారు. నిధులు ఇవ్వకపోవడంతో మధ్యలో ఉన్న పనులు పూర్తవ్వలేదన్నారు. రెవెన్యూ ఆదాయం తగ్గిపోయిందన్నారు. చివరకు రోడ్లను కూడా వదలకుండా తవ్వుకుపోయారన్నారు. రాష్ట్రంలో భూములు విలువ కూడా తగ్గిపోయింది. హైకోర్టు, హెచ్‌ఓడీ, సచివాలయాలకు సంబంధించిన ఐకానిక్ పునాదాలు అన్ని నీళ్లలో ముంచారు. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలను పూర్తి చేయలేదన్నారు.

గెజిటెడ్ అధికారులు, మంత్రులు, జడ్జిలు కోసం నిర్మించ తలపెట్టిన వాటినికూడా అర్ధాంతరంగా నిలిపేసారన్నారు. 2019లో ఎక్కడున్న పనులు అక్కడే ఉన్నాయన్నారు.ఇప్పుడు వాటిని ప్రారంభిస్తామన్నారు.ఉద్యోగాల కల్పనకు నిలయంగానే రాజధాని నిర్మాణాలకు 27,885,రిటర్నబుల్ ప్లాట్ల కింద 11,820,ఇతర అవసరాలకు 14,037 ఎకరాలు పోను ప్రభుత్వం వద్ద 8,274 ఎకరాలు ఉంటుందన్నారు. ప్రభుత్వం వద్ద నున్న భూమిని విక్రయించి కూడా రాజధాని నిర్మాణం చేయొచ్చని ఆలోచించామన్నారు.

కేంద్ర ప్రభుత్వం కేపిటెల్ గెయిన్ మినహాయింపు ఇచ్చిందన్నారు. రూ.2500కోట్లు ఇవ్వడానికి ఒప్పుకుని రూ.1500కోట్లు అందించిందన్నారు. రాష్ట్రం నడి మధ్యలో రాజధాని ఉండాలని ఆ రోజున అసెంబ్లీలో అప్పటి విపక్షనేత జగన్ అన్నారు. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతో పాటు ఏఐఐబి, జెఐసిసి వంటి సంస్థలు ఆర్థిక తోడ్పాటు ముందుకు వచ్చాయి.సింగపూర్‌తో ఎంఒయూ కుదుర్చుకున్నామన్నారు. మొదటి సీఆర్డీయే మాస్టర్ ప్లాన్, తరువాత రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ అందించింది. నవ నగరాలకు రూప కల్పన చేసి మాస్టర్ కల్పన కేంద్రంగా >>2



సోమవారం ఉదయం పూరీ బీచ్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న రాష్ట్రపతి ముర్ము



సోమవారం మాస్కో విమానాశ్రయంలో ప్రవాసభారతీయులతో ప్రధాని మోడీ

# ఇసుక మార్గదర్శకాలు జారీ

## పాత విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం పాత ఇసుక విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019, 2021 ఇసుక విధానాలు రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అదే సమయంలో ఉచిత ఇసుకపై విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. జీవోకు విడుదలకు ముందు సిఎం చంద్రబాబు నాయుడు అధికారులతో కీలకంగా చర్చలు జరిపారు.పలు మార్గదర్శకాలు జారీ చేసారు.అనంతరం తాజా ఇసుక విధానంపై జీవో వెలువడింది.ఇందులో కొత్త ఇసుక విధానాన్ని రూపొందించే వరకు ఈ విధివిధానాలు వర్తిస్తాయని, రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ఉత్తర్వులో పేర్కొంది.

వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఇసుక తవ్వకాల నిమిత్తం జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీల్లో జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్‌సహా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఉండాలని పేర్కొంది. జిల్లాల్లోని స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ కమిటీలకు సూచించింది. రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లలో 49 >>2

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్



సోమవారం మంగళగిరిలో వైఎస్ జయంతి కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సిఎం రేవంత్. చిత్రంలో పిసిసి చీఫ్ షర్మిల, కెవిపి, తెలంగాణ మంత్రులు మంత్రులు భట్టి, పొన్నం, పొంగులేటి తదితరులు

## ఆయన జ్ఞాపకాలు శాశ్వతం: తెలంగాణ సిఎం రేవంత్

## పిసిసి చీఫ్ షర్మిల నేతత్వంలో ఘనంగా జరిగిన వైఎస్ 75వ జయంతి వేడుకలు

## హాజరైన కెవిపి, తెలంగాణ డి.సిఎం భట్టి తదితరులు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ జ్ఞాపకాలు మనకు శాశ్వతం అని, ఆయన సంక్షేమ పథకాల సృష్టికర్త అని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మన కుటుంబంలో వైఎస్సార్ ఒకరని అన్నారు. వైఎస్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదవాళ్ల గుండెల్లో బలపడుతున్నాయనిచెప్పారు. సోమవారం ఎపిలోని మంగళగిరిలోని సికె కన్వెన్షన్ సెంటర్‌లో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదల గుండెల్లో బలపడుతున్నాయని తెలిపారు.

ఆయన లేని లోటు మనకు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు. ఇక్కడ పార్టీ బలహీనంగా ఉన్నా అభిమానులకు కొదవ లేదన్నారు. వైఎస్సార్‌తో తనకు భిన్నమైన అభిప్రాయం ఉందని అన్నారు. మొదటిసారి శాసన మండలిలో తాను అడుగుపెట్టానని, వైఎస్సార్ దృష్టిలో పడాలని మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిడని అని అన్నారు. పిల్లవాడు అనే కాకుండా, మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిని అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా వైఎస్సార్ తీరు మనకు ఆదర్శమని తెలిపారు. ఎవరు వినతి పత్రం ఇచ్చినా.. అందరికీ సమయం ఇచ్చేవారని అన్నారు. ప్రజాదర్బార్‌లో అన్ని వినతులు స్వీకరించేవారిని తెలిపారు.

ప్రతిపక్ష హోదానుంచి 2004లోకాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందన్నారు. 1999 స్ఫూర్తిని వైఎస్ షర్మిల ఎపిలో కొనసాగిస్తున్నారని అన్నారు. ఎపిలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్ షర్మిలనే అని అన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని అన్నారు. ఇక్కడ అంతా పాలక పక్షమే అని అన్నారు. అంతా బిజెపి పక్షమే అని పేర్కొన్నారు. ఇవాళ ఎపిలో నప్రజల పక్షం వైఎస్ షర్మిల మాత్రమే అని >>2



# 'నీట్' లీకేజి వాస్తవమే

## పునఃపరీక్ష ఆఖరి అఖరి అవకాశం మాత్రమే: సుప్రీం

## తదుపరి విచారణ గురువారానికి వాయిదా

**న్యూఢిల్లీ, జులై 8:** దేశంలో తీవ్ర దుమారం రేపిన నీట్ యుజి ప్రవేశపరీక్ష అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలుచేసింది. ఈ పరీక్షలో పేపర్ లీక్ అయిన మాట వాస్తవమేనని కోర్టు ప్రకటించింది. అయితే ఇది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని నీట్ రీటెస్ట్‌ను తాము చివరి అవకాశంగా మాత్రమే పరిగణిస్తామని స్పష్టంచేసింది. నీట్ యుజి ప్రశ్నాపత్రం లీకు అవకతవకలు అక్రమాలు జరిగాయని పరీక్షను రద్దుచేయాలని సుప్రీంకోర్టులో ఇప్పటివరకూ 38 పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణచేపట్టింది. నీట్ ప్రశ్నాపత్రం లీకైన అంశం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీటెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నాపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తిచేసారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలనిచెపుతాం.

కానీ రీటెస్ట్‌కు ఆదేశించేముందు లీకైన పేపర్ ఎంత మందికి చేరిందో తేలాలని ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారని కానీ అది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని అందువల్ల లీక్ ఎలా జరిగిందనేది ముందు తెలుసుకోవాలని, ఎంతమందికి ఈ లీక్‌పేపర్ చేరిందో గుర్తించారా లేక ఎలా చేరిందో తెలుసుకున్నారా అని ప్రశ్నలు సంధించింది. ఎంత మంది విద్యార్థులఫలితాలను నిలిపివేసారన్నది సమాధానాలు కావాలని, వీటన్నింటిపైనా >>2



సోమవారం రాజమండ్రిలో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం దృశ్యం

# బలమైన శక్తిగా భారత్

## ఎన్డీయె కూటమికి రాష్ట్రంలో సంచలన విజయం

## ప్రజలకు న్యాయం చేస్తాం

## కేంద్రమంత్రి మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 8, ప్రభాతవార్త :** భారతదేశం బలమైన శక్తిగా ఎదగడానికి కృషి చేస్తున్నామని, ఎన్డీయే కూటమికి రాష్ట్రంలో సంచలన విజయం అందించిన ప్రజలకు న్యాయం చేస్తామని కేంద్రమంత్రి ఎల్ మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్‌లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మంజీర హోటల్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ , ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ,జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బిజెపి ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, ఆదినారాయణ రెడ్డి, సుజనా చౌదరి, పార్థసారధి, ఈశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర, జిల్లా మండల స్థాయి బిజెపి నాయకులు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పురందేశ్వరితో పాటు పలువురు మాట్లాడారు. ఎన్నికల తర్వాత తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం కన్నుల పండువగా ఉందన్నారు. 2వేల మంది పాల్గొనడం విశేషమన్నారు. దేశంలో 140 కోట్ల జనాభాతో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించిన ఎన్నికల కమీషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్‌కు ఓటు వేశారన్నారు.ప్రజలు అందించిన తీర్పుకు వారు ఆశించిన రీతిలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధికి ఎన్డీయే కూటమికి ఓటు వేశారన్నారు. 5వ ఆర్థిక శక్తిగా అవతరించిందని, కేంద్రం సంక్షేమం ఆర్థిక శక్తిగా ఉండటమేనని, 15 కోట్ల మందికి కొళాయి కనెక్షన్లు ప్రతీరోజూ 30 కిలోమీటర్లు రోడ్డు వేస్తున్నామని, ప్రతిపక్షాలు ప్రశ్నకు సీట్లు గురించి వివరించారు. 92కోట్ల ఓటర్లకు 2019లో 23 కోట్లు బిజెపికి వచ్చాయన్నారు. 2024లో 97 కోట్ల ఓట్లుకు 24 కోట్ల ఓట్లు బిజెపికి వచ్చాయని అంటే మనం బలపడటమే >>2

# పర్యావరణాన్ని రక్షిద్దాం

## వినాయక చవితికి మట్టి ప్రతిమలనే పూజించండి

## ప్రజలలో అవగాహన పెంచండి

## అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ సూచన

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణానికి హితం కలిగించే రీతిలోనే ఉత్సవాలైన, పండుగలైననిర్వహించుకుందామని, ఇందుకు ప్రజాసహకారం అవసరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఇంచుమించు ప్రతిరోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజలక నుంచి పలు చూచనలు, అభిప్రాయాలు పవన్ కల్యాణ కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియ చేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. పవన్ కల్యాణ్ గారి నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిల్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన వస్తువులవాడకాన్ని మనవేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించేందుకు తగినఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము.



సోమవారం మట్టి వినాయక ప్రతిమలు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని >>2

# మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశమూ ఉందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది. ఇవాళ అల్లూరి సీతారామరాజు, ఏలూరు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలతో పాటు తూర్పు గోదావరి, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలుకురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులతో కూడిన వర్షంపడే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.రాబోయే ఐదు రోజులు తేలికపాటి వర్షాలు, పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని విజయవాడ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. సోమవారం పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడనున్నాయి. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# బిటెక్ ఫీజు రూ. 40 వేల నుంచి లక్ష

## ఇంజనీరింగ్ ఫీజులు ఖరారు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో 210 బీటెక్, రెండు ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్ కళాశాలలకు 2024-25 సంవత్సరానికి ఫీజులు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్ బీటెక్ కోర్సులకు అత్యధికంగా రూ.1.03 లక్షల నుంచి రూ.1.05 లక్షలు, అత్యల్పంగా రూ.40వేలు చొప్పున నిర్ణయించారు. ఇందులో రూ.40 వేల ఫీజులు ఉన్న కళాశాలలు 114 రూ.లక్షపైన ఫీజులు ఉన్న కళాశాలలు ఎనిమిది ఉన్నాయి. రెండు ఆర్కిటెక్చర్ కళాశాలలకు రూ.35 వేల చొప్పున ఫీజులు ఖరారు చేశారు.

ట్యూషన్, అఫిలియేషన్, గుర్తింపుకార్డు, మెడికల్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యార్థి కార్యకలాపాలు తదితర ఖర్చులన్నీ ఈ రుసుము లోకే వస్తాయి. అదనంగా కళాశాలలు వసూలు చేయకూడదు. వసతి, రవాణా, మెస్, రిజిస్ట్రేషన్, ప్రవేశ, రిఫండబుల్ ఫీజులు ఇందులో చేర్చలేదు. నిర్ణయించిన రుసుములకు మించి అదనంగా క్యాపిటేషన్, డొనేషన్లు తదితరాల పేరుతో ఎలాంటి మొత్తమూ వసూలు చేయకూడదని ప్రభుత్వం >>2

ఎపి టెట్ 2024 షెడ్యూల్‌లో మార్పులు 2లో



సోమవారం వైఎస్ జయంతి సందర్భంగా ఇడుపులపాయలో నివాళులర్పిస్తున్న జగన్, విజయమ్మ

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్

>>అన్నారు. షర్మిల మాత్రమే ప్రజా సమస్యల మీద కొట్లాడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులకు వారసత్వం రావటం కాదని, ఆయన ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన నాయకులు అని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన వారసులుఅన్నారు. వైఎస్సార్ ఆశాయాలను కొనసాగించటం కోసమే షర్మిల బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఎపిలో కాంగ్రెస్ పార్టీని బలపడేందుకు మేం అండగా ఉంటామన్నారు. ఇవాళ మంత్రివర్గాన్ని మొత్తం తీసుకు రావటం ఇందుకు నిదర్శమని అన్నారు. కడపకు ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారని, నిజంగా ఉప ఎన్నికలు వస్తే కడపల్లో గల్లి గల్లి తిరిగేబాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ఎక్కడ పోగట్టుకున్నాం... అక్కడ నుంచే గెలుపు సాధిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి రాహుల్‌గాంధీ రావాల్సి ఉందని, మణిపూర్‌లన ఉన్న పరిస్థితులు కారణంగా రాలేకపోయారన్నారు. కాగా రాహుల్ ఆదేశాలతోన ఆయన వ్యక్తిగా తాను ఇవాళ ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, వైఎస్సార్ అంటే ముఖం నిండా చిరునవ్వు అని అన్నారు. ఎంతో మంది నిరుపేదల జీవితం ప్రసాదించే అవకాశం ఇచ్చారన్నారు. వైఎస్సార్ పాలన ఒక చెరగని ముద్ర అని తెలంగాణ సిఎం పేర్కొన్నారు. ఎపిలో ఇవాళ ప్రత్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు 1400 కి.మీ పాదయాత్ర చేశారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నాడు ఎపిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఇపుడు అదే స్ఫూర్తితో వైఎస్సార్ పాదయాత్ర చేశారన్నారు. రాహుల్‌తో జోడి యాత్రతో కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. మూడోసారి ప్రధాని మోడీ గెలిచినా, అది గెలుపు కాదన్నారు. వైఎస్సార్ అంటే మడమతిప్పేది లేదని, మాట తప్పేది లేదన్నారు. ఇవాళ షర్మిల అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.

# జంగాల కృష్ణమూర్తి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దు

## ఇసికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జులై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనమండలి సభ్యునిగా అనర్హత వేటు వేయడంపై జంగా కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన వైకాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి మారడంతో శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు అనర్హత వేటు వేసారు. దీంతో జంగాల హైకోర్టులో పిటిషన్‌దాఖలు చేసారు. విచారణ చేపట్టిన హైకోర్టు ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. జంగా కృష్ణమూర్తి పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

# అమరావతి ఇక ఆగదు..

>> అమరావతిని నిర్ణయించామన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఉండాలని రూపొందించామన్నారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ పాటు అన్ని విభాగాలు చోట ఉండాలని మాస్టర్ ప్లాన్‌లో నిర్ణయించామన్నారు. ఇందులో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రూ.51,687 కోట్లుతో రాజధానులకు అంచనా వేసి రూ.41,170 కోట్లు టెండర్లు పిలిచామన్నారు. అప్పటికి జరిగిన నిర్మాణాలకు రూ.4,318 కోట్లు బిల్లులు చెల్లించామన్నారు. రూ.1268 కోట్లు ఇప్పటికి పెండింగులో ఉన్నాయని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర నిర్మాణం విషయంలో మనం కీలక లక్ష్యాలను అనుసరిస్తామన్నారు.

ప్రజల రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఉపాధి కల్పన, సంపదసృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. కేంద్రం నుంచి కుడా ఇందుకు మనకు కావాల్సిన సహకారం లభిస్తుందన్నారు.

# మార్గదర్శకాలు జారీ

>> లక్షల మెట్రిక్ టన్నుల మేర ఇసుక అందుబాటులో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డి-సిల్టేషన్ చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డి-సిల్టేషన్ ఎక్కడెక్కడా చేపట్టాలనేది జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయిస్తాయని, ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ధారించే బాధ్యత కూడా జిల్లా కమిటీలకే ఉంటుందని తెలిపింది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీల చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారానే జరపాలని స్పష్టం చేసింది. ఇసుకను తిరిగి విక్రయించినా, ఇతర ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించవద్దని తెలిపింది. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా జరినామాలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**కొన్ని జిల్లాల్లో ఉచిత ఇసుక సరఫరాను ప్రారంభించిన మంత్రులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని జిల్లాల్లో స్టాక్ పాయింట్ల వద్ద ఉచిత ఇసుక సరఫరాను మంత్రులు మొదలుపెట్టారు. ప్రస్తుతం వేర్వేరు స్టాక్ పాయింట్ల వద్ద 49 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలున్నాయి. స్టాక్ పాయింట్ల నుంచి ఉచిత ఇసుక సరఫరాపై అధికారికంగా ఉత్తర్వులు విడుదల కాలేదు. అయితే స్టాక్ పాయింట్లు తెరిచారు. విధి విధానాలు వచ్చిన వెంటనే ఇసుకను తీసుకుని వెళ్లడానికి స్టాక్ పాయింట్లుకు అనుమతినిస్తారు.

# ఎపి టెట్ 2024 షెడ్యూల్‌లో మార్పులు

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిటెట్ 2024షెడ్యూల్‌లో కొన్నిమార్పులుచేస్తూతాజాగా సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఈ నెల 2న టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. అభ్యర్ధుల విజ్ఞప్తి మేరకు నోటిఫికేషన్‌లో మార్పులు తీసుకుంది టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు ప్రభుత్వం మరింత గడువును ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన సవరించిన షేడ్యూల్‌ను విడుదల చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. వాటిని అక్టోబరు 3 నుంచి 20వరకు నిర్వహించాలని నిర్ణయించింది. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ లభిస్తోంది. అప్పటికే టెట్ నోటిఫికేషన్ విడుదలై. పరీక్షల ఫీజుల చెల్లింపు జరుగుతుంది. ఆన్‌లైన్‌లో దకఖాస్తులు ఆగస్టు 3 వరకు తీసుకుంటారు, సెప్టెంబరు మ19నుంచి ఆన్‌లైన్ మాక్‌టెస్ట్ అందుబాటులోకి వస్తుంది. జూలై22 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతుంది. అక్టోబరు 4న ప్రోవిజినల్ కీ విడుదలవుతుంది. దీనిపై అక్టోబరు 5 నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. అక్టోబరు 27న తుది కీ విడుదల చేస్తారు. నవంబరు2న టెట్ ఫలితాలు విడుదలవుతాయి. ఎపిటెట్ 2024 షెడ్యూల్‌లో చోటుచేసుకున్న మార్పులను అభ్యర్ధులు గమనించాలని ప్రభుత్వం సూచించింది. అభ్యర్ధుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను అనుసరించి మాత్రమే ఈ మార్పులు చేసామని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



అసోంలోని లఖింపూర్ జిల్లాలో వరద బాధితులను పరామర్శిస్తున్న రాహుల్ గాంధీ

# 'నీట్' లీకేజి వాస్తవమే

>> సమగ్ర దర్యాప్తుజరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించినతర్వాతనే దీనిపై తీర్పు చెపుతామని వెల్లడించింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక అందించాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నాపత్రం తొలిసారి లీకైందన్న అంశాన్ని కూడా ఎప్పుడు లీక్ అయిందో వివరించాలని ఆదేశించింది. ఈ ఏడాదిమే 5వ తేదీ దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలువచ్చాయి.

దేశవ్యాప్తంగా ఆందోళ నలు జరిగాయని, ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తంఅయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు గ్రేస్‌మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీపరీక్షనిర్వహించి సవరించిననీట్ ర్యాంకుల జాబితాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. తాజా పరిణామాల్లో కౌన్సెలింగ్‌ను వాయిదావేసింది.

# 40 వేల నుంచి లక్ష

>> స్పష్టం చేసింది. అలా చేసేవారిపై చట్టప్రకారం జరిమానా విధించడంతోపాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునకు లోబడి రుసుములు ఉంటాయని ఉత్తర్వుల్లో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ పేర్కొన్నారు. గుంటురులోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ, విశాఖలోని గాయత్రీ విద్యాపరిషత్ విద్యాసంస్థలు విజయవాడలోని ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థ, విఆర్, భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్, శ్రీవిష్ణు ఇంజినీరింగ్ కాలేజి ఫర్ ఉమెన్ కళాశాలలకు రూ.1.05 లక్షల చొప్పున, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు రూ.1.03 లక్షలుగా ఖరారు చేశారు. విశాఖలోని జివిపి కాలేజీ ఫర్ డిగ్రీ, పిజి కాలేజీకి రూ.92,400, పెద్దాపురంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఫీజు రూ.93,700గా ఉంది.

# పర్యావరణాన్ని రక్షిద్దాం

>> పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం, వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు.

# తిరుమల ఆలయం ఇవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమనపై సిఎస్‌కు ఫిర్యాదు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఈఓ ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిలపై సిఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్‌కు సోమవారం టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. వైకాపాకు లబ్ది చేకూర్చేందుకు ధర్మారెడ్డి , భూమన కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుకున్నారని అన్నారు. కాబట్టి వారిపై సిబిసిఐడి లేదా విజిలెన్స్ శాఖతో వివరాలు జరిపి అక్రమాలను వెలికితీయాలని కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 09-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ ఉ.6.09
ఆశ్లేష ఉ.7.52
వర్జ్యం రా.9.03-10.48
దు.ఉ.8.24-9.16, 2) రా.12.09-1.01
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.40-6.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపు తారు.

**సింహం:** పనులలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**తుల :** ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల కలయిక. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం:** దూరపు బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. నూతన ఉదోగావకాశాలు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** ముఖ్యమైన పనులు నెమ్మదిగా సాగుతాయి. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. బంధువుల నుండి శుభవార్తలు.

**మీనం :** ప్రముఖుల కలయిక. సంఘంలో గౌరవం. విందు, వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 11 నుంచి రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయాలు

## పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని అన్ని రైతు బజారుల్లో ఈ నెల11 నుంచి బియ్యం, కందిపప్పు విక్రయాలు జరుపుతామని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బియ్యం, కందిపప్పు వ్యాపారులతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు. రైతు బజారుల్లో బియ్యం, కందిపప్పు విక్రయాలను జరపాలని మంత్రి నిర్ణయించారు. రైతు బజారుల్లో అమ్మే బియ్యం, కంది పప్పు ధరలను మంత్రి ఖరారు చేసారు. కిలో కందిపప్పుధర రూ.160. స్టీమ్‌రైస్ రూ.49. ముడి బియ్యం రూ.48గా ఉంటుందని వెల్లడించారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర రూ.180, స్టీమ్ రైస్ రూ.55.85గాను, ముడి బియ్యం రూ.52.40కి విక్రయిస్తున్నారు.

# నేడు ఇంధనశాఖపై శ్వేత పత్రం విడుదల

**విజయవాడ,జులై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఇంధన శాఖపై శ్వేత పత్రం విడుదల చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం 1వ బ్లాక్‌లోని పస్ట్ ఫ్లోర్‌లో మధ్యాహ్నం 3గంటలకు శ్వేతపత్రాన్ని విడుదల చేసి, అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి పరిస్దితులు, బయట మార్కెట్లో కొనుగోలు చేస్తున్నందున ఆర్ధిక భారం. ఆయా డిస్కమ్‌ల పరిధిలో బకాయిల గురించి వివరిస్తారు.

రాష్ట్రంలో ఇంధనశాఖపై ఉన్న 1.20లక్షకోట్ల ఆర్ధిక భారాన్ని అధిగమించే పరిస్దితులు ఇతరంశాలను వివరిస్తారు. మధ్యాహ్నం జరిగే ఈ కార్యక్రమంలో ఇంధనశాఖా మంత్రి, వివిధ డిస్కంల అధికారులు పాల్గొంటారు.

# 22 నుంచి అసెంబ్లీ!

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్ధిక ప్రణాళిక సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆరంభమవుతాయంటున్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఆర్ధిక శాఖ కసరత్తు చేస్తుంది. అయితే ఇది సాధ్యమయ్యేటట్లు కన్పించడం లేదు. ఈ క్రమంలో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయి ఆర్ధిక ప్రణాళికను ప్రవేశపెట్టబడం కష్టం కాబట్టి ఓటాన్ అకౌంట్ మరో నాలుగు నెలలుపాటు కొనసాగేలా ఆర్డినెన్స్ తేవాలని ఆర్ధికశాఖ భావిస్తోన్నట్లు సమాచారం. ఆర్ధిక వెసులు బాటు వివిధ శాఖల్లోని ఆర్ధిక పరిస్దితిపై స్పష్టత రావడానికి మరి కొంత సమయం పడుతుంది. వాటిపై స్పష్టత వచ్చిన తరువాత సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనలో ఆర్ధిక శాఖ ఉందంటున్నారు. ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఆమోదం కోసం ఆర్ధిక శాఖ ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

# బలమైన శక్తిగా భారత్

>>న్నారు. ఓట్లు విషయంలో బలం పెరిగిందన్నారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం వల్ల నష్టపోయినట్లుకూడా తెలిపారు. కాంగ్రెస్, యుపీఏ రాజ్యాంగం వందకు పైగా ఎమెండ్ మెంట్స్ చేసింది వారేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని కొనియాడుతూ నమస్కరించారు. అంబేడ్కర్‌కి భారతరత్న ఇచ్చింది బిజెపి ప్రభుత్వమన్నారు. పంచతీర్థ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణమన్నారు. 21 నెలలు ఎమర్జెన్సీ విధించిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. మోడీ గ్యారంటీ కనుకనే ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సరళి దేశంలో ఏన్డీయే కూటమి ఏర్పాటు అక్కడ జరిగిన ఎన్నికల సరళిపై సమీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈసమావే శంలో రెండు తీర్మానాలు చేసుకు న్నామని ఒకటి నరేంద్రమోడీకీ అభినందనలు, రెండవది రాష్ట్రంలో అద్భుత విజయం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. తీర్మానాన్ని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసరావు రాజు, సీఎం రమేష్, సోము వీర్రాజు సమర్పించారు. 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటకి వచ్చి సంతోషంగా జీవిస్తుందనే పరిస్థితులు గురించి వివరించారు. రైతులకు పీఎం కిషన్ సహాయం ఎరువుల సహాయం పూర్తికాని పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించారు. 50కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల లబ్ధి , 30కోట్ల సురక్ష భీమ యోజన, 45 కోట్ల మందికి ముద్ర యోజన లబ్ధిపొందారని గుర్తు చేశారు. కూటమి ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి, కార్య కర్తలమధ్య సమన్వయాన్ని సక్రమంగా ఉండేలాచూసిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అవినీతి పాలన నుండి విముక్తి కల్పించి, రాక్షస పార్టీ వైఎస్ఆర్‌సిపి అంతానికి చరమగీతం పాడటానికి కారణమైన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:08/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NE 707712
2nd Prize Rs.1000000/- 367894
3rd Prize Rs.7000/- 44766
4th Prize Rs.3500/-
20759 29263 32591 54821 68425
74575 81482 91873 92146 98049
5th Prize Rs.200/-
2757 3842 3920 5262 5636
5926 6227 7723 9641 9695
6th Prize Rs.100/-
0051 1701 3056 3997 4788
6154 7239 8272 8832 9048
7th Prize Rs.50/-
002 116 217 379 413
562 630 707 823 965
8st Prize Rs.100000/- 707712
9st Prize Rs. 50000/- 07712
10st Prize Rs. 30000/- 7712
11st Prize Rs. 1000/- 712
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SH 138758
2nd Prize Rs.1000000/- 794219
3rd Prize Rs.7000/- 85662
4th Prize Rs.3500/-
07832 08195 14498 24952 37122
43246 46724 52660 58491 77899
5th Prize Rs.200/-
0643 1248 4015 6176 7452
7804 9024 9121 9392 9890
6th Prize Rs.100/-
0007 0011 0518 0594 1584
4987 5807 5924 7290 7436
7th Prize Rs.50/-
008 178 297 375 418
596 627 760 895 976
8st Prize Rs.100000/- 138758
9st Prize Rs. 50000/- 38758
10st Prize Rs. 30000/- 8758
11st Prize Rs. 1000/- 758
12st Prize Rs. 100/- 58
13st Prize Rs. 10/- 8

DrawDate on:08/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LD 502072
2nd Prize Rs.1000000/- 342103
3rd Prize Rs.7000/- 19109
4th Prize Rs.3500/-
03686 26069 43169 45784 54672
55218 87044 94926 95092 97656
5th Prize Rs.200/-
0416 0583 1778 2285 2640
4785 5736 6180 6733 9232
6th Prize Rs.100/-
2132 2413 3583 4610 6721
6745 7258 8435 8737 9840
7th Prize Rs.50/-
016 147 284 302 424
524 653 759 831 950
8st Prize Rs.100000/- 502072
9st Prize Rs. 50000/- 02072
10st Prize Rs. 30000/- 2072
11st Prize Rs. 1000/- 072
12st Prize Rs. 100/- 72
13st Prize Rs. 10/- 2

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 423147
2nd Prize Rs.1000000/- 261661
3rd Prize Rs.7000/- 59899
4th Prize Rs.3500/-
01240 08393 12304 21605 42087
49080 78022 81136 93767 97895
5th Prize Rs.200/-
0120 0677 1559 4235 5062
6294 6629 6898 9634 9998
6th Prize Rs.100/-
1287 2456 2754 3615 5180
7380 7554 9021 9332 9570
7th Prize Rs.50/-
020 181 242 357 448
584 604 793 863 954
8st Prize Rs.100000/- 423147
9st Prize Rs. 50000/- 23147
10st Prize Rs. 30000/- 3147
11st Prize Rs. 1000/- 147
12st Prize Rs. 100/- 47
13st Prize Rs. 10/- 7

DrawDate on:08/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- AC 316217
2nd Prize Rs.1000000/- 613348
3rd Prize Rs.7000/- 39530
4th Prize Rs.3500/-
03996 07073 45729 49922 58350
59377 64360 69438 95876 96024
5th Prize Rs.200/-
0945 0975 1823 3821 4773
5077 6053 8087 8174 9318
6th Prize Rs.100/-
1315 1415 1532 2232 2872
5653 6261 6774 8274 9089
7th Prize Rs.50/-
008 167 228 391 400
598 631 768 811 931
8st Prize Rs.100000/- 316217
9st Prize Rs. 50000/- 16217
10st Prize Rs. 30000/- 6217
11st Prize Rs. 1000/- 217
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- EK 279581
2nd Prize Rs.1000000/- 155745
3rd Prize Rs.7000/- 41215
4th Prize Rs.3500/-
00944 15149 20633 26098 52133
54490 60454 68029 76138 98506
5th Prize Rs.200/-
0069 4218 4637 5171 5421
6293 6822 7256 8553 9283
6th Prize Rs.100/-
1161 1464 1778 1937 2639
2838 3690 5677 5959 8239
7th Prize Rs.50/-
062 145 297 323 427
599 658 793 879 987
8st Prize Rs.100000/- 279581
9st Prize Rs. 50000/- 79581
10st Prize Rs. 30000/- 9581
11st Prize Rs. 1000/- 581
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:08/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 985535
2nd Prize Rs.7000/- 62666
3rd Prize Rs.3500/-
06935 15851 35370 56145 62228
72930 74547 75812 81193 98945
4th Prize Rs.200/-
0951 2333 2708 4108 5506
5900 6781 6912 7771 9832
5th Prize Rs.100/-
1730 2024 3026 5747 8015
8251 8337 8444 9416 9704
6th Prize Rs.50/-
007 186 202 364 414
557 664 752 858 922

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 833416
2nd Prize Rs.7000/- 24341
3rd Prize Rs.3500/-
11265 24631 59597 61835 62514
62809 70511 78572 90618 92951
4th Prize Rs.200/-
2647 3156 3638 4185 4326
4917 7134 7624 9486 9516
5th Prize Rs.100/-
0174 1708 2224 2720 6713
7853 8016 9363 9524 9845
6th Prize Rs.50/-
062 175 229 365 477
573 672 799 802 905

DrawDate on:08/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 754848
2nd Prize Rs.7000/- 42627
3rd Prize Rs.3500/-
21653 23054 31302 54571 63024
72305 78043 80774 81788 82942
4th Prize Rs.200/-
1539 1561 2094 4265 4797
5207 5407 6679 7413 8269
5th Prize Rs.100/-
0589 0673 1055 2930 3343
3595 3714 5626 8906 9654
6th Prize Rs.50/-
035 112 215 344 463
522 622 768 819 912

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 483432
2nd Prize Rs.7000/- 64734
3rd Prize Rs.3500/-
12686 25065 25132 25681 37500
49037 81669 83864 90611 98105
4th Prize Rs.200/-
0819 1642 3127 3135 3830
6230 7180 8631 8965 9486
5th Prize Rs.100/-
0250 0511 0749 4163 5143
7122 7235 8752 8776 9015
6th Prize Rs.50/-
048 102 206 384 425
591 671 700 897 988

DrawDate on:08/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 824627
2nd Prize Rs.7000/- 13723
3rd Prize Rs.3500/-
24318 35172 46611 46779 57326
68363 79778 81701 81870 92693
4th Prize Rs.200/-
1425 2465 2550 4270 4298
5217 5475 7101 7511 7606
5th Prize Rs.100/-
1836 2088 3641 4165 4962
5451 6133 7396 8775 8984
6th Prize Rs.50/-
049 169 260 313 450
543 695 776 818 989

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 178121
2nd Prize Rs.7000/- 89517
3rd Prize Rs.3500/-
12608 23846 34953 45581 45706
56854 67996 78697 89718 91759
4th Prize Rs.200/-
3562 4073 4155 4182 4388
5313 5492 6316 7331 8915
5th Prize Rs.100/-
0088 1328 2122 2468 2732
2916 4990 5218 5311 6101
6th Prize Rs.50/-
025 158 278 390 431
521 624 744 827 934



# అంగన్‌వాడీ పిల్లల ఆహారం తనిఖీ

## ప్యాకేజీ అందాకే కాలనీలకు తరలించాలి
## ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా (కుక్కునూరు):** ఏలూరు జిల్లా కుక్కునూరి మండలంలో ఇబ్రహీంపేట తదితర ప్రాంతాలలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని అంతవరకు వారిని కాలనీలకు పంపవద్దని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మండలంలోని ఇబ్రహీంపేటలో సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వచ్చి సమస్యలు వివరించారు. గోదావరి గట్టుకు ఆనుకుని ఉన్న ప్రజలుకు ప్రాజెక్టు నష్టపరిహారం ఈరోజు వరకు అందలేదని వారు ఆవేదన చెందారు. విద్యుత్ కనెక్షన్ సమస్యలను పెదరాయగూడెంలో ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను, ఉప్పెనపల్లి స్కూల్ సమస్యలను ప్రజలు వివరించగా వెంటనే కలెక్టర్ విద్యాశాఖాధికారులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. పీసా చట్టం ప్రకారం మండలంలో ఎటువంటి సమావేశం నిర్వహించలేదని ప్రజలు కలెక్టర్‌కు పిర్యాదు చేసారు. పొలాలకు విద్యుత్ కనెక్షన్‌లు లేక ఇబ్బందిపడు తున్నామని రైతులు వివరించారు. కలెక్టర్ దామచర్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. అక్కడ పిల్లలకు పెడుతున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తంచేసారు. మెను తప్పనిసరిగా అందించాలన్నారు. ఎల్లప్ప గూడెంలో పలువురు ప్యాకేజీలో నగదు, ఇంటి వసతి అందలేదని తెలిపారు ఆర్డీఓ కె.అద్దయ్య పాల్గొన్నారు కాగా ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం పిర్యాదుల విభాగంలో 234 పిర్యాదులను జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి స్వీకరించారు అత్యధికంగా భూ కబ్జాలు, ఆన్‌లైన్ సమస్యలు, కరెంట్ సమస్యలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ వరద ప్రమాదాలకు సంబంధించి రివ్యూ నిర్వహించారు. ముంపు మండలాలకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లైఫ్ బోట్లు, జాకెట్లు, రవాణ వాహనాలు సిద్దంచేసుకోవలన్నారు. అధికారులు ఎం.సూర్యతేజ, కె.అద్దయ్య, శాంతకుమారి, తూతిక శ్రీనివాస్, శ్రీహరి, చిన్నారావు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఇంజినీరింగ్ పనుల నిధుల్లో వాటాలెందరికి?

**తిరుపతి,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లోని ఇంజినీరింగ్ విభాగంలో గత ఐదుసంవత్సరాలుగా "రివర్స్ టెండరింగ్"పేరుతో చేపట్టిన పనులు నిధులు కేటాయింపుల్లో ఎవరి వాటాలెంత? అనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో పెద్ద దుమారం రేపుతోంది. కోట్లాదిరూపాయల పనులను కొందరికే అప్పగించడంపై ఆంతర్యమేమిటని ?లబ్ధిపొందిన కాంట్రాక్టర్‌కు, టిటిడి ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులకు, ధర్మకర్తలమండలి పెద్దలకు ఆర్థిక లావాదేవీలు జరిగాయనే కోణంలో ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రికార్డులు పరిశీలనలో విస్తుగొల్పే విషయాలు వెలుగుచూశాయనేది టిటిడిలో గుప్పుమంటోంది. దీనికి తగ్గట్లు తిరుపతికి చెందిన శ్రీవారి భక్తుడు, బిజెపి నేత పి.నవీన్‌కుమార్‌రెడ్డి స్వయంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం ఎస్పీ అధికారి కరీముల్లా షరీఫ్‌ను కలసి ఆధారాలు అందజేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. టిటిడిలో గత ఐదేళ్ళలో 14 అంశాలకు సంబంధించి జరిగిన అవినీతి అక్రమాలపై 40మంది సభ్యులున్న ప్రభుత్వ విజిలెన్స్ బృందం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో తనిఖీలు, రికార్డులు స్వాధీనం చేసుకోవడం, పలువురి బాధ్యులైన అధికారులను, ఉద్యోగులను విచారణ చేసి వివరాలు రాబట్టడం జరిగింది. గత వారంలో మూడురోజులు తిరుపతిలోనే తిష్టవేసిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం అధికారులకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆదివారం కొన్ని ఆధారాలతో నివేదికలు అందడంతో సోమవారం మరింత లోతుగా టిటిడి పరిపాలన భవనంలో సోదాలు చేశారు. కోట్లాదిరూపాయలు ఇంజనీరింగ్ పనులు కొంతమంది కాంట్రాక్టర్లకే కట్టబెట్టడం వెనుక ఉన్న లావాదేవీలు, టిటిడికి ఏంత నష్టం జరిగిందనే కోణంలో సమాచారం రాబట్టారు. నివేదికలు తయారుచేసిన విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి సమర్పించి తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందనేది టిటిడిలో చర్చనీయాంశంగా మారింది. గత మూడునాలుగు నెలలకాలంలో టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు తీర్మానం చేసి నిధులు మంజూరుచేసిన పనుల్లో కొన్ని పూర్తిచేయడం, మరికొన్ని జరుగుతుండటం, ఇంకా కొన్ని పనులు అస్సలు మొదలుపెట్టకపోవడం కూడా ఉందనేది సమాచారం రాబట్టారు. మొత్తం 19 పనుల్లో ఐదువరకు ఇంజనీరింగ్ పనులు మొదలు కాకపోగా తిరుపతిలో శ్రీనివాసం సబ్‌వే పనులు టెండర్లు రద్దుయ్యాయి. దాదాపు 3కోట్ల రూపాయలతో శ్రీనివాసం సబ్‌వే పనులు చేపట్టేందుకు గుంటూరుకు చెందిన ఓ సంస్థకు అప్పగించారు. అయితే ఈ పని చివరినిమిషంలో రద్దయ్యింది. అయితే ఇందులో 30లక్షలు రూపాయల వరకు చేతులు మారాయనేది తీవ్ర ఆరోపణ, అలాగే తిరుపతి రూరల్ చెర్లోపల్లినుండి శ్రీనివాసమంగాపురం వరకు తారురోడ్డు నిర్మాణానికి 16కోట్ల రూపాయలు వ్యయం అంచనా వేయగా 1.5కోట్లు చేతులుమారాయనేది ఆరోపణలు. తిరుపతికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పని అప్పగించారు. ఈ పనులు ప్రారంభంకాలేదు. తిరుచానూరులో యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)నిర్మాణం కోసం 20కోట్లు రూపాయలు వ్యయంగా అంచనావేయగా 2కోట్లు దుర్వినియోగం అయ్యాయనేది ఆరోపణలు. ఈ పనులు తిరుపతికి చెందిన ఓ సంస్థకు అప్పగించారు. తిరుమలలో ఆకాశగంగ -పాపవినాశనం మార్గం సిమెంట్‌రోడ్డు, తారురోడ్డు నిర్మాణానికి40కోట్లు రూపాయలు వ్యయం అంచనా వేయగా దీనిలో కూడా 4కోట్ల రూపాయలవరకు దుర్వినియోగం అవుతాయనేది ప్రధాన ఆరోపణ. ఇంకా తిరుపతిలో కొన్ని పనులు పూర్తవగా, మరికొన్ని పనులు అంచనాలలోనే ఉన్నాయి. ఈ పనులకు కాంట్రాక్టర్లకు అప్పగించినా మరీ ఏమేరకు నిధులు చేతులు మారాయి?దుర్వినియోగం అయ్యాయనేది విజిలెన్స్ అధికారుల దర్యాప్తులో వెలుగుచూడనున్నాయి.

**-ప్రభుత్వ విజిలెన్స్ తనిఖీల్లో నిధులు దుర్వినియోగం జరిగాయనే వాదనలు !!**

# తిరుమల సమాచారం

## విద్యాప్రసన్నతీర్థస్వామికి టిటిడి పెద్దమర్యాద



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక కుక్కే సుబ్రమణ్యమఠం పీఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. చాతుర్మాసదీక్షలకు ముందు సోమవారం ఉదయం శిష్యులతోకలసి తిరుమలకు చేరుకున్న విద్యాప్రసన్నతీర్థస్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభం మొక్కారు.

అనంతరం రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

### - గోవా రాష్ట్ర స్పీకర్ రమేశ్ తవట్కర్



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవవ్ం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, గోవా రాష్ట్రం మరింతగా పర్యాటకంలో కొత్తపుంతలు తొక్కాలని ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవట్కర్ అన్నారు. దేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన గోవా స్పీకర్ తవట్కర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై వెంకన్న ఆశీస్సులుండాలి

### - శ్రీవారిసేవలో ఎమ్మెల్యే యరపతినేని



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు తెలిపారు. కుటుంబంతో కలసి సోమవారం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎపి, తెలంగాణ సిఎంల సమావేశంపై రాని స్పష్టత



**- మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ, తెలంగాణా ముఖ్యమంత్రుల నడుమ జరిగిన సమావేశంలో ఏం జరిగిందనే అంశంపై స్పష్టత లేదని జలవనరులశాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు, ఈ సమావేశం కేవలం చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు తమ, తమ రాజకీయ ప్రయోజనాల కోసం జరుపుకున్నట్లు ఉందన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చుకున్న లీకులను బట్టి చూస్తే అక్కడ ఆంధ్రప్రదేశ్ హక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు గాలికి వదిలేసినట్లు కన్పడుతుందన్నారు. పోలవరం విషయంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఛతీస్‌గఢ్ మధ్య బేదాభిప్రాయాలున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ద్రోహం చేసే పనిని చంద్రబాబు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రచారాన్ని చేసి అబద్దాలను నిజంలా ప్రచారం చేస్తారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్, కాంట్రాక్టర్ మార్చడం వలన పోలవరానికి నష్టం జరుగలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం డయాఫ్రమ్ వాల్ మిస్టేక్‌గా కట్టడం వలన నష్టం జరిగిందన్నారు. పోలవరం మీద చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదన్నారు. దానిపై డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన చంద్రబాబు దన్నారు. మోడీనే గతంలో చంద్రబాబు పోలవరాన్ని ఎటీఎంలా వాడుతున్నారని విమర్శించారన్నారు. రాష్ట్ర విభజన హామీలలో తెలంగాణా ప్రభుత్వం డిమాండ్స్ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. చంద్రబాబుగారరు ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలన్నారు. సీఎంగా ఆయన చేస్తున్న పని మంచిది కాదన్నారు. చంద్రబాబు జగన్ మీద అనేక ఆరోపణలు చేస్తున్నారు. నీచంగా దిగజారి వ్యక్తిత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆ స్థాయిలో చంద్రబాబుపై తాము చేస్తే ఆయన పరిస్థితి ఎంటీ అన్నారు. ప్రజల్లో జగన్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. ఈ విషయం చంద్రబాబుకు తెలుసు, మేం ఓడిపోయాం కాబట్టి మౌనంగా ఉంటున్నామని చంద్రబాబు తమపై కామెంట్ చేసారన్నారు. మేము ప్రజల్లో ఉన్నాం, తమది మౌనమో వ్యూహమో ఆయనకు తెలియంది కాదన్నారు. దేశంలో నెంబర్1 రాజకీయ నాయకుడిగా చెప్పుకునే చంద్రబాబు హోదా ఎందుకు వదిలేసారు. 2014లో కేసుల కోసం ఏపీణి పణంగా చంద్రబాబు పెట్టార న్నారు ఇద్దరు సీఎంలు కలవడం కాదు, చర్చాం శాలను రహస్యంగా ఉంచారన్నారు. రాష్ట్ర విభజన జరిగాక అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విభజన జరిగాక మొదటి సీఎంగా చంద్రబాబు పనిచేసారు. ఆయన ఎందుకు ఉమ్మడి రాజధానిని వదిలేసి పారిపోయి వచ్చారన్నారు. తప్పు చేసాడు కాబట్టి మెడపట్టుకుని చంద్రబాబును హైదా రాబాద్ నుంచి గెంటుపాకన్నారు. చంద్రబాబుకు అమరావతిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు అక్కడ తాత్కాలిక భవనాలను కట్టారన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న సజ్జల

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా పని చేసి రాష్ట్ర అభివృద్ధికోసం పాటుపడిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. గుర్తుండి పోయే పథకాలు పెట్టి ప్రజలు గుండెల్లో నిలిచి పోయారు. ఆయన చనిపోకుండా ఉంటే రాష్ట్రం పరిస్థితి వేరులా ఉండేదని అంబటి రాంబాబు అన్నారు. రాజశేఖర్ రెడ్డికి కూడా ఒడి దుడుకులు వచ్చాయి. ఆయనే మనకు స్ఫూర్తి. కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడకుండా ఉండాలని అంబటి సూచించారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నవైఎస్ఆర్ అభిమానులకు శుభాకాంక్షలు సమాకాలిన చరిత్రలో రాజశేఖర్ రెడ్డిని చూశాం. ఆయన స్ఫూర్తి నుండి పుట్టిన పార్టీ వైఎస్సార్సీపీ. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికోసం, పేద ప్రజలకోసం పనిచేశారు. గడిచిన ఐదేళ్ళలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఓట్లు అడిగాం. అయినా, ఫలితాలు వేరుగా వచ్చాయి. రాజకీయాలలో ఒడిదుడుకులు కామన్ అని సజ్జల అన్నారు. రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్న కూటమి అమలుకాని హామీలు ఇచ్చారు. రాష్ట్ర పరిస్థితి తెలిసి చంద్రబాబు ఎలా హామీలు ఇచ్చాడని సజ్జల ప్రశ్నించారు. గత పాలనలో కులం, మతం చూడకుండా పథకాలు ఇచ్చామని సజ్జల తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు పెరిగాయని ఆరోపించారు. కూటమి వచ్చాక అన్ని వ్యవస్థలను బలహీన పరుస్తున్నారు. చంద్రబాబు పాలన రాష్ట్రం మళ్ళీ వెనక్కి వేళ్లేలా ఉంది. రాబోయేకాలంలో పార్టీలో లోపాలను సరిదిద్దుకొని ముందుకు పోతాం. పోరాటం చేయడం జగన్ మోహన్ రెడ్డికి కొత్త కాదు. కార్యకర్తలు అందరూ స్ట్రాంగ్ గా ఉండాలని సజ్జల సూచించారు. ఇచ్చిన హామీలు పక్కదారి పట్టేలా చంద్రబాబు చూస్తున్నాడు, ప్రజల పక్షం వైసీపీ ఉంటుంది. రాబోయే రోజుల్లో అంతా మంచే జరుగుతుందని సజ్జల అన్నారు.

**నాన్నా..ఈరోజు మా అందరికీ పండుగ రోజు - ఎక్స్‌వేదికగా మాజీ సీఎం జగన్ ట్వీట్**

తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎక్స్ వేదికగా భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. 'నాన్నా...మీ 75వ పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు కోట్లాది కుటుంబాలు ఇవాళ మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాయి. వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మీ పుట్టినరోజున సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం మాకు శిరోధార్యం. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో మీరు చూపిన ధైర్యసాహసాలు మాకు మార్గం. మీ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా..చివరివరకూ మా కృషి' అని ఆయన ట్వీట్ చేశారు. మరోవైపు ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్ వద్ద తన భార్య భారతితో కలిసి జగన్ నివాళి అర్పించారు. భర్త, కొడుకు, కోడలు, కూతురుతో కలిసి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల నివాళి అర్పించారు. జగన్, షర్మిల ఇద్దరూ విడివిడిగా తమ తండ్రికి నివాళి అర్పించి, ప్రార్థనలు నిర్వహించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయింతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజయవాడ ఆంధ్రరత్న భవనంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పలువురు నేతలు నివాళులర్పించారు.

## జోడో పాదయాత్రకు వైఎస్ఆర్ స్ఫూర్తి:

### వీడియో సందేశంలో రాహుల్ గాంధీ

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అసలైన ప్రజా నాయకుడు అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించి ప్రత్యేకంగా వీడియో సందేశం విడుదల చేశారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే బతికిన నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన బతికి ఉంటే ఏపీ ముఖచిత్రం వేరేలా ఉండేదన్నారు. కష్టాలు, కన్నీళ్లు ఉండేవి కావని తెలిపారు. వైఎస్ఆర్ వారసత్వాన్ని షర్మిల సమర్థంగా ముందుగా తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. ఆమె నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి తాను వ్యక్తిగతంగా ఎంతో నేర్చుకున్నట్లు చెప్పారు. జోడో యాత్రకు ఆయన పాదయాత్రే స్ఫూర్తి అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పేరుకు రక్షక భట నిలయం - భవనాలు ఫుల్, సిబ్బంది నిల్
## శ్రీకాళహస్తి రూరల్ పోలీస్‌స్టేషన్ దీనస్థితి

**శ్రీకాళహస్తి రూరల్ జూలై 8 ప్రభాతవార్త** గత కొన్ని సంవత్సరాలుగా రక్షకభట నిలయాలు కేవలం ప్రజా ప్రతినిధుల సేవకే పరిమితమయ్యారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పోలీసు స్టేషన్ల పరిస్థితి దయనీయంగా మారింది. ఐదేళ్ళ పాటు ఈ పోలీసు స్టేషన్లకు జనం వెళ్ళాలంటే భయం. మూడు నక్షత్రాలు ధరించిన ఖాకీ అధికారులు కేవలం అధికార పార్టీ నాయకుల ఎస్కార్ట్‌కు పరిమితయ్యారు. అధికార పార్టీ ఆదేశాలతో కేసుల నమోదుకే సరిపోయారు. ఇక పై స్థాయి అధికారులు కూడా పాలకుల అదేశాలతో ఎవరు కావాలంటే వారిని పోస్టింగ్ ఇచ్చారు. ప్రజల రక్షణ గాలిలో దీపమైంది. ఏ పోలీసు స్టేషన్‌కు కూడా సామాన్య ప్రజలకు న్యాయం కోసం వెళ్ళాలంటే తమపైనే ఎక్కడ కేసులు బనాయిస్తారో అని వణికిపోయారు. పోలీసు స్టేషన్లో మూడు స్టార్లు కల్గిన అధికారే సర్వాధికారి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రూరల్ పోలీసు స్టేషన్ పరిస్థితి దయనీయంగా మారింది. ఇది పేరుకే పోలీస్టేషన్ కానీ ఇక్కడ సిబ్బంది కరువు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసుస్టేషన్ 'ఇన్‌చార్జిల'తో సాగుతుంది. శ్రీకాళహస్తి మండలం రాష్ట్రంలోనే అతి పెద్దది. ఇందులో 46 పంచాయతీలు, 66 రెవెన్యూ గ్రామాలు సుమారు వంద కిలో మీటర్ల నిడివి కల్గిన మండలానికి సంబంధించిన పోలీసు స్టేషన్‌లో 38 మంది కానిస్టేబుల్స్ ఉండాలి. కానీ 18 మంది ఉన్నారు. ఇక ఇద్దరు ఎస్ఐలు ఉండాలి. ఒక సిఐ ఉండాలి కానీ రెండు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మండలానికి సంబంధించిన కార్యాలయాలన్ని శ్రీకాళహస్తిలోనే కేంద్రీకృత మయ్యాయి. ఇక మండలం కూడా ఒకే విధంగా లేదు. కొంత మండలం తూర్పు నుంచి పడమరగా ఉండగా మరి వైపు ఉత్తర దక్షిణంగా విస్తరించి ఉంది.

# ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపరిణామాల సమయంలో సమర్ధవంతంగా వ్యవహరించేలా కార్యాచరణ: హోంమంత్రి అనిత



**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపరిణామాల సమయంలో అత్యంత సమర్ధవంతంగా రాష్ట్ర విపత్తులు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ' పనిచేసేందుకు వీలుగా కార్యచరణ రూపొందించుకోవాలని రాష్ట్రం అంతరింగక శాఖా మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు., సామాజిక వ్యవస్థలో అనుహ్య పరిణామాలు తలెత్తిన సందర్భంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలోను చాకచక్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర విపత్తులు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ'హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర విపత్తులు నిర్వహణ. అగ్నిమాపక శాఖ' పై పూర్తిస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరీ హోమ్ డిపార్ట్‌మెంట్. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ డిజి ఫైర్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ శంక బత్ర బాక్షి ఐపిఎస్ ఫైర్ శాఖ అదనపు సంచాలకులు ఫైర్ అధికారులు పాల్గున్నారు. ముఖ్యంగా అగ్నిమాపక శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన అగ్నిమాపక వాహనాలు గురించి చర్చించడం మరియు భవనాల నిర్మాణానికి తగిన వనరులు సమకూర్చుకొనుట గురించి చర్చించడం జరిగినది. ఇందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం" అగ్ని మాపక సేవల ఆధునికీకరణ" క్రింద వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొనుటకు తగిన ప్రణాళిక రూపొందించుకొని, పూర్తిగా ఖర్చు పెట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు ఆదేశించడమైనది. ప్రభుత్వం అత్యవసర పనులకు అవసరమైన నిధులు సమకూర్చి అగ్నిమాపక శాఖ తక్షణ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడమైనది. రాబోవు 5 సం॥ల్లో అగిన మాపక శాఖ ఆధునీకరణ పరికరాలు మరియు వసతులతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకొని ఎటువంటి విపత్తులు,

అగ్నిప్రమాదాలు, తుఫాన్లు, వరదలు, రోడ్స్ రైల్ ప్రమాదాలను పూర్తి స్థాయిలో ఎదుర్కొనేందుకు సమాయత్తం అయ్యేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. కొన్ని అవాంచనీయ ఘటనలు జరిగినప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇక రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్దితులు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

### గమ్యం చేరకుండానే అనంతలోకాలకు



దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ప్రభాతవార్త: ద్వారకా తిరుమల.:** ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం లక్ష్మీపురం హైవే వద్ద సోమవరం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా మరో ఇద్దరిని ఆసుపత్రికి చేర్చారు. హైదరాబాద్ నుండి రాజోలు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి సంబం ధించి రాచబత్తెన భాగ్యశ్రీ ఇంటర్వ్యూకు వెళ్ళారు తిరిగి వస్తుండగా ఆగి వున్న లారీని వారు ప్రయాణిస్తున్న కారు ఢీకోనడంతో భాగ్యశ్రీ, బొమ్మన కమలాదేవి, నాగ నితిన్‌కుమార్ అనే బాలుడు అక్కడకక్కడే చనిపోయారు. డ్రైవర్ దుర్గవంశీ, నాగేష్‌లను ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించారు ప్రమాదం వార్త తెలియగానే జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంత్ ఘటనా స్తలానికి వచ్చి పరిశీలించారు. ద్వారకా తిరుమల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ఆదానీ కృష్ణపట్నం ఓడరేవు సందర్శన

**ముత్తుకూరు, (నెల్లూరు) జులై 8, ప్రభాతవార్త** రెండు దేశాల మధ్య సన్నిహిత సముద్ర సహకారం, వాణిజ్యం కోసం అవకాశాలను అన్వేషించడానికి తీర ప్రాంత షిప్పింగ్ ఒప్పందంలో భాగంగా 13 మంది సభ్యుల బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ఆదానీ కృష్ణపట్నం పోర్టును సోమవారం సందర్శించింది. పరస్పర సముద్ర వాణిజ్యాన్ని పెంపొందించడానికి సున్నితమైన మరింత సమర్థవంతమైన నావిగేషన్‌కు భరోసా ఇవ్వడానికి ఈ ఒప్పందం నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రతినిధి బృందంతో పాటు భారత ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, భారత అంతర్గత జలమార్గాల అథారిటీ నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్, సెంట్రల్ బోర్డ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. వారి పర్యటన సందర్భంగా ప్రతినిధి బృందం కృష్ణపట్నం ఓడరేవు యొక్క సాంకేతిక కార్యకలాపాలు, వాణిజ్య అవకాశాలు, సమగ్ర మౌలిక సదుపాయాలపై వివరణాత్మక ప్రదర్శనలను స్వీకరించింది. సముద్ర వాణిజ్య నావిగేషన్‌ను నిర్వహించడంలో, ఎగ్జిమ్ వాణిజ్యానికి గల సంభావ్యతను నిర్వహించడంలో పోర్ట్ యొక్క సామర్థ్యాలపై అంతర్ దృష్టిని పొందడానికి వారు కీలకమైన సౌకర్యాలను సందర్శించారు. ఈ బృందం త్వరలో విశాఖపట్నం, హల్దియా, కోల్‌కత్తాలోని ఓడరేవులను సందర్శిస్తుంది.

పర్యటన సముద్ర వాణిజ్య నావిగేషన్‌ను పెంపొందించడానికి, వాణిజ్యం, లాజిస్టిక్స్ పరిశ్రమలో మరింత సహకారన్ని పెంపొందించడానికి భారతదేశం, బంగ్లా దేశ్‌ల నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెడ్ హెచ్‌ఆర్ అండ్ అడ్మిన్ గణేష్ శర్మ, హెడ్ కార్పొరేషన్ అఫైర్స్ కెఎం రామ్, ఎజిఎం ఆపరేషన్స్ విజయ్ మజ్జి, హెడ్ సెక్యూరిటీ వెంకటేష్ భాస్కర్, హెడ్ మెరైన్ రజత్ గార్గ్, ఎజిఎం గంగా సతీష్, సీనియర్ మేనేజర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండటం అదృష్టం. అసలుస్నేహితులు అవసరం రాకపోవడం ఇంకా అదృష్టం.

-ఆస్కార్ వైల్డ్

# విషసంస్కృతుల విలయం

ఆటపాటల్లో, సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్ని రంగాల్లోనూ భారత యువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒకస్థానాన్ని ఏర్పర్చుకుంటున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరోపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇటీవల బయటపడుతున్న మద్యం, మాదకద్రవ్యాలతో జరుగుతున్న అనర్థాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశ ప్రతిష్ఠను మంటగలుపుతున్నాయి. మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నా ఈ మహమ్మారి అంతకు రెట్టింపుస్థాయిలో యథేచ్ఛగా దేశమంతటా విస్తరించిపోతున్నది. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేనేళ్లలోపు పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. పాలకులు ఉక్కుపాదంతో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని, వినియోగాన్ని అణచి వేస్తామని అదిలిస్తున్నా, హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి మాదకద్రవ్యాల్లో తిరుగులేని పోరాటం చేస్తామని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ప్రకటిస్తే ఉండదని ఎన్నోసార్లు హెచ్చరికలు చేశారు. హైదరాబాద్ నగరంలో శనివారం రాత్రి ఐటి కారిడార్ పరిధిలోని కాజాగూడలో పోలీసులు జరిపిన దాడుల్లో రెండు డజన్ల మందికిపైగా డ్రగ్స్ సేవించినట్లు బయటపడింది. ఇటీవల కాలంలో దేశంలోని అనేక నగరాలతోపాటు హైదరాబాద్లో కూడా 'సైకడలిక్ పార్టీ' అంటూ కొత్తరకం విన్యాసాలకు శ్రీకారం చుట్టారు. ఈ పార్టీ కోసం ఆన్లైన్ సోషల్ మీడియా వేదికగా ప్రచారంచేస్తూ కష్టమర్లను ఆకర్షిస్తున్నారు. అం దులో భాగంగా శనివారంరాత్రి జరిగిన పార్టీలో పాల్గొన్న యాభైఐదు మందికి పరీక్షలు నిర్వహించగా అందులో ఇరవైఐదు మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో వారందరిని అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో సాఫ్ట్వేర్ ఉద్యోగులు, విద్యార్థులు అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేయనున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా పట్టుబడటం మొదటిదికాదు చివరిది కూడా కాకపోవచ్చు. భారతదేశంలో పట్టుబడుతున్న సరఫరా వెనుక ముఖ్యంగా నైజీరియా వంటి ఆఫ్రికా దేశాల పాత్రఉంది. గతంలో హైదరాబాద్లో పట్టుబడిన వ్యవహారంలో కీలకసూత్రధారి నైజీరియా నుంచి వచ్చి భారత్లో ఉంటున్న పేరుమోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. వీసాగడువు ముగిసిన తర్వాత కూడా భారత్లో తిష్టవేస్తున్నవారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడు నెలల వీసాతో భారత్కు వచ్చిన టోనీ తొమ్మిదేళ్లకుపైగా దేశంలో ఉండి పట్టించుకోలేదు, పసికట్టలేకపోయారు. అంతేకాదు తెలంగాణ సహకార బ్యాంకులో దాదాపు రెండు కోట్ల రూపాయలు ఆన్లైన్ ద్వారా దోచుకున్న నైజీరియన్ ముఠా రెండేళ్లుగా హైదరాబాద్లో మకాంవేసినా కనుగొనలేకపోయారు. అంతకుముందు హైదరాబాద్ పోలీసులు పట్టుబడిన క్రైమిక్ ఎగ్రిల్ కూడా నైజీరియన్ వాసుడే. మొత్తంమీద మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో చాపకింద నీరులా విస్తరిస్తున్నది. గంజాయి సాగు యథేచ్ఛగా పెరిగిపోతున్నది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాలతోపాటు తెలంగాణలోనూ ఖమ్మం,వరంగల్, తదితర జిల్లాల్లో గంజాయి సాగు విస్తారంగానే జరుగుతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్షుగర్, చరస్వంటి మాదకద్రవ్యాల వినియోగం చాలా పరిమితంగా ఉండేది. ఎక్కడో మూలనో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జైళ్లలోనే తమ జీవితం మగ్గిపోవాల్సి ఉంటుందన్నట్లుగా భయపడేవారు.ఇప్పుడు ఆపరిస్థితులు లేవు. పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో లొసుగులతో తప్పించుకోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యాపారంగా వాడకందారులు పెరుగుతున్నారు. మొత్తం ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతేనని అనుకోవాలి. ఇటీవల కాలంలో ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలో దించుతున్నారు. తమ పెట్టుబడులకు రెట్టింపుస్థాయిలో లాభాలు రాబట్టేందుకు కొన్ని నక్షత్ర హోటళ్లు, క్లబ్బులు, పబ్బుల యాజమాన్యాలు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. దీనికితోడు ఈ పబ్బులకు వెళ్లడం, నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగిపోతున్నారు. ఈ విషవ్యాపారం తల్లిదండ్రుల కలలనే కాదు దేశభవిష్యత్తును కూడా ప్రశ్నార్థకం చేస్తుంది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఆదాయమే లక్ష్యంగా ఆలోచించకుండా పెరుగుతున్న విషసంస్కృతిలో సమిధలైపోతున్న యువతగూర్చి మనసుపెట్టి ఆలోచించాలి.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.



డబ్ల్యు ఎమర్సన్

సజ్జనుడి జీవితం ఎలా ఉత్తమమవుతుంది అంటే ప్రేమతో, దయాగుణంతో అతను చేసే చిన్నచిన్న పనుల వల్లనే.



గిబ్బర్

# ప్రజావాక్కు



## కేంద్రమే పరిష్కరించాలి

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిష్కారం కాని విభజనసమస్యలపై దృష్టిసారించడం అభినందనీయం. అయితేఇందులో భావోద్వేగాలు, రాజకీయాలు ముడిపడి ఉండటంతో సమస్య పరిష్కారం అంత సులభం కాదు. అసలు మెజారిటీ ప్రజలు విభజనను కోరుకోలేదు. విభజన అంతా అశాస్త్రీయంగా గందరగోళంగా చేశారు. ఇప్పుడు ఇరువురు ముఖ్యమంత్రులు పెద్ద మనసుతో ఒక అడుగు తగ్గిముందుకు వచ్చినా ప్రజలను రెచ్చగొట్టడానికి పనికిమాలిన, పనిలేని రాజకీయ నాయకులకు రెండు రాష్ట్రాల్లోనూ కొదవలేదు. వాళ్లకు తోడుమేధావుల ముసుగులో ఈకలు పీకేవాళ్లు ఇప్పటికే తంపులు పెట్టే పనిలో పడ్డారు. ఇంకా చెప్పాలంటే ఈసమస్యలపై దృష్టి పెట్టడం కొరివితో తలగోక్కోవడమే. ఈనేపథ్యంలో రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించిన కేంద్రమే శాశ్వతపరిష్కారానికి చొరవ చూపాలి. అది కేవలం కేంద్రం బాధ్యత మాత్రమే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఆన్లైన్ ద్వారా కేసులు నమోదు!

వినియోగదారుల హక్కులను పరిరక్షించడంకోసం వినియోగదారులఫోరంలలో కేసులునమోదు చేసుకోవచ్చు. కానీ ఇటీవలనే వినియోగదారుల ఫోరమ్లో ఈ అధాలత్లో కేసులు ఢిల్లీలో నమోదు చేస్తున్నారు. అలాగే మనతెలంగాణ రాష్ట్రంలో వినియోగదారుల ఫోరమ్లలో ఈ అధాలత్ ద్వారా కేసులు నమోదుచేసుకోవచ్చు అనేనమ్మకం వినియోగదారులకు వెల్లడించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈరోజుల్లో ప్రతి ఒక్కరి వద్ద ఫోన్లు ఉండడంతో దానితో కేసులు నమోదు చేసేలా సౌకర్యం కల్పించాలి.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

## ఆత్మపరిశీలన అవసరం

మన రాష్ట్రంలో అనేకసంఘటనల్లో అత్యున్నత అధికార స్థాయిలో ఉన్నవారు అవినీతి అభియోగాలపై సిబిఐకి చిక్కారు. వారికి దొరక్కుండా ఇంతకన్నా అవినీతిపరులు ఉన్నారు. దీనికి మూల కారణం విపరీతమైన వస్తువులు, ఆస్తి,హోదా. తోటి స్వార్థపరులతో పోలిక చేసుకోవడం, పరిపాలనలో అన్నిస్థాయిలలో పారదర్శకత లోపించడం, రుజువైన వాటికి శిక్ష పడిన, ధనం వెచ్చించి వాటి నుండి తప్పుకునేఅతితెలివి. ప్రతి వ్యక్తిఆత్మపరిశీలన చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## ప్లాస్టిక్పై నిషేధం అమలయ్యేదెప్పుడు?

వాతావరణానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని మాటలతో చెప్పడం సాధ్యంకాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్ను ఇది సవాల్చేస్తోంది అని ఐక్యరాజ్యసమితి రెండు దశాబ్దాలక్రితమే మానవాళిని హెచ్చరించింది. అయినా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రపంచ దేశాలు చేపడుతున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గతవారం ప్లాస్టిక్ వినియోగంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఎలాంటి కార్యాచరణ పథకంపై ఉమ్మడి కార్యాచరణ కుదరలేదు. 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజులపాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, కనీసం ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. దానితో ఈ సమస్యపై ప్రపంచ దేశాలన్నీ ఉత్తుత్తిపై కబుర్లే అని తేటతెల్లమైపోయింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యావంతులకు న్యాయం చేయాలి

యూనివర్సిటీలలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం నెట్, సెట్ పరీక్షలు. ఉపాధ్యాయుల పోస్టులకు టెట్ పరీక్షలను ప్రభుత్వం ప్రతిసంవత్సరం జూన్, డిసెంబర్ నెలలో తప్పకుండా నిర్వహించాలి. నిరుద్యోగ పట్టభద్రులకు టిటిసి, బిఇడి, పోస్టు గ్రాడ్యుయేషన్ వంటి ఉన్నత విద్యలను అభ్యసించిన వారికి అవకాశాలు ఉంటాయి. కనుక తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఈపరీక్షలను రెండు నిర్వహించబోతున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. అదేవిధంగా ఉపాధ్యాయుల పోస్టులను, యూనివర్సిటీలలో ఖాళీగాఉన్న బోధన సిబ్బందికి సంబంధించిన పోస్టులను కూడా ప్రతి సంవత్సరం జూన్, డిసెంబర్ నెలలో గుర్తించి పరీక్షలు నిర్వహించి ఫలితాలను వెలువరించి పట్టభద్రులకు, ఉన్నత విద్యావంతులకు న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్జిల్లా

## టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి


ఎపి మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్మెంట్ పథకంలో చేర్చాలి. హెల్త్కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియను పూర్తి చేసి అమలు చేయాలి. ఎపిజిఎల్ఐ గ్రూపు ఇన్సూరెన్స్ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తి చేయాలి.

-బి.సురేష్, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గ్రామీణ భారతాన్ని బలోపేతం చేయాలి

**పెరుగుతున్న జనాభాకు అదే నిష్పత్తిలో ఉద్యోగాలు కల్పించేస్థాయిలో ప్రభుత్వాలులేవు. ఇది ప్రపంచ వ్యాప్త సమస్య. దీనిని అధిగమించాలనే ఉద్దేశ్యంతో అంతర్జాతీయ సమాజం నడుం బిగించింది. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరుచుకోవాలి. కేవలం ఒకేరంగం మీద ఆధారపడి జీవించే రోజులు పోవాలి. ప్రతిభతో స్వయం ఉపాధి చేపట్టాలి. పల్లెల్లో అనేక ఆదాయమార్గాలున్నాయి. వీటిని విస్మరించి, నగరాలకు వలసపోయి, జీవించాలనే ధోరణి మానుకోవాలి. యువత సాఫ్ట్వేర్ రంగంవైపు ఆకర్షితమవుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సమస్యలను కూడా గమనించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచంలోని దేశాల్లో జనాభా విపరీతంగా పెరుగుతున్నది. మరికొన్ని దేశాల్లో జనాభా గణనీయంగా తగ్గుముఖం పడుతున్నది. భారతదేశ జనాభా కూడా 144 కోట్లకు చేరుకున్నట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. నగరాల్లో జన సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. జనాభా విపరీతంగా పెరిగినా, అనుకున్న స్థాయికంటే తగ్గినా రెండూ ప్రమాదమే. పెరిగిన వైద్య, సాంకేతిక పరిజ్ఞానం వలన అనేక వ్యాధులను అరికట్టగలుగుతున్నాం. ఔషధాలు, నూతన చికిత్సల వలన ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడినవారి ఆయుః ప్రమాణాన్ని పెంచగలుగుతున్నాం. అర్థాంతర మరణాలను ఆపగలుగుతున్నాం. మరికొన్నేళ్ల పాటు జీవించగలిగే పరిస్థితులను కల్పించగలుగుతున్నాం. ఇది వైద్యశాస్త్ర పరిజ్ఞానం తెచ్చిన విప్లవాత్మకమైన మార్పు. ఆయుఃప్రమాణం పెరిగినా వయోబేధం లేకుండా పెద్దల నుండి పిల్లలవరకు అనేకమంది నిత్యం అనేక రోగాలతో సతమతమవుతున్నారు. ఆస్పత్రులు లేని ఊరంటూ లేదు. రోగులు లేని ఇల్లంటూ లేదు. రోగాలు నయం చేసుకోవడం కోసం ఆస్పత్రులకు తిరిగే స్థాయి ప్రజలందరికీ లేదు. ఆర్థిక స్థోమత కలిగిన వారికే తప్ప మిగతా వారికి వైద్యం ఎంతో దూరంలో ఉంది. ప్రభుత్వ వైద్యం సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాలు ఉచితంగా వైద్యం అందిస్తే తప్ప సామాన్యులు జీవించే పరిస్థితులు లేనినేపథ్యంలో ప్రభుత్వాలు నాణ్యమైన ఉచిత వైద్యం ప్రజలకు అందేలా చేయగలగాలి. ఆర్థిక ఒడిదుడుకులతో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు మాదిరిగా భారంగా నెట్టుకొస్తున్న ప్రభుత్వాలు నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించగలవా? కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలను అందించడం వలన ప్రజలకు కావలసిన శాశ్వతమైన సౌకర్యాల కల్పన మరుగునపడిపోతున్నది. ప్రజలు కూడా ఉచిత పథకాల వైపు మొగ్గుచూపుతూ, విద్య,వైద్య ఉపాధి అవకాశాలను కాలదన్నుకుంటున్నారని కొంత మంది విశ్లేషకుల భావన. ప్రస్తుతమున్న పరిస్థితులను ఇప్పటికిప్పుడే మార్చడం వీలు కాదు. కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణాలను పెంచగలిగితే, ప్రజలే తమ అవసరాలను తాము సమకూర్చుకునే స్థాయిఏర్పడుతుంది. అందరికీ విద్య అందుబాటులోకి తీసుకురావాలి. చదువుకున్న యువతకు ప్రతిభనుబట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. యువశక్తిని సానబట్టాలి. యువతరాన్ని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలి. యువతకు తమ బాధ్యతను గుర్తుచేయాలి. యువతకు ఉద్యోగకావకాశాలు కల్పించడానికి ప్రభుత్వాలు తగిన కృషి చేయాలి. పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులను నెలకొల్పాలి. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి తగిన శిక్షణ ఇవ్వాలి. ప్రస్తుతం అంతా సాఫ్ట్వేర్ రంగంవైపు దృష్టి కేంద్రీకరించి, మిగిలిన రంగాలను నిర్లక్ష్యంచేస్తున్నారు. పెరుగుట విరుగుట కొరకేనన్న నానుడి సత్యదూరం కాదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్వేర్రంగంపై కమ్ముకుంటున్న కారుమబ్బులను గూర్చి అవగతం చేసుకుని, చాలీచాలని జీతాలతో సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తున్న యువత



వేరే ఉపాధి రంగాలను ఎన్నుకోవడం అవసరం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడినశిక్షణతో, నైపుణ్యాన్ని అలవరుచుకుని, సొంతంగా ఉపాధి అవకాశాలను కల్పించుకుని, తమతోటి వారికికూడా ఉపాధికల్పించగల స్థాయిలో యువత తయారుకావాలి. సరైన ఉపాధి అవకాశాలు లేకుండా దేశం బాగుపడాలంటే సాధ్యంకాదు. ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల స్థాయి కల్పించడమే నిజమైన అభివృద్ధి. ఏ మాత్రం జీవనాధారంలేని ప్రజలకు సంక్షేమ పథకాలను అంది స్తూనే, యువశక్తిని సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధిని పరుగులు పెట్టించాలి. ఉపాధి అవకాశాలు కల్పించకుండా బతుకు తెరువు కష్టతరమవుతుంది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ ఛార్జీలను, ఇంధన భారాన్ని మోయగలవా? గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులు కొంతవరకు మెరుగ్గాఉన్నప్పటికీ ఇంకా చాలామంది ప్రజలు కూటికి, గూటికి, గుడ్డకు తాగునీటికి దూరంగా ఉన్నారు. సరైన విద్యావకాశాలు లభించడం లేదు. నాణ్యమైన విద్య లభించకపోతే ఉపాధి అవకాశాలు పొందడం కష్టసాధ్యం. ప్రజలకు బతుకుతెరువు చూపకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు. మనం ఎప్పుడూ పట్టణాలకు, నగరాలకు, అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకరి స్తున్నాం. నగరాలన్నీ సరికొత్త రంగులతో వినూత్న శైలిని సంతరించుకుంటున్నాయి. వివిధ రకాల పరిశ్రమలు ఇబ్బడి ముబ్బడిగా వచ్చిచేరుతున్నాయి. అనేక విద్యాసంస్థలు, ఆస్ప త్రులు, సాఫ్ట్వేర్, హార్డ్వేర్ సంస్థలతోపాటు అనేక రకాలైన ఆర్థికవ్యవస్థలు ఏర్పడుతున్నాయి. వీటివలన ప్రభుత్వాలకు ఆదాయం విపరీతంగా వచ్చి చేరుతుంది. ఇది కాదనలేని సత్యం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి నగరాలు ఏర్పడాలి. ప్రభుత్వాల ఆదాయం పెరగాలి. తద్వారా దేశ జిడిపిలో వృద్ధి రేటు కనిపిస్తుంది. అయితే ఇదే సందర్భంలో మనం కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. నగరాలకు వలసపోయి జీవిస్తున్న అల్పాదాయ వర్గాలు పెరిగిన ఇంటి అద్దెలను, విద్యుత్ బిల్లులను కట్టలేక సతమతమవుతున్నారు. పెరిగిన ధరలను పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. నగరాలు ఒక స్థాయి దాటి పెరగడం వలన జనసాంద్రత విపరీతంగా పెరుగుతున్నది. నగరాలు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్గా మారిపోతున్నాయి. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమై ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. వర్షాలు పడకపోతే తాగునీటి సమస్య, వర్షాలుపడితే ముంపు సమస్య ఏర్పడుతుంది. కావున గ్రామీణ ప్రాంతాల్లోనే చిన్నచిన్న ఆర్థికవ్యవస్థలను నిర్మించి, గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కనీసం మండలానికో సాఫ్ట్వేర్ సంస్థవచ్చేలా చేస్తే, వంద లాదిమంది విద్యావంతులు అక్కడే స్థిరపడి ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుంది. నగరాల్లో అద్దెభవనాల్లో నివసిస్తూ అద్దెలు చెల్లించడానికి, నిత్యావసర వస్తువులు కొనడానికి, ఆస్పత్రులకు తమ జీతం సరిపోకపోతే ఇక జీవితాలకు ఆర్థికభద్రత ఎలా దొరుకుతుంది? ఎల్కెజి పిల్లలకే లక్షల్లో డబ్బుపోసి చదివించే స్తోమత ఎలా లభిస్తుంది? అదే పల్లెల్లో అయితే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కావు. గ్రామీణ ప్రాంతాలే దేశానికి వెన్నుముక. అలాంటి గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి. నగరాలకు వలసలను నివారించాలి. 24సంవత్సరాల లోపు వయస్సున్న యువతలో నిరుద్యోగం ప్రబలంగాఉంది. ఇచ్చే దశాబ్దకాలంలో ఈ నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పెరుగుతున్న జనాభాకు అదే నిష్పత్తిలో ఉద్యోగాలు కల్పించేస్థాయిలో ప్రభుత్వాలులేవు. ఇది ప్రపంచ వ్యాప్త సమస్య. దీనిని అధిగమించాలనే ఉద్దేశ్యంతో అంతర్జాతీయ సమాజం నడుం బిగించింది. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరుచుకోవాలి. కేవలం ఒకేరంగం మీద ఆధారపడి జీవించే రోజులు పోవాలి. ప్రతిభతో స్వయం ఉపాధి చేపట్టాలి. పల్లెల్లో అనేక ఆదాయమార్గాలున్నాయి. వీటిని విస్మరించి, నగరాలకు వలసపోయి, జీవించాలనే ధోరణి మానుకోవాలి. యువత సాఫ్ట్వేర్ రంగంవైపు ఆకర్షితమవుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సమస్యలను కూడా గమనించాలి. ●

# పోలీసుల తీరు మారితేనే సత్ఫలితాలు!


శ్రీకాంత్ పార్ఖే

ఐపిసి, సిఆర్పిసి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్రప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియంను జులై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చింది. వీటిలో వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చారు. వీటి ద్వారా సత్ఫలితాలు అందాలంటే ముందుగా పోలీసుల పనితీరు మారాల్సిన అవసరమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కొత్త చట్టాలు పోలీసులకు కాస్త 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చాయనే అభిప్రాయం ఉండగా, వీటిని సద్వినియోగం చేసుకొని నేర నియంత్రణతోపాటు శాంతిభద్రతలను పరిరక్షించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందనే చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా పోలీసులు నిందితులుగా మారుతుండడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేకదృష్టి సారించాల్సిన అవసరమున్నది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయని గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. వీటికితోడు హైదరాబాద్లో థార్, చుడీదార్, భవారియా, గ్యాంగులు యధేచ్ఛగా దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు చేస్తున్నా వాటిని నిలువరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందనే చర్చ జరుగుతున్నది. ఇంకా సైబర్ నేరాలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు రూ. కోట్లలోనే సొమ్మును దోచుకుంటున్నారు. వీటికితోడు వైట్కాలర్ మోసాలు, రియల్ఎస్టేట్, చీటీల మోసాలు సాధారణం అయిపోయాయి. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఈయేడాది ఎసిబి అధికారులు దాదాపు 20మంది పోలీసులపై కేసులు నమోదుచేశారు. లంచాలు తీసుకుంటూ పలువురిని రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఖాకీలు మహిళలపై లైంగికదాడి చేసిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. వివిధ కారణాలతో30మందికిపైగా సిఐలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. పలువురిని అటాచ్ చేశారు. దీనికి రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఎఎస్ఐలపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో కీలకమైన హాక్ఐ, టిఎస్కాప్, ఎస్ఎంఎస్ వ్యవస్థలను హ్యాకర్లు హ్యాక్ చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం పోలీసులు తలదూర్చడం ఆందోళన కలిగిస్తున్నది. కొత్త చట్టాల్లో పోలీసులకు కొన్ని ఎక్కువ అధికారాలను ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారిప్రాథమిక దర్యాప్తు చేయవచ్చు. ఇంకా వివిధ రకాల పవర్స్ వారికి ఇచ్చారు. దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. అయితే దీనిపై డిపార్ట్మెంట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు సమాజహితం కోసం ఇలాంటి అధికారాలను ఉపయోగిస్తే ఎంతోమేలు జరిగే అవకాశముంటుంది. దీనికితోడు కొన్నిచట్టాల్లో మార్పులు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించింది. ఈ చట్టాలను సమీక్షించి ప్రజలకు మంచి జరిగేలా మార్చుకునేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. దీనికంటే ముందు రాష్ట్రానికి హోంమినిస్టర్ను నియమించాలనే అభిప్రాయం కూడా ఉంది. పోలీసుశాఖపై ప్రత్యేక దృష్టిసారించి ప్రక్షాళన చేయాలనే డిమాండ్ కూడా ఉన్నది. వివిధ రకాల ఆరోపణలు ఉన్న పోలీసులను తప్పించి, వారి స్థానంలో సత్ప్రవర్తన కలిగిన అధికారులను నియమించాల్సిన అవసరమున్నది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి, చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసి శాంతిభద్రతలను పరిరక్షించగలిగితేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించే అవకాశమున్నది. ●

# అభివృద్ధిపై విశ్వాసంతోనే చంద్రబాబుకు ఓటు!

అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే తిరిగి అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతోపాటు అసలు అరాచక పాలనకు అంతమొందించాలనే కసి ప్రజలలో స్పష్టంగా కనిపించింది. జగన్మోహన్ రెడ్డి పులివెందుల, బెంగళూరు నివాసం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్తలే నిరసన తెలపడం అందుకు నిదర్శనం. తన పార్టీకి చెందిన కార్యకర్తలు, తన ప్రభుత్వానికి చెందిన శాసనసభ్యులు, మంత్రులు జుగుప్సాకరంగా మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి తప్పని నివారించకపోగా ముసిముసి నవ్వులు నవ్వడం వంటి దృశ్యాలు సామాన్య ప్రజలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆపార్టీ నాయకుడు జగన్ పట్ల ప్రజలలో కసినిపెంచింది. అభివృద్ధి సంగతి తర్వాత చూద్దం ముందు ప్రజాకంఠక పాలన తొలగించాలనే భావన ప్రజలలో స్పష్టంగా కనిపించింది. ఓటమి అనంతరం విలేకరులతో మాట్లాడిన జగన్ అవ్వాతాతలకు ఇచ్చిన పింఛన్లు ఏమయ్యాయి, అమ్మఒడి, జగనన్న ఆసరా ఏమైంది? ప్రతినెల బటన్ నొక్కానే నాకు ఎందుకు ప్రజలు బటన్ నొక్కలేదు అని ఆవేదన చెందారు. బటన్ నొక్కుడు కంటే పెరిగిన నిత్యవసర ధరలు, విద్యుత్ ధరలు, ఇంటి పన్నులు, పొరుగు రాష్ట్రాల కంటే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉండటం, రోడ్లపై నడుస్తున్న ప్రయాణిస్తున్న ప్రతిసారి జగన్ పాలన దుర్మార్గాన్ని సామాన్య ప్రజలకు రహదారులు గుర్తుచేశాయి. అన్నింటికి మించి బటన్ నొక్కుడు పేరిట జరిగిన అరాచకాన్ని, అవినీతిని ప్రజలు గుర్తించారు. స్థూలంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీకే ప్రజలు ఎందుకు ఓటు వేశారోననడానికి మూడు అంశాలు ప్రధాన కారణంగా చెప్పాల్సి ఉంటుంది. ఇందులో మొదటి అంశం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించకలిగిన సత్తా చంద్రబాబు నాయుడికే ఉందని ప్రజలు విశ్వసించడం. రెండవది జగన్మోహన్రెడ్డి పాలన పట్ల ప్రజలకు పూర్తిగా విశ్వాసం తగ్గిపోవడం. మూడవది జగన్ ప్రభుత్వ విధానాల కారణంగా పెరిగిన ధరలు, పన్నులతో ప్రజల జీవనం దుర్భరంగా మారడం. మొదటి విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధి చేసిన విషయంలో చంద్రబాబు నాయుడు పాత్రను అందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన విషయం నిజం. రాష్ట్ర విభజనప్పుడు హైదరాబాద్ తమది కాదనే భావన తెలుగువారిని తీవ్రంగా బాధించింది. ఆ బాధ నుంచే తాము కోల్పోయిన హైదరాబాద్ నగరానికి దీటుగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ప్రజలు మొదటిసారి చంద్రబాబును ఎన్నుకొన్నారు. అయితే తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను వేడుకున్న జగన్కు ఒకసారి అవకాశం ఇస్తే బాగుంటుందనే భావనతో రెండో పర్యాయం ఆయనకు అధికారం ఇచ్చారు. కానీ అందుకు విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన వెంటనే నూతన సెక్రటేరియట్కు సమీపం రాజధాని అమరావతికి ప్రతీకగా ఉన్నప్రజావేదికను కూల్చివేశారు. గడిచిన ఐదేళ్లకాలం కూల్చివేతలు, ధ్వంసం చేయడం మినహా



ఒక్క నిర్మాణం కూడా జరగలేదు. ఈఅనుభవం నేపథ్యంలో తాము ఎంత పెద్ద తప్పుచేశామో తెలుసుకున్న ప్రజలు హైదరాబాద్ తరహాలో నూతనరాజధాని నగరాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా తెలుగుదేశం పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షునికి మాత్రమే ఉందని గుర్తించి అధికారం కట్టబెట్టారు. రెండో విషయానికి వస్తే విశ్వసనీయత తమకే సొంతమనే తరహాలో జగన్ స్వయంగా చెప్పడమే కాకుండా అనుచరులు ప్రచారం చేసుకొన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే మీ జీవితాలలో మార్పు తీసుకువస్తానంటూ నమ్మబలికారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వ్యవహరించిన తీరు అందకు పూర్తిభిన్నంగా ఉంది. ప్రతిక్షాల పరిస్థితి ఎలావున్నప్పటికీ సొంత కుటుంబానికి చెందిన చెల్లెలు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రవర్తన, అహంకార ధోరణితోపాటు ప్రభుత్వంలోని కొంత మంది శాసనసభ్యులు, మంత్రుల ప్రవర్తన కారణంగానే ఘోరంగా ఓటమికి గురికావలసి వచ్చిందని వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ జగన్మోహన్ రెడ్డిపై, వైఎస్ఆర్ కాంగ్రెస్పై మూఢమైన అభిమానంతో ఉన్న కార్యకర్తలు జగన్మోహన్రెడ్డి పర్యటన సందర్భంగా నిరసనవ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో అంశానికి వస్తే చంద్రబాబు విజయానికి మరో కీలకమైన విషయం ఓటర్ల చైతన్యంపై జరిగిన ప్రచారం. గతంలో ఎన్నడూ జరగని స్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగం గురించి తీవ్రస్థాయిలో ప్రచారం జరిగింది. దాంతో దేశవ్యాప్తంగా దాదాపు రెండు కోట్లమంది కొత్తగా ఓటర్లు చేరడమే కాకుండా పోలింగ్లో కూడా విస్తృతంగా పాల్గొన్నారు. కొత్తగా ఓటర్లు చేరిన వారందరూ యువతి, యువకులు కావడంతో వారి దృష్టిఅంతా కరియర్ అభివృద్ధిపై ఉంది. రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్లో సాఫ్ట్వేర్ అభివృద్ధికి చంద్రబాబు కారణమనే భావన ఉండటం, రేపు కొత్త రాష్ట్రంలో సాఫ్ట్వేర్ రంగంతోపాటు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయగల సామర్థ్యం ఆయనకేఉందనే విశ్వాసంతో కొత్త ఓటర్లలో అత్యధికులు తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమికి ఓటువేశారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మతతత్వపార్టీగా పేరుపొందిన బిజెపితో పొత్తుపెట్టుకోవడం నష్టం కలిగిస్తుందని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు సమయంలో ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో బిజెపితో పొత్తు అనవసరం అనే భావన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో కూడా స్పష్టమైంది. బిజెపితో పొత్తు విషయమే కాకుండా పవన్ కళ్యాణ్ మద్దతు విషయంలో కూడా చంద్రబాబు ఒక మెట్టుదిగారనే అభిప్రాయం వ్యక్తమైంది. బిజెపితో పొత్తువల్ల మైనారిటీలు దూరమవుతారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందారు. కానీ ఆచరణ విషయానికి వస్తే ఓటర్లు కులమతాలకు అతీతంగా అరాచక పాలనను తుదముట్టించాలన్న ఏకైక లక్ష్యంతో ఓటువేశారు. ఇదే సమయంలో ఓటింగ్ సరళి, గెలిచిన అభ్యర్థులకు లభించిన మెజారిటీలను బట్టి మూడు పార్టీల కూటమిని ప్రజలు ఆమోదించారని స్పష్టమైంది. ఈ కారణంగానే శాసనసభ్యుల విషయంలో క్రాస్ ఓటింగ్ జరగలేదు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు మనస్ఫూర్తిగా కూటమి అభ్యర్థులకు ఓటు వేశారు. పవన్తో పొత్తువల్ల కాపు సామాజిక వర్గానికి చెందిన యువత తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారనే అభిప్రాయం కూడావ్యక్తమైంది. ఇటువంటి అనేక అంశాలకు సార్వత్రిక ఎన్నికల ఫలితాలు అద్దంపట్టాయని చెప్పవచ్చు. ●





సోమవారం ఉధృతంగా కురిసిన వర్షానికి మహారాష్ట్రలోని పలు ప్రాంతాలు నీటమునిగిన దృశ్యం

# ముంబయిలో కుండపోత

## 50 విమానాల దారి మళ్లింపు

## ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సిఎం షిండే సూచన

**ముంబయి, జులై 8 :** ముంబయిలో వర్షాలు ఎయిర్‌పోర్టు కార్యకలాలపాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దాదాపు50 విమానాలను దారి మళ్లించారు. ముంబయిలో భారీ వర్షాల ప్రభావం ఎయిర్‌పోర్టుపై తీవ్రంగా ఉంది. కొద్దిసేపు రన్‌వే కార్యకలాపాలను సస్పెండ్ చేయ గా మొత్తం 27 విమానాలను దారి మళ్లిం చారు. ఇవి హైదరాబాద్, అహ్మదాబాద్, ఇండోర్ వంటి ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. ఇక రన్‌వేపై కార్యకలా పాలను నిలిపివేశారు. తాము అరైవల్స్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. దీని ప్రకారం దారి మళ్లించిన విమానాలకు, డిపర్చర్లలో ఆలస్యమైతే



అవసరమైన ఏర్పాట్లు చేయడంపైనా దృష్టి పెడతామన్నారు. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. బయల్దేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను చెక్ చేసుకోవాలని ముంబయి విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. 'ప్రతికూల వాతావరణం, అతి భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు తమ విమాన సర్వీసులు అప్‌డేట్‌ను సంబంధిత ఎయి ర్‌లైన్స్ నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ప్రయాణానికి కొద్దిసేపు ముందు విమానాశ్రయానికి చేరుకోవాలి' అని సీఎస్ఓఎం ఏ ఎయిర్‌పోర్టు ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. సోమవారం ఉదయం 7గంటల వరకు ముంబయి వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దీంతో 300 మిల్లీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గోవండి ప్రాంతంలో 315 మి.మి., పోవాయ్‌లో 314 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షం కారణంగా సెంట్రల్ రైల్వే సబ్బరన్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు మునిపోవడంతో చాలా లోకల్ రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. రైల్వేస్టేషన్లలో నిలిచిన నీటిని తొలగించేందుకు శక్తివంతమైన మోటార్లను ఏర్పాటు చేశారు. కుర్లా వద్ద భారీవర్షాల కారణంగా రాష్ట్రమంత్రి అనిల్ పటేల్ సహా 15 మంది ప్రజాప్రతినిధులు ఒక రైలులో చిక్కుకుపోయారు. ముంబైని భారీ వర్షం ముంచెత్తడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అప్రమత్తమయ్యారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్లనుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏకధాటిగా కేవలం ఏడుగంటల వ్యవధిలోనే సుమారు 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో నగరం మొత్తం జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. రోడ్లన్ని నదులును తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కార్లు, బైక్‌లు నీటిపై తేలాడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరుచేరింది. దీంతో నగరంలో జనజీవనం స్తంభించిపోయింది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ అప్రమత్తమయ్యారు.




# అసోంను ముంచెత్తిన వరదలు

## కంజిరంగ పార్కులోని వన్యప్రాణులు మృత్యువాత

**గౌహాటి, జులై 8:** వరదలు అస్సాంను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. ఈ వరదల వల్ల అక్కడి కంజిరంగ నేషనల్ పార్క్‌లోని 131 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లు అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బంది పడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గమృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వ్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయి' అని శర్మ తన పోస్ట్ పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వరదల కారణంగా ఇప్పటివరకు 6ఖడ్గమృగాలు, 117హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 131 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, 2 ఖడ్గమృగాలు, సాంబార్ సహా 97 వన్యప్రాణులను రక్షించారు. 25 జంతువులు వైద్యసంరక్షణలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో 52 జంతువులను చికిత్స తర్వాత సురక్షిత ప్రాంతంలో వదిలినట్లు పేర్కొన్నారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణాలు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షమంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉపనదులు ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. కామరూప్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుఫానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

# 27న ప్రధాని మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 9వ పాలక మండలి సమావేశం



**న్యూఢిల్లీ, జులై 8:** నీతి ఆయోగ్ తొమ్మిదవ పాలక మండలి సమావేశం ఈ నెల 27న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దాలన్న సంకల్పంతో ఉద్దేశించిన వికసిత్ భారత్-2047పై చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. నీతి ఆయోగ్ పాలకమండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు ఉంటారు. ఈ పాలకమండలి సమావేశానికి ముందుగా.. ఈ నెల 23న జరిగే బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వికసిత్ భారత్ దృష్టి కోణం, కార్యాచరణపై సంగ్రహంగా విశదీకరించే అవకాశముందని ఆయన అన్నారు. 2047వ సంవత్సరం నాటికి, అంటే నూరవ స్వాతంత్ర్య దినోత్సం వరకు 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందేలా ఓ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. 2023లో నిర్వహించిన నీతి ఆయోగ్ సదస్సులో 2047 వికసిత్ భారత్ సాధన నేపథ్యంలో దేశంలోని కీలకమైన పది రంగాలను ఏకీకృతం చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అందులో భాగంగా దేశ ఆర్థిక ప్రగతి, సామాజిక ప్రగతి, సుపరిపాలన, పర్యావరణ సమతుల్యత వంటి వివిధ అంశాలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు.

# నెపోలియన్ తుపాకుల వేలం

## 1.69 మిలియన్ యూరోలకు అమ్ముడైన వైనం

**ప్యారిస్, జులై 8:** ఐరోపా చరిత్రపై తిరుగులేని ముద్రవేసిన ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనాపార్టేకు చెందిన అరుదైన వస్తువులు వేలం వేశారు. వీటిల్లో రెండు పిస్తోళ్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటి తన ఆత్మహత్యకు వినియోగించాలని నెపోలియన్ భావించాడు. వీటిని వేలం వేయగా 1.69మిలియన్ యూరోలకు అవి అమ్ముడుపోయాయి. భారత కరెన్సీ ప్రకారం రూ. 15 కోట్లు పైమాటే. బ్లూఫౌంటేన్ ప్యాలెస్ పక్కనే ఉన్న ఓసెనాట్ ఆక్షన్‌హౌస్‌లో ఆదివారం వీటి వేలం జరిగింది. అదే ప్యాలెస్‌లో 1814 ఏప్రిల్ 12వతేదీన నెపోలియన్ ఆత్మహత్య చేసుకోవాలని భావించారు.



ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. నెపోలియన్ వాడిన తుపాకులను లూయిస్ మెరైన్ గోస్సెట్ అనే కంపెనీ తయారుచేసింది.


ఆ కంపెనీ ఆశించిన మొత్తం కంటే ఎక్కువే ఈ వేలంలో లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఈ తుపాకులను జాతీయ సంపదగా ఇటీవలే ప్రకటించింది. ఆ తర్వాతే ఈ వేలం వేయడం గమనార్హం. కొత్త నిబంధనల ప్రకారం ఈ వస్తువులను ఎగుమతి చేయడంపై నిషేధం అమలులోకి రానుంది.

అదే సమయం లో ఇవి ఎవరి వద్ద ఉంటే వారి నుంచి 30 నెలల్లోపు ఫ్రాన్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ తుపాకుల తయారీలో బంగారం, వెండి విని యోగించారు. అవి నెపోలియన్ సైనికాధికారి కుటుంబానికి వారసత్వంగా లభించాయి. ఈ వేలంలో తుపాకులు, వాటి బాక్స్, పౌడర్ హార్న్ ఇతర యాక్సెసరీస్‌లు కూడా వేలంలో పెట్టారు. గతంలో నెపోలియన్‌కు చెందిన ట్రైకార్న్ హ్యాట్‌ను వేలం వేయగా 1.9 మిలియన్ డాలర్లు లభించాయి.

1815లో ప్రవాసం నుంచి అధి.కారం చేపట్టిన నెపోలియన్ బ్యాటిల్ ఆఫ్ వాట ర్‌లూలో ఓటమి పాలయ్యారు. 1821లో ఆయన మరణించారు.

# నెలసరి సెలవులు మంచిదే కానీ..

## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై8 :** మహిళల ప్రయోజనాల కోసం కొన్ని సార్లు మనం చేసే ప్రయత్నాలు వారికి ప్రతికూలంగా మారొచ్చని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నెలసరి సెలవుల అంశంపై కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. నెలసరి సెలవులు మంచి నిర్ణయమే అయినప్పటికీ దాని వల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలకు దూరం కావొచ్చని అభిప్రాయపడింది. ప్రస్తుతం దేశంలో రెండు రాష్ట్రాలు మహిళలకు నెలసరి సెలవులు ఇస్తున్నాయని, మిగతా రాష్ట్రాల్లోనూ దీన్ని పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. 'మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాలు చేసేందుకు ప్రోత్సహించినట్లు అవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయొచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# ఆయుష్మాన్ భారత్ బీమా కవరేజీ పెంపు

**న్యూఢిల్లీ, జులై 8:** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్ 2024లో ప్రతిపాదనలు వెలువడే అవకాశం ఉన్నట్లు అధికారికి వర్గాలు తెలిపాయి. వచ్చే మూడేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆయుష్మాన్ భారత్ ద్వారా అందించే వార్షిక కవరేజీని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలనే ప్రతిపాదన ఉంది. ఈ పథకాన్ని 70 ఏళ్లు పైబడిన వారికి విస్తరించాలని యోచిస్తున్నారు. వచ్చే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని కేంద్రంపరిశీలిస్తోంది. దీనిపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన



తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్రం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను 12 కోట్ల కుటుంబాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా కేటాయింపులు రూ.7,200 కోట్లకు పెంచింది. మరో రూ.646 కోట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు కేటాయించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో కొత్త ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే నేషనల్ హెల్త్ అథారిటీ రూపొందించిన అంచనాల ప్రకారం కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. బడ్జెట్‌రూపొందించడానికి ముందు ప్రభుత్వం వివిధ పరిశ్రమల వర్గాలను సంప్రదించింది. అందులో బడ్జెట్‌లో ఆర్థిక వనరులను పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆరోగ్యంపై ప్రభుత్వం తక్కువ ఖర్చు చేస్తుదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో ఐఎంఎ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా దేశ జిడిపిలో 1.1 శాతం నుంచి 1.6 శాతం మాత్రమే ఆరోగ్య సంక్షేమానికి కేటాయింపులు ఉన్నాయని తెలిపింది. వీక్షిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడానికి ఆరోగ్య రంగాన్ని ప్రోత్సహించాలని చెప్పింది. పరిశ్రమలు, విద్య, వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగంగా ఆరోగ్య రంగాన్ని మార్చాలని సూచించింది.

# బాయ్‌ఫ్రెండ్ కోసం ఎయిర్ పోర్టుకు బాంబు బెదరింపు కాల్

**బెంగళూరు, జులై 8:** తన ప్రియుడిని విడిచి ఉండలేక ఒక ఆకతాయి యువతి చేసినపని ఆమెను కటకటాల్లోకి నెట్టింది. తన ప్రేమికుడు విమానం ఎక్కకుండా ఆపేందుకు ఆ యువతి చేసినపని ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. పూణెకు చెందిన ఇంద్రా రాజ్వర్(29) అనే యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ప్రయాణాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపుకాల్ చేసింది. బెంగళూరు నుంచి ముంబయి వెళుతున్న తన ప్రియుడు మీర్‌రజా మెహదీ తన లగేజిలో బాంబు పెట్టుకుని ఉన్నాడని రాజ్వర్ ఎయిర్‌పోర్టు అధికారులకు తప్పుడు సమాచారం అందించింది. వెంటనే ఎయిర్‌పోర్టు పోలీసులు మీర్‌రజాను క్షుణ్ణంగా తనిఖీచేసారు. కానీ ఆతడి వద్ద ఎలాంటిపేలుడు పదార్థాలు లభించలేదు. అది బూటకపు బాంబు బెదిరింపు కాల్ అని నిర్ధారించారు. తర్వాత ఇంద్రా రాజ్వర్ మీర్‌రజా మెహదీ ఆ సాయంత్రం విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించారు. ఆ బూటకపు కాల్ చేయడానికి ముందు డిపార్చర్ లాంజ్‌లో ఇద్దరూ మాట్లాడుకోవడం కనిపించింది. ఇద్దరూ వేర్వేరు విమానాల్లో వేర్వేరుగా ముంబయికి వెళుతున్నారు.

ఈక్రమంలో తన ప్రియుడిని ఆపాలని భావించిన ఇంద్రా అధికారులకు ఫేక్ కాల్ చేసింది. దాంతో రాజ్వర్‌ను కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అక్కడ ఆమె తనబాయ్ ఫ్రెండ్‌ను విడిచి పెట్టడం ఇష్టం లేకనే భూటకపు కాల్‌చేసినట్లు అంగీక రించింది. పోలీసులు ఆమపై ఐపిసి సెక్షన్ 505(1)(బి) కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ సంఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది.


# మణిపూర్ హింసబాధితులను పరామర్శించిన రాహుల్



**ఇంపాల్, జులై 8:** లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ మణిపూర్‌లోని చుర్‌చాంద్‌పూర్‌జిల్లాలోని పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న బాధితులను పరామర్శించారు. అక్కడి వారితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి శిబిరంలో తెగలవైరంతో సర్వం కోల్పోయిన బాధితులే ఉంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో ఇంకెంతకాలం తాముండాలని, తమతమ ఇళ్లను ధ్వంసంచేసారని, తమకు జీవనాధారం లేకుండా చేసారని బాధితులు రాహుల్ ఎదుట వాపోయారు. సీనియర్‌కాంగ్రెస్ నేతలతో కలిసి రాహుల్ ఈశిబిరంలో బాధితులను పరామర్శించారు. క్షేత్రస్థాయిలో మణిపూర్‌పరిస్థితిని అంచనావేసేందుకే రాహుల్ ఇంపాల్ పర్యటనకు వచ్చారని పార్టీ నాయకులు ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్ర మాట్లాడుతూ ఇటీవలి జాతుల వైరంలో నష్టపోయిన ప్రజలకు పూర్తి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. అదేవిధంగా జిరిబామ్‌జిల్లాలో ఉన్న మరొక పునరావాసశిబిరాన్ని కూడా సందర్శించారు. మైయిటీ, కుకీ తెగలమధ్య గత ఏడాది మేనెలనుంచి హింస రావణకాష్టంలా రగులుతున్న సంగతి తెలిసిందే. సుమారుగా 200 మందికిపైగా ఈ హింసకు బలయిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

అంతకుముందు రాహుల్‌గాంధీ అస్సాంలోని వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులను కూడా కలుసుకున్నారు. అస్సాం ప్రజలసైనికుడిగానే తాను వారి సమస్యలను పార్లమెంటులో నినదిస్తానని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం పూర్తి వరదలతో నిండిపోయి సతమతం అవుతున్న అస్సాంకు పూర్తిసాయం అందించేవిధంగా కృషిచేస్తానన్నారు. అస్సాంలోని కచార్‌జిల్లాలో ఫులేర్టల్‌లో ఉన్న వరద శిబిరంలో బాధితులను పరామర్శించి అనంతరం మాట్లాడారు. పునరావాసం, పరిహారం అనేది తాత్కాలికమేనని ఈశాన్య ప్రాంత రాష్ట్రాలన్నింటికీ ఒకే జలవనరుల నిర్వ హణ అథారిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈసంస్థ ఏర్పాటుతోనే వరదల నియంత్రణకు సమన్వయంతో కూడిన కృషి జరుగుతుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.

# హిందూత్వంపై రాహుల్ వ్యాఖ్యలకు మఠాధిపతి మద్దతు



**న్యూఢిల్లీ,జులై 8:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగానికి 46వ శంకరాచార్య జ్యోతిర్‌మఠ్ అధిపతి మద్దతుగా నిలిచారు. స్వామి అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మొత్తంప్రసంగాన్ని విన్నామని హిందూత్వం హింసను తిరస్కరిస్తుందని నిష్కర్షగా చెప్పారన్నారు. సోషల్‌మీడియాలో ఈ మఠాధిపతి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాహుల్‌గాంధీ ప్రసంగంలో కొంతభాగాన్ని ఎంపికచేసి ప్రచారంచేసారని, రాహుల్‌గాంధీ ప్రసంగంలోని కొన్ని ముక్కలను తీసి సోషల్‌మీడియాలో ప్రచారంచేసారని, ఇలాంటి చర్యలు అనైతికమని వీటికి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటులో రాహుల్‌గాంధీ చేసినప్రసంగంపై మోడీసైతం స్పందించి రాహుల్ మొత్తం హిందూమతాన్నే హింసాత్మక మతమని చెపుతున్నారని ఆరోపించారు. దీనిపై వాడివేడి వాదనలు కూడా జరిగాయి. చివరకు స్పీకర్ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించారు. రాహుల్‌ప్రసంగాన్ని తాము మొత్తం విన్నామని, తమకు అనువుగా ఉన్న కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని ప్రచారంచేయడం హిందూ ధర్మానికి వ్యతిరేకమని అన్నారు.

# ఆర్మీ వాహనాలపైనే ఉగ్రమూకల టార్గెట్

**శ్రీనగర్,జులై 8:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఆర్మీ వాహనాలే లక్ష్యంగా దాడులకు దిగుతున్నారు. ఈవారం లోనే రెండోసారి ఇలా దాడులు జరిగాయి. జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ వాహనాలపై జరిగిన దాడిలో ఒక సైనికుడు చనిపోయాడు. ప్రస్తుతం ఈ దాడిపై ప్రతిదాడికి దిగారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగు తున్నాయి. రాష్ట్రంలోగడచిన 24 గంటల్లో ఆరు గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టు బెట్టాయి. జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో జరిగిన వేరువేరు ఎన్‌కౌంటర్లలో ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు సైని కులు కూడా చనిపోయారు. ఒక పారాట్రూపర్‌తో పాటు మరో సైనికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మొట్టమొదటి ఎన్‌కౌంటర్ మోదర్‌గామ్ గ్రామంలో జరిగింది. సిఆర్‌పిఎఫ్ ఆర్మీ, స్థానిక పోలీసులు గాలింపు చర్యలుచేపట్టారు. దీనితో ఉగ్రవాదులు ఎదురుపడి కాల్పులు ప్రారంభించారు. ఈ కాల్పుల్లో ఒక పారాట్రూపర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీనితో ఆపరేషన్‌ను ఉధృతం చేసారు. ఒక ఇంటిలో నక్కి ఉన్నారని తెలుసుకున్న దళాలు ఆ ఇంటిని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో తీవ్రస్థాయి ఎదురు కాల్పులు కుల్గాంలోని ఫ్రిసాల్‌ప్రాంతంలో జరిగింది. డ్రోన్ ఫుటేజిని పరిశీలిస్తే నలుగురు ఉగ్రవాదుల శరీరాలు కనిపించాయి. ఒకసైనికుడు కూడా చనిపోయాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.

# ఒక్క పావుగంటలో మంత్రిగా రెండుసార్లు ప్రమాణం

**భోపాల్,జులై 8:** ఒక ఎమ్మెల్యే 15 నిమిషాల్లో రెండుసార్లు మంత్రి అయ్యారు. రొటీన్‌కు భిన్నంగా మంత్రిగా రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ అసాధారణ, విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీలో చేరిన కాంగ్రెస్ విజయపూర్ ఎమ్మెల్యే రాంనివాస్‌ను సీఎం మోహన్ యాదవ్ తన మంత్రి వర్గంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. గవర్నర్ మంగూభాయ్ సి.పటేల్.. రామ్ నివాస్‌రావత్ చేత ఉదయం 9గం.ల 3నిమిషాలకు మంత్రిగా ప్రమాణం చేయించారు. అయితే కేబినెట్ మంత్రి బదులు సహాయ మంత్రిగా ఆయన పొరపాటున ప్రమాణ స్వీకారం పూర్తిచేశారు. చివరకు జరిగిన పొరపాటును గుర్తించి 15 నిమిషాల తర్వాత కేబినెట్ మంత్రిగా మరోసారి ఆయన ప్రమాణం చేశారు. కానీ ఈ కార్యక్రమం నిర్వహణా లోపాలను బయటపెట్టింది. మంత్రిగా ప్రమాణం చేసి రావత్ మరో వెరైటీ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వంలో మంత్రి అయిన తొలివ్యక్తిగా నిలిచారు. ఎందుకంటే.. ఆయన ఇంకా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు.



# బంగారు గనిలో ప్రమాదం.. 11 మంది మృతి

**జకార్తా, జులై8:** ఇండోనేషియాలోని ఓ బంగారు కొండచరియలు విరిగిపడడంతో 11 మంది కార్మికులు మృతి చెందారు. ఇండోనేషియా, సులవేసి ద్వీపంలోని ఓ బంగారు గనిలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గనిలో కొండ చరియలు విరిగి పడడంతో 11 మంది కార్మికులు మృతి చెందినట్లుగా అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ వార్తా సంస్థల కథనం ప్రకారం గోరంటాలో ప్రావిన్స్‌లోని రిమోట్ బోన్ బొలాంగో ప్రాంతలో కొందరు బంగారు గనిని అక్రమంగా నిర్వహిస్తున్నారు. సుమారు 33 మంది గ్రామస్థులు బంగారు గని పనులు చేస్తుండగా భారీ వర్షాల కారణంగా కొండచరియలు ఒక్కసారిగా విరిగి వారిపై పడినట్లు గోరంటా సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజన్సీ ప్రతినిధి ఆఫీఫుద్దీన్ ఇలాహుడే తెలిపారు. కాగా రక్షణ బృందాలు సహాయక చర్యల్లో భాగంగా ఒకరిని రక్షించారు. మిగిలిన వారంతా గనిలో చిక్కుకుపోయారు. సోమవారం 11 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు పేర్కొన్నారు. గల్లంతైన మరో 20 మంది కోసం గాలిస్తున్నామన్నారు. అయితే ఇండోనేషియాలో ఇటువంటి అనధికార మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడం సర్వసాధారణంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాంతంలో కుండపోతగా వర్షాలు కురుస్తున్నట్లు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహీరీ తెలిపారు. ఈ వర్షాలకు ఓ కట్ట కూడా విరిగిందని దీంతో బోన్ బొలాంగోలోని ఐదు గ్రామాలను వరదలు ముంచెత్తినట్లు పేర్కొ న్నారు. ఈ వరదలకు దాదాపు 300 ఇళ్లు ప్రభావితమయ్యాయి. 1,000 మందికి పైగా ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని వివరించారు.

# శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి సేవాభాగ్యం ఎవరికో?!

## తనకు వద్దన్న మాజీ చైర్మెన్ కోలా ఆనంద్


శ్రీకాళహస్తీశ్వరాలయ విహంగ వీక్షణం

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త** కొత్త ప్రభుత్వం ఉమ్మడి నాయకత్వం మారిన పరిపాలనా తీరు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులకు అవకాశం ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయమే. గతంలో ఈ ఆలయానికి 11 మంది సభ్యులను నియమించుకునే అవకాశం ఉండేది. దానిని 16కు పెంచారు. అంతేకాక గత ప్రభుత్వం ప్రత్యేకాహ్వానితులంటూ మరో పాతిక మందికి అవకాశం కల్పించారు. జంబో ధర్మకర్తల మండలి రూపొందించారు. గతంలో పాలకమండలి ధర్మకర్తల మండలి పదవి కాలం 2 సంవత్స రాలుగా ఉండేది. ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అర్హతలు ప్రకటిస్తుంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుంది. అర్హులైన వారి జాబితా మేరకు అధికార పార్టీ నాయకులకు సమాచారం అందిస్తుంది. దాని ప్రకారం బోర్డును నామినేట్ చేస్తుంది. అయితే గతంలో దీర్ఘకాలం పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎప్పుడూ ఏకాభిప్రాయం కలగలేదు. దాంతో ఐదేళ్ళ ప్రభుత్వ పాలనలో ఒక్కసారి మాత్రమే నామినేట్ చేసుకునే అవకాశం వచ్చింది. శ్రీకాళహస్తీ శ్వరాల యంలో ఈ సారి సేవా భాగ్యం ఎవరికి దక్కుతుందో అనే చర్చ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదాయాలు 250కోట్లు పెరిగింది. గతంలో శ్రీకాళ హస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో రాష్ట్రస్థాయి నాయకులతో రూపొందించేవారు. అవకాశం కల్పించే వారు. రాష్ట్రంలోని నాయకులు ఇక్కడ అవకాశం కోసం వత్తిడి తెచ్చేవారు. మరి ఈ సారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. గత ప్రభుత్వం విధి విధానాలను మార్చేసారు. దరఖాస్తులు, పరిశీలనలకు స్వస్తి చెప్పారు. ప్రభుత్వమే పేర్ల జాబితాను జిఓ రూపంలో విడుదల చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. మరి కొత్త ప్రభుత్వం ఏ విధానాలను అనుసరిస్తుందో వేచి చూడాలి. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలిని సమర్థ వంతంగా నిర్వహించిన కోలా ఆనంద్ పేరు ప్రముఖం వినబడింది. అయితే ఇక్కడ పరిస్థితిని అధ్యయనం చేసిన కోలా ఆనంద్‌కుమార్ తనకు వద్దని తిరస్కరించినట్లు సమాచారం. బిజెపి కేంద్ర నాయకులతో సన్నిహితంగా మెలుగుతున్న కోలా ఆనంద్‌కుమార్‌కు తగిన గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు. అయితే స్థానిక నాయకుడు పదవులను నియోజకవర్గం వరకే పరిమితం చేస్తారా? లేక పూర్వ పద్ధతి ప్రకారం రాష్ట్ర స్థాయి నాయకులకు తండ్రిలా అవకాశం కల్పిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇక పార్టీ కోసం పాటు పడిన వారికి ఈ పగ్గాలు అందించాలన్నది స్థానిక నాయకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మదిలో ఉన్నట్లు చర్చజరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆది నుంచి పార్టీలో ఉంటూ కష్ట కాలంలో కూడా తమతో కలసి పయనించిన వారికి అవకాశం కల్పించాలన్నది లక్ష్యంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణలు కూడా పరిశీలించుకుంటున్నారు.

ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న పేర్లను పరిశీలిస్తే సామాజిక వర్గాలలో ఏర్పేడు మండల నాయకుడు పొన్నారావు పేరు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇక మరో సమీకరణలో గతంలో శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడుగా సమర్థవంతంగా పని చేసి పార్టీ కష్టకాలంలోనూ, ఎన్నికల్లో బొజ్జల కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచిన రంగినేనిచెంచయ్యనాయుడు పేరు వినబడుతుంది.



## హత్య కేసు నిందితుడికి జీవితఖైదు

**చిత్తూరు టౌన్, జులై 8 ప్రభాతవార్త:** బైరెడ్డిపల్లి మండలంలో 2017 సంవత్సరంలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి నిందితుడు ఎం.శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పకు జీవిత ఖైదు విధిస్తూ 8వ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీదేవి సోమవారం తీర్పు వెల్లడించారు. బైరెడ్డిపల్లి మండలం కుప్పనపల్లికి చెందిన బి.సీనప్పకు ఇద్దరు భార్యలు. బి.సీనప్ప రెండవ భార్య అయిన సుజాతమ్మతో ఎం.శ్రీనివాసులు అలియాస్ శీనప్పకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది తెలిసిన సీనప్ప తన భార్య సుజాతమ్మను మందలించేవాడు. ఇది తెలుసుకున్న నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్ప ఎలాగైనా బి.సీనప్పను హత్య చేయాలని నిర్ణయించాడు. 2017 మే 16న బి.సీనప్ప ఒంటరిగా పంట పొలాలకు వెళ్ళాడని తెలుసుకున్న నిందితుడు ఎం.శ్రీనివాసులు అక్కడికి వెళ్ళి బి.సీనప్పతో గొడవ పెట్టుకుని ప్రక్కనే వున్న బైరవస్వామి గుడి వద్దకు తీసుకెళ్ళి అతని గొంతుకు దారం బిగించి ఊపిరి ఆడనివ్వకుండా హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. దీనిపై మృతి చెందిన సీనప్ప సోదరుడు వెంకటేశప్ప మే 17న బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి అప్పటి ఎస్ఐ కృష్ణమోహన్ దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి పలమనేరు రూరల్ ఇన్స్ పెక్టర్ మధుసూధన్‌రావును ఈ కేసు విచారణ అధికారిగా నియమించడంతో ఆయన అనుమానితులను విచారిస్తున్న సమయంలో నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పను 2018 మార్చి 2న విచారించగా తానే ఈ హత్య చేశానని అంగీకరించడంతో పోలీసులు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కోర్టులో విచారణకు వచ్చిన ఈ కేసు పూర్వ పరాలను విచారించిన 8వ అడిషనల్ జిల్లా కోర్టు జడ్జి శ్రీదేవి నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పకు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండండి

## - భద్రతా సమావేశంలో రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ సామర్థవంతంగా ఎదుర్కోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. సోమవారం స్థానిక రైల్‌నిలయం నుంచి నిర్వహించిన భద్రతా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రుతుపవనాలు ప్రభావంపై రైల్వే సిబ్బంది సన్నద్ధత, భద్రతపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జోన్‌కు చెందిన వివిధ విభాగాల ప్రధాన అధికారులతోపాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు/ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వంతెనలు, సొరంగాలు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టాలని సూచించారు. అత్యవసర పరికరాల లభ్యతను ఏదైనా సంఘటన జరిగినప్పుడు అవసరమైన ఇసుక, బండరాళ్లు, పైపుల వంటి అవసరమైన వస్తుసామగ్రిని, నిల్వలను కూడా ఆయన సమీక్షించారు. భారీ వర్షా లు కురిసిన పక్షంలో ప్రమాదానికి గురయ్యే వంతెనలు ట్యాంక్ బండ్‌ల వద్ద రేయింబవళ్ళు పర్యవేక్షించేందుకుగాను పెట్రోలింగ్ సిబ్బందిని నియమించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన తక్షణ చర్యలు చేపట్టేందుకు ఇరవైనాలుగు గంటలు రైలు మార్గాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సైడ్ వాటర్ డ్రెయిన్లు, వాటర్ వేలను శుభ్ర పర్చడం, నిర్వహించడంతోపాటు రైలు కమ్మిలపై వరదనీరు ప్రవహించకుండా,

రైళ్లు సాఫీగా నడిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. పరికరాల సురక్షితమైన పని విధానాలను, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్ల సరైన నిర్వహణ, అవసరమైన అన్ని వర్గాల జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు.

పర్యవేక్షక సిబ్బంది జోన్ స్థాయి కార్యాచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా సమస్య ఉత్పన్నం అయినా పక్షంలో తక్షణమే హాజరు కావాలని, వీలైనంత త్వరగా పరిస్థితిని సరిదిద్దాలన్నారు. గ్రూప్‌మీటింగ్‌లు, వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతా కేటగిరి సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.

# కడప - రేణిగుంట జాతీయ రహదారికి పనులు ప్రారంభించి.. మరలా నిలిపివేత

## 100హెక్టార్ల అటవీ క్లియరెన్స్ కోసం యేడాదిగా పడిగాపులు


రైల్వేకోడూరు-రేణిగుంట మధ్య ఫారెస్ట్ క్లియరెన్స్ కావాల్సిన అటవీ ప్రాంతం

**రాజంపేట అర్బన్, జూలై 08, ప్రభాతవార్త:** 2254కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు దిక్కు లేదు. అడిగే వారు లేరు. పట్టించుకునే వారు లేరు. ఎన్డీఏ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్స రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కడప-రేణిగుంట జాతీయ రహదారి పనులకు ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఏడాది క్రితం పనులు ప్రారంభించి మరల నిలిపివేశారు. ఫలితంగా ఈ జాతీయ రహదారి పనులు జరుగుతాయా లేక మరల టెండర్లు పిలుస్తారా అన్న అనుమానాలు కూడ వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెలితే...కడప, అన్నమయ్య తిరుపతి జిల్లాల పరిధిలో 2254కోట్ల వ్యయంతో జాతీయరహదారుల మంత్రిత్వ శాఖ గత ఏడాది ఆగస్టులో టెండర్లను పిలిచింది. విజయవాడకు చెందిన లక్ష్మి ఇన్‌ఫ్రా అనే సంస్థ 2254.43కోట్ల వ్యయంతో రెండు రీచ్‌లను టెండర్లలో కైవసం చేసుకుంది. దీనికి సంబంధించి అక్టోబర్‌లో టెండర్ల ప్రక్రియ కూడ ముగిసింది. గుత్తేదారులను ప్రకటించారు. అనంతరం ఏ జరిగిందో తెలియదు కానీ పనుల్లో కదలిక లేదు. మూడు జిల్లాల పరిధిలో 100హెక్టార్ల అటవీ భూమి రోడ్డు నిర్మాణానికి అవసరమైంది. దీనికి సంబంధించి అధికారులు వివరాలు సిద్ధం చేశారు.

నష్ట పరిహారం చెల్లించేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ కూడ ముగిసింది. కాదంటే 100హెక్టార్ల అటవీ భూమికి క్లియరెన్స్ లభించాల్సి ఉంది. 122 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని రెండు రీచ్‌లుగా విభజించి టెండర్లు పిలిచారు. మొదటి రీచ్‌ను 1245.66కోట్ల అంచనా వ్యయంతో లక్ష్మి ఇన్‌ఫ్రా దక్కించుకుంది.



## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: మంత్రి బాలవీరాంజనేయస్వామి

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి,. జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపుతామని, రాష్ట్ర మంత్రి అగగాని సత్యప్రసాద్ పేర్కొన్నారుర. సోమవారం వెలగలపూడిలోన సచివాయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి మంత్రి లోకేష్‌అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొనానరు.



# కోనసీమ ప్రధాన పంట 'కొబ్బరి'

## - కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి - అంబాజీపేటలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూలై 8, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో కొబ్బరిని ప్రధాన పంటగా సాగు చేస్తున్నారని, కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణలు వెల్లడించారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసు న్న కొబ్బరి, వరి, కోకో పంటలకు ఎప్పటికప్పుడు గిటు బాటు ధర కల్పించడం కోసమే కాఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేసు న్నట్లు తెలిపారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరిని ఎక్కువగా సాగుచేస్తున్నారని, సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో కొబ్బరి ధరలు ఘననీయంగా పడిపోయాయన్నారు. కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల మార్కెట్ ధర కంటే ఎక్కువ మొత్త ం రైతులకు లభిస్తు ందన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్, దివంగత నాయకులు గంటి మోహన చంద్ర బాలయోగి కొబ్బరి రైతుల సంక్షేమం కోసం 2000 సంవత్స రంలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను తొలిసారిగా ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి సీజనల్ వారీగా నాఫెడ్ కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం కొబ్బరితో పాటు మరికొన్ని పప్పు దినుసుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ప్రకటించిందని తెలిపారు. అనంతరం కొబ్బరి కొనుగోలు ఏజన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘువులు ఆధ్వర్యంలో ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు.

**కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించండి..**

కోనసీమలో కొబ్బరి తర్వాత అంతర పంటగా కోకోను సాగుచేస్తున్నారని, కొబ్బరి, వరి పంటల మాదిరిగా కోకో గిట్టుబాటు ధర లభించడం లేదని ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. కనీస మద్దతు ధర లేకపోవడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొనడంతో ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించారు. కోకో రైతుల నుండి కోకో గింజల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతులు వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి, కొబ్బరి, వరి కొనుగోలు కేంద్రాల మాదిరిగా కోకో కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమాలలో ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి బివి రమణ, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కృషివల సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమీల్, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, బొంతు పెదబాబు,

మైపాల తాతాజీ, దొమ్మేటి సత్యమోహన్, రవణం రాము, మేడిది దుర్గా ప్రసాద్, పొలిశెట్టి రాజేష్, అరిగెల సూరిబాబు, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి,

నాగాబత్తుల సుబ్బారావు, పెదపూడి శ్రీను, పబ్బినీడి రాంబాబు,

వడ్లమాని కామేశ్వరి, మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి, దిగుమర్తి చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో కార్మికుడి మృతి

## మృతుని కుటుంబానికి రూ.50 లక్షల చెక్కు అందజేత - ఉపాధి కల్పిస్తామని ఫ్యాక్టరీ లిఖితపూర్వకంగా హామీ, అన్ని విధాలుగా ఆదుకుంటామన్న జిల్లా కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోని ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ డి సృజన, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హామీ ఇచ్చారు. ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు ఆవుల వెంకటేష్ కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును సోమవారం అందజేశారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పిస్తామని ఫ్యాక్టరీ ద్వారా లిఖితపూరకంగా లేఖను బాధితుని కుటుంబ సభ్యులకు అందించారు. ప్రమాదంలో బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్ మృతి చెందటంతో గ్రామస్థులు, వెంకటేష్ కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. పరిస్థితులు ఉద్రిక్తకరంగా మారుతుండగా జిల్లా కలెక్టర్ సృజన, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ వారితో చర్చలు జరిపి బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న జిల్లా కలెక్టర్ సృజన, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ హామీ ఇచ్చారు. అనంతరం యాజమాన్యంతో చర్చలు జరిపి మృతుని కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును అప్పటికప్పుడే అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రమాద సంఘటన జరుగటం దురదృష్టకరమని, ఈఘటనలో మరణించిన వారికి రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల వంతున ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు. ప్రమాదంలో మొత్తం 16 మందికి గాయాలయ్యాని వీరిలో ఒకరు మరణించగా మిగిలిన వారు విజయవాడ మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కంపెనీవారితో మాట్లాడి మెరుగైన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోమని ఆదేశించారన్నారు. నష్టపరిహారంతో పాటు కుటుంబంలో అర్హత కలిగిన భార్య, పిల్లలు ఉంటే వారికి కంపెనీలోనే ఉద్యోగ అవకాశం కల్పించమన్నారని తెలిపారు. గ్రామాభివృద్ధికి కూడా ఎంఎల్ఏతో కమిటీని ఏర్పాటుచేసి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేసి నెఫ్రాలజీ, యూరాలజీ, కార్డియాలజీ, డెర్మటాలజిస్ట్ వంటి స్పెషలిస్ట్ వైద్యులతో గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర ఈసంఘటనపై ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందేలా సూచనలిచ్చారన్నారు.


మృతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, కలెక్టర్

# పలు ప్రాంతాలనుండి దుర్గమ్మకు ఆషాఢమాసం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 8, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు ఆషాడం సారెను సమర్పించడానికి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా దుర్గమ్మ ఆలయ మంతా భక్తబృందాల కోలాహలంతో కళకళలాడింది. శ్రీ కనకదుర్గా లలితా పారాయణ బృందం 400 మంది సభ్యులు, వివిధ ప్రాంతాలకుచెందిన భక్తబృందాలు కలిపి మొత్తం 723 మంది పైగా బృంద సభ్యులతో కలిసి దుర్గమ్మకు సారె తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. వారు సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం అధికారులు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహా మండపం 6 వ అంతస్థు కు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేశారు.



- కూచిపూడి శైలిలో దుర్గమ్మకు నృత్యార్చన: దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా కళావేదికపై సాయిసులేఖ డ్యాన్స్ అకాడమికి చెందిన నాట్యాచార్యులు ఎ భానురేక నేతృత్వంలో భజేమానస, మహాగణపతిం, భాగ్యదాలక్ష్మి, అయిగిరినందిని, ఓంకారనాదాలు, బ్రహ్మోత్సవం, శక్తి, ఒకపరి, గణనాయకాయ, కళ్యాణం, శుక్లాంబరదరం, తిరుతిరుగణనాథ, భావము లోన, అఖిలాండేశ్వరి, చంద్రచూడ, అలోకాయ, కృష్ణం కలయసఖి, కళ్యాణరామ, పౌర్ణమి, మురిపాల గోపాల వంటి కీర్తనలకు లయబద్ధంగా నృత్యరీతులను పలికిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు.


భక్తబృందాలు అమ్మవారి కి తెచ్చిన ఆషాడం సారె

దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన ఉల్లగంటి వనజ, సుబ్బారావులు రు.1,00,001 ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- భూములపై ఆదాయం పెంచాలి- ఇఓ ఆదేశాలు: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దత్తత దేవాలయమైన గూఢవల్లిలోని శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ భూములకు సంబంధించిన ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన శ్రీ కోదండ రామస్వామివార్ల ఆలయాన్ని సందర్శించి కార్యాలయ అధికారులు, సిబ్బందితో చర్చించారు. అనంతరం ఆదాయం పెంపు చేయాలని ఆదేశాలిచ్చారు.

# జనసేన ఎంఎల్‌సి అభ్యర్థి పిడుగు హరిప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం -ధృవీకరణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభ్యున్నతే జనసేన పార్టీ లక్ష్యమని,ఆ దిశలో తనకు గురుతర బాధ్యతను అప్పగించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని జెఎస్పీ ఎంఎల్‌సీ పిడుగు హరిప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే కోటాలో జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా జులై 5న నామినేషన్ దాఖలు చేసిన పిడుగు హరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జెఎస్పీకి శాసనమండలిలో ఆయన తొలి ఎంఎల్‌సీ. హరిప్రసాద్ ఎమ్మెల్సీ గా ఖరారు చేస్తూ రిటర్నింగ్ అధికారి ఎం.విజయ రాజు శాసన సభ కార్యాలయంలో సోమవారం ధ్రువీకరణ పత్రం అంద జేశారు. పత్రికా రంగంలో సుమారు ఇరవై సంవత్స రాలకు పైగా పనిచేసిన అనుభవం ఉన్న శ్రీ హరి ప్రసాద్ ఏలూరు వాస్తవ్యులు, జనసేన అధినేత శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ కు రాజకీయ కార్యదర్శిగా వ్యవహరించారు. ఎంఎల్‌సీ ఎన్నికైనట్లు దృవీకరణ పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన సుదీర్ఘ పాత్రికేయ అనుభవంలో ప్రజాసమస్యలను నేరుగా గమనించానన్నారు. సామాన్య మధ్యతరగతి జీవన విధానంపై తనకు అవగాహన ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తానన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తానన్నారు. ఎంఎల్‌సీగా ఏకగ్రీవమైన హరిప్రసాద్ తన ఎన్నికను దృవీకరించిన రిటర్నింగ్ అధికారికి ధన్యవాదులు తెలిపారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ఏడిదలో వైఎస్ఆర్ జయంతి...



**కోనసీమ బ్యూరో, జులై 8, ప్రభాతవార్త**
ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచే నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గ్రామ వైసిపి అధ్యక్షులు పలివేల సుధాకర్ పేర్కొన్నారు. మండపేట మండలం ఏడిద లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, రైతు సంక్షేమం తదితర ఎన్నో పేద ప్రజల పథకాలు అమలు చేసిన వైఎస్ఆర్ పేదల గుండెల్లో కొలువై ఉన్నారనీ సుధాకర్ పేర్కొన్నారు .ఏడిద లో సోమవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పలివెల ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం జడ్పిటిసి కురుపూడి భవాని రాంబాబు వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు లు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంచారు.

## రాష్ట్రంలో సంచలన విజయం అందించిన

# ప్రజలకు న్యాయం చేస్తాం

**కేంద్రమంత్రి మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్**




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జులై 8 (ప్రభాతవార్త):**
భారత దేశం బలమైన శక్తిగా ఎదగడానికి కృషి చేస్తున్నామని,ఎన్డిఏ కూటమికి రాష్ట్రంలో సంచలన విజయం అందించిన ప్రజలకు న్యాయం చేస్తామని కేంద్రమంత్రి ఎల్.మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ లు అన్నారు.తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మంజీర హెటల్ లో ఏర్పాటుచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ ఎన్నికల తరువాత తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం కన్నుల పండువగా ఉందని రెండు వేల మంది పాల్గొనడం విశేషమన్నారు. దేశం లో 140కోట్ల జనాభా తో ఎన్నికల ను శాంతి యుతం గా నిర్వహించిన ఎన్నికల కమీషన్ కు ధన్యవాదాలని ఇవిఎంలు, పోలీసులు సహకారం లేదని ఓటమి చెందిన పార్టీ లు ఆరోపణలు సహజమని ఎన్ డి ఎ అద్భుతమైన విజయాన్ని సొంతం ఆత్మ నిర్భర్ భారత్ కు ఓటు వేశారన్నారు. ప్రజలు అందించిన తీర్పుకు వారు ఆశించిన రీతిలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కి ఎన్ డి ఎ కూటమి కి ఓటు వేశారన్నారు. అయిదవ ఆర్థిక శక్తిగా అవతరించిందని కేంద్రం సంక్షేమం ఆర్థిక శక్తిగా ఉండడంట మేనని 15 కోట్ల మంది కి కుళాయి కనెక్షన్లు ప్రతి రోజూ 30 కిలోమీటర్లు రోడ్డు వేస్తున్నామని ప్రతి పక్షాలు ప్రశ్నకు సీట్లు గురించి మాట్లాడుతూ 92 కోట్ల ఓటర్లకు 2019 లో 23కోట్లు ఓట్లు బిజెపి కి వచ్చాయని 2024 లో 97 కోట్ల ఓట్లు కు 24 కోట్ల ఓట్లు బిజెపి కి వచ్చాయని అంటే మనం బలపడ్డామని ఓట్లు విషయం లో బలం పెరిగిందన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన నుండి విముక్తి కల్పించి, రాక్షస పార్టీ వైయస్ఆర్ సిపి అంతానికి చరమ గీతం పాడటానికి కారణమైన ప్రజలకు ధన్యవాదాలు న్నారు.కూటమి విజయానికి ముఖ్య కారణమైన పవన్ కళ్యాణ్ , తను ముందుండి ఎన్నికలు జరిపించిన నాయకుడు చంద్రబాబు కు ధన్యవాదాలని అయిదేళ్ళు వైయస్ఆర్ సీపీ అవినీతి కోరల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిక్కుకుని విలవిలలాడిందని రాష్ట్రం లో లక్షల కోట్లు అప్పులు కనిపిస్తున్నాయని అప్పులాంధ్రప్రదేశ్ గా వైయస్ఆర్ సిపి రాష్ట్రాన్ని మార్చేసారని విమర్శించారు. కేంద్రం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను సైతం తమవిగా వైయస్ఆర్ సీపీ ప్రచారం చేసుకుందని రాష్ట్ర ప్రజలు ఆకాంక్ష, అభీష్టం మేరకు బిజెపి పనిచేస్తుందని బిజెపి గతంలోనూ పోలవరం గురించి పోరాడింది, ఎన్డీయే పోలవరం పై కట్టుబడి ఉందనిరెండేళ్ల కాల పరిమితిలో పూర్తి చేస్తామని ప్రధాని గతంలో తెలిపితే వైయస్ఆర్ సీపీ పూర్తిగా విస్మరించిందన్నారు. కాలపరిమితితో పోలవరాన్ని కేంద్రం నిర్మిస్తుందనీ అమరావతి రాజధాని అని పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఇప్పుడు కనెక్టివిటీ పెరిగి, రాష్ట్ర ఆదాయం, ఉద్యోగాలు, జి.ఎస్. టి పెరుగుదలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు వైయస్ఆర్ సీపీ కేంద్రం నిధులు అన్ని దారి మళ్లించాయి. రాజకీయ నాయకులే కాకుండా అధికారులు సైతం పాల్గొన్నారు ఈ అంశం పై తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ,మాజీ ఎమ్మెల్సీ మాధవ్ , బిజెపి ఎమ్మెల్యే లు కామినేని శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు,ఆదినారాయణ రెడ్డి,సుజనా చౌదరి , పార్థ సారధి. ఈశ్వరరావు,నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి రాష్ట్ర, జిల్లా మండల స్థాయి బీజేపీ నాయకులు హాజరయ్యారు.





## ఉచిత ఇసుక విధానంతో

# ప్రతి పేదవాడి ఇంట పండుగ

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, స్థానిక సంస్థలు అభివృద్ధి కోసం సీనరేజి చార్జీలు**



**రావులపాలెం, జులై 08 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత ఇసుక విధానంలో భాగంగా సోమవారం రావులపాలెం మండలం మల్లాయిదొడ్డి జాతీయరహదారి చెంతన ఉచిత ఇసుక స్టాక్ పాయింట్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం ప్రతి భవన నిర్మాణ కార్మికుడి ఇంట, సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఎదురు చూస్తున్న ప్రతి పేదవాడి ఇంట నేటి నుంచి ఒక పండగ వాతావరణం సృష్టిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సహజ వనరుల పై హక్కులను ప్రజల పరం చేయడమే లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్జీటీ ఎన్నోసార్లు ఆంక్షలు విధించిన వేటిని లెక్కచేయకుండా అక్రమ రీతిలో ఇసుకను కొల్లగొట్టారన్నారు, సామాన్యుడికి గుప్పెడు ఇసుక దొరకని పరిస్థితి గత ఐదేళ్లు ఈ రాష్ట్రంలో ఉందని గుర్తుచేశారు. ఇటువంటి సందర్భంలో రాష్ట్ర ఖజానాకి కొంత నష్టం కలిగినా, ప్రజలకు మరీ ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకి ఉపాధి లభించడానికి, అలాగే దినసరి కూలీలకు ఉపాధి లభించడానికి దోహదంచేస్తుందన్న సదుద్దేశంతో ఈ ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు, ప్రస్తుతానికి గనుల శాఖ అధికారులు మొత్తం 43 లక్షల టన్నుల ఇసుక స్టాక్ పాయింట్లు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారని, ప్రజలే నేరుగా డిపో వద్దకు లారీ, ట్రాక్టర్ వంటి వాహనాలు తీసుకొని వచ్చి ఇసుకను తీసుకెళ్లవచ్చన్నారు. ఇసుక అవసరం ఉన్నవారు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఇసుక మీద ఎటువంటి రాబడి లేకుండా కేవలం నిర్వహణ చార్జీలు, సీనరేజీ చార్జీలకు మాత్రమే ఇసుక అందిస్తుందన్నారు, సీనరేజీ చార్జీలు సైతం ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అప్పగించే ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ విధానంతో స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆర్థిక సంఘం నిధులు సైతం పంచాయితీలు ఖాతాల నుంచి మళ్లించడం చూసామని, స్థానిక సంస్థల్ని నిధులు లేకుండా చేసి నిరసించిపోయేలా చేసింది గత వైసీపీ ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు, మళ్లీ వాటిని బలోపేతం చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆర్డీఓ జివివి సత్యనారాయణ, మైన్స్ ఎ డి సాయిరామ్ సింగ్, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, బండారు సంజీవ్, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## నృత్యంలో ప్రతిభ చూపిన ఐశ్వర్య



అమలాపురం,జూలై8,ప్రభాతవార్త
నర్మదీశ్వర నృత్యం లో ప్రతిభ చూపిన స్థానిక శ్రీ కళాక్షేత్రం విద్యార్థి తురగా భానుశ్రీ ఐశ్వర్య కు పురస్కారం లభించింది. సూర్యకళా మందిరంలో జరిగిన ఈ నృత్య పోటీలో ఐశ్వర్య తన సత్తాను చాటింది.నటరాజ స్వామి 108 కిరణాలలో ఒకటైన తాళపుష్కపుట విగ్రహాన్ని, నర్తనఘూరి పురస్కారం ని బహూకరించారు.కళాక్షేత్రం డైరెక్టర్ పి కామేశ్వరీ దేవి,గురువు దుర్గారావు తదితరులు ఈసందర్భం గా విధ్యార్థినిని అభినందించారు.

## 127వ సారి రక్తదానం

**సీతానగరం జూలై 8 ప్రభాతవార్త.**
మండలంలో మదర్ థెరిస్సా సేవాసమితి అధ్యక్షులు పెదపాటి రమేష్ బాబు 127వ సారి రక్తదానం చేశారు. కోరుకొండ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో డాక్టర్ బాబు



అనే పెదపాటి రమేష్ బాబు 127వ సారి రక్తదానం చేశారు. మదర్ థెరిస్సా సేవా సంస్థ ద్వారా ఇప్పటికే 16వేల యూనిట్ల కు పైగా రక్తదానం చేసిన డాక్టర్ బాబును మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ అనంతబాబు లు అభినందించారు.

# కోనసీమ ప్రధాన పంట 'కొబ్బరి'..

**కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి..**

**అంబాజీపేటలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపీ హరీష్ మాధూర్,ఎమ్మెల్యే గిడ్డి..**

**అంబాజీపేట,జూలై 8, ప్రభాతవార్త..**



డా క్ట ర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో కొబ్బరిని ప్రధాన పంటగా సాగు చేస్తున్నారని, కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణలు వెల్లడించారు.అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్,ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులు తాము సాగు చేస్తున్న కొబ్బరి, వరి, కోకో పంటలకు ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే నాఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోనసీమ ప్రాంతంలో కొబ్బరిని ఎక్కువగా సాగుచేస్తున్నారని, సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో కొబ్బరి ధరలు ఘననీయంగా పడిపోయాయన్నారు. కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల మార్కెట్ ధర కంటే ఎక్కువ మొత్తం రైతులకు లభిస్తుందన్నారు. లోక్ సభ మాజీ స్పీకర్, దివంగిత నాయకులు గంటి మోహనచంద్ర బాలయోగి కొబ్బరి రైతుల సంక్షేమం కోసం 2000 సంవత్సరంలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను తొలిసారిగా ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి సీజనల్ వారీగా నాఫెడ్ కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం కొబ్బరితో పాటు మరి కొన్ని పప్పుదినుసుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ప్రకటించిందని తెలిపారు. అనంతరం కొబ్బరి కొనుగోలు ఏజెన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో ఎంపీ హరీష్ మాధుర్ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లను ఘనంగా సత్కరించారు.

**కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించండి...**

కోనసీమలో కొబ్బరి తర్వాత అంతర పంటగా కోకోను సాగుచేస్తున్నారని, కొబ్బరి,వరి పంటల మాదిరిగా కో కో గిట్టుబాటు ధర లభించడం లేదని ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. కనీస మద్దతు ధర లేకపోవడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొనడంతో ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించారు. కోకో రైతుల నుండి కోకో గింజలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతులు వస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి కొబ్బరి,వరి కొనుగోలు కేంద్రాల మాదిరిగా కోకో కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు,జిల్లా ఉద్యాన శాఖాధికారి బి.వి.రమణ, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కృషివల సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమీల్, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ,శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు,బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, దొమ్మేటి సత్యమోహన్,రవణం రాము, మేడిది దుర్గాప్రసాద్,పోలిశెట్టి రాజేష్,అరిగెల సూరిబాబు, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, నాగాబత్తుల సుబ్బారావు,పెదపూడి శ్రీను, పబ్బినీడి రాంబాబు,వడ్లమాని కామేశ్వరి, మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి,దిగుమర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి..



**అంబాజీపేట,జూలై 8, ప్రభాతవార్త..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని అంబాజీపేట మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేటలో వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, పీకే రావు, ఎం.ఎం.శెట్టి, దొమ్మేటి సత్యమోహన్, ముత్తాబత్తుల ప్రశాంత్, కొర్లపాటి కోటబాబు, పేరి శ్రీను,మట్టపర్తి హరి, కుసుమ వెంకటేష్, చింతపల్లి వెంకటేశ్వరరావు,కుసుమ శ్రీను, మద్దింశెట్టి మల్లిబాబు, మట్టపర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. మొసలపల్లి, పుల్లేటికుర్రు, కె.పెదపూడి, ముక్కామల,వక్కలంక, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు.

## రైస్ మిల్లర్ల వెల్ఫేర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సత్య సుబ్బారావు చౌదరి



**కె.గంగవరం జులై08(ప్రభాతవార్త):** కోనసీమ జిల్లా రైస్ మిల్లర్ల వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడిగా రామచంద్రపురం నియోజకవర్గం యండగండి గ్రామమునకు చెందిన చుంద్రు వీర వెంకట సత్య సుబ్బారావు చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండపేట రైస్ మిల్లర్ల అసోసియేషన్ భవనములో జిల్లా నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.రైస్ మిల్లర్ల వెల్ఫేర్ సంఘం జిల్లా అధ్యక్షుడితో పాటు కార్యవర్గ ప్రతినిధులను ఎన్నుకున్నారు.కార్యదర్శిగా ఎస్ సత్తిరెడ్డి సంయుక్త కార్యదర్శిగా ఉండమట్ల పరమేష్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన సత్య సుబ్బారావు చౌదరికి కె.గంగవరం సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిలర్ రైస్ మిల్లు యాజమాన్యం సలాది వెంకన్న ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలిగా యర్రంశెట్టి



**పి. గన్నవరం జూలై 8 (ప్రభాతవార్త)** మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలుగా యర్రంశెట్టివారిపాలెం సర్పంచ్ యర్రంశెట్టి త్రివేణి ఎన్నికయ్యారు. సోమవారం పి.గన్నవరంలో జరిగిన మండల సర్పంచుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాఖ్య ఉపాధ్యక్షులుగా పోతవరం సర్పంచ్ వడలి కొండయ్య, కె.ముంజవరం సర్పంచ్ కుంపట్ల నాగలక్ష్మి, కార్యదర్శిగా నాగుల్లంక సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి ఎన్నికయ్యారు. పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడి సత్యనారాయణ సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలుగా నియమితులైన యర్రంశెట్టి త్రివేణి ని, కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచులు బొండాడ నాగమణి, పసలపూడి రామకృష్ణ, బండి మహాలక్ష్మి, ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, గుడాల రామారావు, బీరా వెంగమాంబ, పప్పుల శ్రీనివాసరావు, శృంగవరపు లక్ష్మణరావు, దంగేటి అన్నవరం, నూకపెయ్యి ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక ఘనత టిడిపి ప్రభుత్వానిదే..

### ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందివ్వటం అభినందనీయం



**కొత్తపేటరూరల్ జులై 8, ప్రభాతవార్త,**

ఇసుకను ఉచితంగా అందించటం అభినందనీయం. ఇది సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తపేట మండలం టిడిపి నాయకులు అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాటాడుతూ గతంలో కూడా టిడిపి ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగానే అందించారని ఉచితంగా ఇసుక ను అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కళ్ళ ముందు కొండను తలపించే ఇసుక గుట్టలు కనిపించేవి. కానీ సామాన్య ప్రజలకు ఇసుక దొరికేది కాదు. ఇసుకపై పెద్ద వ్యాపార సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకుని సామాన్య ప్రజలకు ఇసుక అందకుండా వైసిపి నాయకులు దోసేసుకున్నారని విమర్శించారు. ఇసుక దొరకక సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక నలిగిపోయారు. జీవనోపాధి కష్టతరమైంది. పస్తులు ఉండే పరిస్థితి దాపురించింది. ఈ ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఆలోచన ఎప్పుడు పేద ప్రజల గురించే ఉంటుంది.వారి సంక్షేమం గురించే కార్యాచరణ ఉంటుంది. సామాన్య ప్రజల ఇబ్బందులను చూసి ఇసుకను ఉచితంగా అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే ఉచిత ఇసుక హామీని అమలు చేశారు. ఈరోజు కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఇసుకను ఉచితంగా పంపిణీ చేశారు.టిడ్కో ఇళ్లకు మంచి రోజులు 2014 లో టిడిపి ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన టిడ్కో ఇళ్లను తర్వాత ఏర్పడిన జగన్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించకుండా అలానే ఉంచేసింది. వాటికున్న ఆర్థిక అడ్డంకులను తొలగించి మిగిలిన నిర్మాణం కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి టిడిపి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన వారిలో మేము కూడా భాగస్వాములైనందుకు గర్వంగా భావిస్తున్నామని కంఠంశెట్టి శ్రీనివాస్ దరణాల రామకృష్ణ కముజు వెంకటేశ్వరరావు గుబ్బల మూర్తి అద్దంకి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత నిర్వహణ అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

### కాలువలపై నిర్మించిన కట్టడాలు ఇంటి యజమానులు తొలగించాలి : కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం రూరల్ జూలై 8, ప్రభాతవార్త**

వచ్చే సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తా ఆలోగా ధవలేశ్వరం పంచాయతీ పరిధిలో శానిటేషన్ పై చర్యలు పూర్తి చేయ్యాలని జిల్లా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఇతర మండల స్థాయి అధికారులతో కలిసి ధవలేశ్వరం పంచాయతీలో పర్యటించారు. రహదారులపై బురద ఉండడంతో చూసి శాసనసభ్యులు గోరంట్ల విధుల్లో పర్యటన చేసి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోరంట్ల అక్కడ పాదశుద్ధ్యం,డ్రైనేజీలు చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన గోరంట్ల కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా ఆమె వెంటనే స్పందించి ధవళేశ్వరం చేరుకొని శానిటేషన్ను పరిశీలించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శి లు శానిటేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని, శానిటేషన్ సిబ్బంది సేవలు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలన్నారు. సుమారు 140 మంది పైగా శానిటేషన్ సిబ్బంది ఉన్నా పారిశుధ్యం నిర్వహణలో అలసత్వం కనిపించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది హాజరు వివరాలతో కూడిన నివేదిక అందచేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎక్కడ సిబ్బంది పనిచేసిన జాడలు కనిపించడం లేదని, ఇదేనా మీ యొక్క పర్యవేక్షణ అంటూ పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ధవలేశ్వరం పంచాయతీ పరిధిలోని మురుగునీరు ప్రవహించే కాలువలపై ఆక్రమణలను చూసి, అటువంటి నిర్మాణాలు ఇంటి యజమానులు స్వచ్ఛందంగా తొలగించేలాగా ప్రచారం చేపట్టాలని కలెక్టర్ ప్రశాంతి తెలియజేశారు. పంచాయతీ ప్లానింగ్ మ్యాప్ ప్రకారం పరిశీలన చేయాలని పేర్కొన్నారు. ప్లాన్ ను ఉల్లంఘించిన నిర్మాణాలు చేసిన వాటిని గుర్తించి, ఇందు కోసం రెండు రోజుల సమయం ఇవ్వాలని అప్పటికీ తొలగించని ఎడల, పంచాయతీ వారు వాటిని తొలగించి ఆ రుసుము వారి నుంచి వసూలు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో గ్రామ ప్రజలు అధికారులకు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ధవలేశ్వరం గ్రామ పంచాయతీలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా అందుకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సి ఉందని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మూడు కోట్ల నిధులు వ్యయంతో ఒక ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఆ మేరకు నిధులు విడుదల చేసి సత్వరం ఆ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ ఎమ్మెల్యే వెంట జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, రూరల్ ఎంపీడీవో డి శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ కే.ఎన్. జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి

**మామిడికుదురు.జూలై 8, ప్రభాతవార్త.**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతోత్సవాలను మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.నగరం, మామిడికుదురు,పాశర్లపూడి,అప్పనపల్లి గ్రామాల్లో ఉన్న విగ్రహాలకు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు,మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి,కొండేటి చిట్టిబాబు లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో కేక్ లను కట్ చేశారు. నగరం గ్రామంలో మాజీ సర్పంచ్ నీతిపూడి గణేష్ బాబు సమకూర్చిన దుప్పట్లను మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పేదలకు పంచారు.



## ఘనంగా వైయస్ఆర్ జయంతి

**అమలాపురం,జూలై 8,ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా అమలాపురం లో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ సోమవారం నివాళులు అర్పించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్సిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

## పాత్రికేయులను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..



**అంబాజీపేట,జూలై 8, ప్రభాతవార్త..**

ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలైన అంబాజీపేట మండలంనకు చెందిన ముగ్గురు పాత్రికేయులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్,పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలు సోమవారం పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంనకు చెందిన సీనియర్ పాత్రికేయులు పళ్ళ శ్రీనివాసరావు,అంబాజీపేట సత్యసాయి నగర్ కు చెందిన విలేఖరి మాలే వెంకట దుర్గాప్రసాద్ లు జూన్ 16న అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు.ఎడమ చేయి చిటికిన వ్రేలు ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనును ఎంపీ హరీష్ మాధుర్,ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ,కూటమి శ్రేణులు పరామర్శించారు. అలాగే గాయాల పాలై విశ్రాంతి తీసుకుంటున్న దుర్గాప్రసాద్ ను పరామర్శించారు. జూన్ 24న జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై గంగలకుర్రు అగ్రహారంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విలేఖరి ఐ.ప్రఫుల్ కుమార్ ను ఎంపీ హరీష్ మా ధూర్,ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలు ఫోన్లో పలకరించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.ముగ్గురు పాత్రికేయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాత్రికేయులను పరామర్శించారు. వీరి వెంట సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,గణపతి వీరరాఘవులు,బొంతు పెదబాబు,దాసరి వీర వెంకట సత్యనారాయణ,దంతులూరు శ్రీనురాజు,రవణం రాము, సుంకర బాలాజీ,శిరిగినీడి వెంకటేశ్వరరావు,కొర్లపాటి గోపి,అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ,పత్తి దత్తుడు, నాగాబత్తుల సుబ్బారావు, గుమ్మడి నాగమణి, మట్టపర్తి భారతి, గంగుమళ్ళ వీరభద్రరావు,ఆకుల సూరిబాబు,వాకపల్లి దొరబాబు, వైకాపా నాయకులు కొర్లపాటి కోటబాబు,విత్తనాల శేఖర్,ఉందుర్తి నాగబాబు తదితరులు ఉన్నారు.

## పూర్వపు విద్యార్థుల సేవ వెలకట్ట లేనిది...



**మామిడికుదురు.జూలై 08 ప్రభాతవార్త.**

పూర్వపు విద్యార్థుల సేవ వెలకట్ట లేనిదని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. నిరంజని పేర్కొన్నారు. విద్యార్థులకు భోజన ప్లేట్లు సమకూర్చిన 1989 - 90 పదవ తరగతి పూర్వపు విద్యార్థులనుఆమె అభినందించారు.తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి భోజన ప్లేట్లు కొరత ఉందని విషయాన్ని తమ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన నయినాల సత్య దుర్గా ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా తన సహచర విద్యార్థులతో సంప్రదించి వెంటనే స్పందించిన తీరు హర్షణీయం అన్నారు.1989-90 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు సమకూర్చిన 200 భోజన ప్లేట్లును సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు.భవిష్యత్తులో విద్యార్థులకి అవసరమైన ఏ సహాయం కావాలన్నా తాము అన్నివిధాల అండగా ఉంటామని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు అల్లూరి సత్య కిషోర్ వర్మ, కామిశెట్టి సుబ్రహ్మణ్యం, చొల్లంగి చక్రపాణి, ఈలి మురళీ కృష్ణ, ఇళ్ల గణేష్ బాబు,వల్లూరి సునీత,వేగి లక్ష్మి నారాయణ, కొనుకు వెంకట లక్ష్మీ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కైలాస భూమి అభివృద్ధికి సహకరిస్తా

### కైలాస భూమిని వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి..

### బండారు సత్యానందరావు



**కొత్తపేట రూరల్ జులై 8, ప్రభాత వార్త**

నిర్మాణమవుతున్న కైలాస భూమి పనులను కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు.కైలాస భూమిని ప్రారంభించడానికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కైలాస భూమి దగ్గర ఉన్న రోడ్డు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు ఈ రెండు పనులు ముందుగా చేయవలసి ఉన్నదని నంబూరి రెడ్డయ్య కోరారు.ఎమ్మెల్యే సత్యానందరావు స్పందించి పంచాయతీ అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు చేపట్టవలసిందిగా ఆదేశించారు. దగ్గరుండి రోడ్డు కొలతలు కొలిపించి ఎస్టిమేట్ రెడీ చేయమన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ అందించవలసినదిగా ఎలక్ట్రికల్ ఏ.ఈ నీ ఆదేశించారు.ఇప్పటికే కైలాస భూమి నిర్మాణం చాలా ఆలస్యం అయిందని త్వరితన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా అందుకుగాను తన సహాయ సహకారాలు అందిస్తానని సత్యానంద రావు తెలిపారు. త్వరలోనే కైలాస భూమి పనులు వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టారు.ఈ కైలాస భూమి నిర్మాణానికి సారధ్యం వహిస్తున్న కమిటీ సభ్యులను దాతలను సత్యానందరావు అభినందించారు.గతంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కైలాస భూమి నిర్మాణానికి నిధులు అందించడం జరిగిందని తర్వాత వచ్చిన పాలకులు విస్మరించడంతో పనులు అక్కడే నిలిచిపోయాయని అక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంఠం శెట్టి శ్రీనివాస్ ధర్నాల రామకృష్ణ బూసి జయలక్ష్మి భాస్కరరావు సలాది రామక్రిష్ణ ముద్రగడ సుబ్బారావు వాసంశెట్టి సత్యనారాయణ మిద్దె ఆదినారాయణ సలాది చిన్ని, బొరుసు సత్తి బాబు అద్దంకి చంటిబాబు తదితరులు ఉన్నారు

## ఉచిత ఇసుక పాలసీ-రాష్ట్ర ప్రగతికి బాట

### జిల్లా టీడీపీ అధ్యక్షురాలు అనంత కుమారి.

**కొత్తపేట టౌన్ జులై 8,ప్రభాతవార్త**



ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అన్నారు. సోమవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజులలోపే అమలలోకి తేచ్చారని ఆమె అభినందించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జుట్టూడకుండా జాగ్రత్తలు..



చిన్న వయసులోనే జుట్టూడిపోవడం అన్నది ఈ మధ్య కామనైపోయింది. ఇందుకు కారణాలెన్నో. అయితే ఎవరికి గత్తలు తీసుకున్నట్లయితే జుట్టూడిపోకుండా కొంతవరకు కాపాడుకోవచ్చు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యానికి పాటించాల్సిన కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందాం..

◆. శరీరానికి హెల్దీ లైఫ్‌స్టైల్ ఎంత అవసరమో..శిరోజాల సంరక్షణకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి ఇందులో భాగంగా మంచినీళ్ల ఎకునకవగా తీసుకోఆలి. దీనివల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరగడమే కాకుండా చరనమంలోని మలినాలు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా జుట్టుకూడా ఆరోగ్యాన్ని సంతరించుకుంటుంది. అవసరమైతే వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఇందులోని పోషకాలు జుట్టు ఆరోగ్యంగా ఉండడానికి సహకరిస్తాయి.

◆. జుట్టు బాగా ఆరోగ్యంగా పెరగాలంటే క్రమం తప్పకుండా హెయిర్‌ను ట్రిమ్ చేసుకోవాలి.

◆ తలస్నానానికి బాగా వేడిగా ఉండే నీళ్ల ఉపయోగించడం వల్ల జుట్టు కుదుళ్లను నష్టం కలుగుతుంది. కాబట్టి గోరువెచ్చని నీటినే తలస్నానానికి ఉపయోగించాలి. వెంట్రుకలు దృఢత్వాన్ని సంతరాంచుకోవాలంటే స్నానం తర్వాత కండిషనర్‌ను రాసుకోవడం తప్పనిసరి.

◆ స్నానం చేసిన తర్వాత సాధ్యమైనంతవరకు జుట్టును సహజంగానే ఆరనివ్వాలి. వేడి కలిగించే హెయిర్ డ్రయర్స్‌ను అధికంగా వాడడం వల్ల కుదుళ్లలో దురద, అలర్జీలు జుట్టు చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే తలస్నానం చేశాక జుట్టుకు తుడుచుకునేందుకు రెగ్యులర్ టవల్ బదులు మైక్రోఫైబర్ ర్యాపర్స్‌ను వినియోగిస్తే మేలు.

◆. తలస్నానం చేసిన వెంటనే జుట్టును దువ్వకూడదు. అలా చేస్తే వెంట్రుకలు తెగిపోవడం, ఎక్కువ జుట్టు రాలిపోవడం. వంటి సమస్యలొస్తాయి. జుట్టు దువ్వకోవడానికి కూడా మెత్తటి బ్రిజిల్స్ ఉండే దువ్వెనను ఉపయోగించడం ఉత్తమం.

◆ చల్లటి ప్రదేశాలకూ వెళ్లినప్పుడు ఉన్నితో



తయారుచేస్తే టోపీలతో జుట్టును కవర్ చేయడం ఉత్తమం లేకపోతే చల్లటి గాలులు కురులకు నష్టం కలిగిస్తాయి.

◆. కేశ సౌందర్య సమస్యలన్నింటినీ దూరం చేసుకుని ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసువాలంటే మసాజ్ మించిన సాధనం లేదా కాబట్టి కనీసం వారానికోసారైనా హెయిర్ మసాజ్ చేసుకోవాలి. మసాజ్‌నుమించిన సాధనం లేక ఏమీ లేదు. □

# తనయుని విజయం వెనుక తల్లి !

**క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లనూ ఆడగల క్రికెటర్! ప్రపంచంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. యార్కర్, బౌన్సర్, ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్.. అంటూ ఈ భారత ఫాస్ట్ బౌలర్ తన అమ్ములపొదిలోని అస్త్రాలతో.. ప్రత్యర్థికి చెమటలు పట్టించేస్తాడు. తాజాగా తన సూపర్ బౌలింగ్‌తో టీ20 2024 ప్రపంచకప్ పోటీల్లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు.. జస్‌ప్రీత్ బుమ్రా. అయితే, క్రికెటర్‌గా అతను రాణించడం వెనక.. తల్లి దల్జీత్‌కౌర్ పాత్ర ఎంతో!**

పిల్లలు పసివాళ్లుగా ఉన్నప్పుడే భర్త జస్వీర్ సింగ్‌ని కోల్పోయారు దల్జీత్ కౌర్. అహ్మదాబాద్‌లో స్థిరపడిన పంజాబీ సిక్కు కుటుంబం వారిది. భర్తను పోగొట్టుకుని పుట్టెడు బాధలో ఉన్న కోడలిని చేరదీయాల్సిన బుమ్రా తాత సంతోక్ సింగ్ ఊరొదిలి వెళ్లిపోయాడు. దాంతో వారి జీవితం తలకిందులైంది. దల్జీత్ ఆ షాక్ నుంచి చాన్నాళ్లు కోలుకోలేకపోయారు. ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలకు మూడుపూటలా భోజనమూ పెట్టలేని పరిస్థితి. అది గమనించిన దల్జీత్ స్నేహితురాలు దీపల్ నెలరోజులపాటు.. బుమ్రా, వాళ్లక్క జుహికా సంరక్షణ బాధ్యతని తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అప్పటివరకూ గృహిణిగా ఉన్న దల్జీత్ గడపదాటి బయటకు రాక తప్పలేదు. కుటుంబ పోషణ కోసం టీచర్‌గా మారారు. కొన్నేళ్లలోనే ప్రిన్సిపల్ హోదానీ అందుకున్నారు. దీంతోపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ.. రోజుకు 16 నుంచి 19 గంటలు కష్టపడేవారు. పిల్లలకి ఏ లోటూ రాకుండా చేసుకుంటూ వాళ్లకి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించారు.

**ఆ శబ్దం విసుగు తెప్పించడంతో...** తల్లి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న స్కూల్లోనే బుమ్రా ప్రాథమిక విద్య సాగింది. జస్‌ప్రీత్‌కి చదువు మీద పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. క్రికెటర్ కావాలని కలలు కనేవాడు. దల్జీత్ కూడా కొడుకు ఇంజినీరో, డాక్టరో అవ్వాలని ఒత్తిడి తేలేదు. నీ మనసు మాట విను.. కానీ, ఆంగ్ల భాషపై పట్టు సాధించమని మాత్రం చెప్పారట. రెండుమూడు భాషల్లో నైపుణ్యం ఉంటే ఏ వృత్తిలోనైనా ఎదగొచ్చనేది ఆమె నమ్మకం. టివిలో ఫాస్ట్ బౌలింగ్ చూసి రబ్బరు బంతిని గోడకు కొట్టి బౌలింగ్ సాధన చేసేవాడు బుమ్రా. అయితే,రోజూ ఆ శబ్దం దల్జీత్‌కి విసుగు తెప్పించేదట. దాంతో ఓ రోజు తక్కువ సౌండ్ వచ్చేలా ఆడుకోగలిగితేనే ఇంట్లో ఆడమని బుమ్రాకు చెప్పారట. అలా అమ్మ కోపానికి గురవ్వకుండా ఉండేందుకు కనిపెట్టిన టెక్నిక్కే.. అతడి కెరియర్‌ని మలుపు తిప్పింది. బంతిని ఫ్లోరింగ్, గోడ కలిసే చోట వేసి శబ్దాన్ని నియంత్రిస్తూ నేర్చుకున్న తొలిపాఠంతోనే షార్ప్‌గా యార్కర్లు వేయగలుగుతున్నానంటాడు బుమ్రా.

**అప్పుడు ఎంతగానో బతిమాలాడు...** మొదట్లో క్రికెట్‌లో రాణించగలడో లేదో అని భయపడ్డ. గుజరాత్ అండ్ 16లో ప్రతిభ చూపించినా.. అండర్ 19కి ఎంపిక కాకపోవడం బాధ కలిగించింది. దాంతో ఇక క్రికెట్ వదిలేయమన్నా. తిరిగి చదువుపై దృష్టిపెట్టి ఉద్యోగం సంపాదించమని కోరా. నా మాట కాదనలేకపోయాడు. కొన్నాళ్లు అలానే చేశాడు. కానీ, వాడి మనసు మాత్రం క్రికెట్‌మీదే ఉండేది. అందుకే, తిరిగి నన్ను ఒప్పించాలని పదే పదే ప్రయత్నించేవాడు. నేనూ ఇక వాడి ఆసక్తి చూసి సరేనన్నా. అది మొదలు వాడి దశ తిరిగింది. ముంబై ఇండియన్స్ ఐపిఎల్ జట్టులో సభ్యుడిగా తరవాత మరెన్నో దేశీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో ఫాస్ట్ బౌలర్‌గా తన ప్రతిభ చూపించాడు. అయితే, నన్నో విషయం ఇప్పటికీ బాధపెడుతుంది. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆరంభంలో బూమ్రాకు ఓ నాణ్యమైన క్రికెట్ కిట్‌ని కూడా కొనలేకపోయా. నన్ను అర్థం చేసుకుని ఉన్న ఒక జత షూ, టీషర్టులనే ఉతుక్కుని ప్రాక్టీస్ చేసేవాడు. చిన్నప్పటి నుంచీ నా





కొడుకు సిగ్గరి. ఏ విషయమైనా నాతో చెప్పనిదే, నా అనుమతి లేనిదే ముందుకెళ్లేవాడు కాదు అంటే తన బిడ్డ గురించి చెప్పి మురిసిపోతారు దల్జీత్. తాజాగా బుమ్రా ఐసిసి టి 20 ప్రపంచకప్ పోటీల్లో ఆటను మలుపు తిప్పడమే కాదు.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్నాడు. అమ్మ లేకపోతే క్రికెటర్‌గా నాకు కెరియర్ లేదంటాడు బుమ్రా. ' క్లిష్ట సమయాల్లో స్థితప్రజ్ఞత, సమయ పాలన పాటించడం ఎలానో తల్లి నుంచే నేర్చుకున్నానీ, అమ్మే తన స్ఫూర్తి అని అంటారు. 'నేనీ స్థితిలో ఉండటానికి నా తల్లి చేసిన త్యాగాలెన్నో. తనకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. జీవితాంతం ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవడం తప్ప..! మ్యాచ్‌కి ముందు వీలైతే అమ్మను కలుసుకోవడం, లేదంటే ఫోన్లో మాట్లాడడం. సెంటిమెంట్ అని చెబుతాడు ఈ టీమిండియా పేసర్. 2021లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ సంజనా గణేశన్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ జంటకు ఒక అబ్బాయి. □

# ఇండక్షన్ స్టౌ వాడేటప్పుడు..

**ఇండక్షన్ స్టౌ.. మామూలు స్టౌతో పోలిస్తే దీని వాడకంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఒక్కోసారి కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశముంటుంది. ఈ క్రమంలో ఇండక్షన్ స్టౌ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఓసారి చూద్దాం..**



✦ ఇండక్షన్ స్టౌ వాడుతున్నప్పుడు సాధ్యమైనంత వరకు దానికి సరిపోయే పాత్రలనే ఎంచుకోవాలి.

✦. కొందరు ఇండక్షన్ స్టౌని సైతం గ్యాస్ స్టౌ పక్కనే పెడుతుంటారు. దీనివల్ల సాధారణ సమయాల్లో ఎలాంటి నష్టం కలగదు. కానీ ఎప్పుడైనా పొరపాటున గ్యాస్ లీకైతే మాత్రం ఇబ్బందులను ఎదుర్కొవాల్సి ఉంటుంది. అందుకు కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై వేర్వేరు చోట్ల అమర్చుకోవడం తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.



✦ ఇండక్షన్ స్టౌ రేడియోలు, టివిలు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలి. ఎందుకంటే అయస్కాంత క్షేత్ర ప్రభావం వల్ల అవి పాడైపోయే అవకాశాలున్నాయి.

✦ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్‌టెన్షన్ ప్లగ్ బాక్సులకు ఇండక్షన్ స్టౌ ప్లగ్‌ని అనుసందానించకూడదు.

✦. ఇండక్షన్ స్టౌ శుభ్రం చేసే క్రమంలో నీటిని ఉపయోగించకుండా మెత్తని వస్త్రంతో మాత్రమే తుడవాలి.

✦ ఇండక్షన్ స్టౌకి ఉన్న రంధ్రాల్లో దుమ్ము, ధూళి చేరకుండా చేసుకోవాలి.

✦ అలాగే స్టౌ దగ్గర్లో ఎలాంటి లోహ సామగ్రిని ఉంచకూడదు.

✦ ఇండక్షన్ స్టౌ విద్యుత్‌తో పనిచేస్తుంది. కాబట్టి వీలైనంత వరకుదీనిని చెక్క టేబుల్‌పై పెట్టడం మంచిది. అంతే కాకుండా సెరామిక్ టైల్స్, సిమెంట్ ఫోర్ పైన కూడా పెట్టుకోవచ్చు. అయితే ఈ స్టౌ మెటల్ టేబుల్ పైన మాత్రం పెట్ట కూడదు. దీనివల్ల షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. □

# లవంగంతో ఆరోగ్యం ..

లవంగాలు ఆహారంలో భాగం చేసుకుంటే క్యాన్సర్, మదుమేహం, పంటినొప్పి వంటి సమస్యలు సయం అవుతాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ వెల్లడించింది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండి ఫ్రీరాడికల్స్‌తో పోరాడి బరువుని తగ్గిస్తాయి.



- లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఎలాజిక్ ఆమ్లాలు క్యాన్సర్ కణాలను వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- కడుపులో అల్సర్‌తో బాధపడే వారికి లవంగాలు ఉపశమనం కలిగిస్తాయి. వీటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, అల్సర్ వల్ల వచ్చే మంటను తగిస్తాయి.
- . బరువు తగ్గించడంలో లవంగాలు కీలకపాత్ర పోషిస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ ఎ, సి, ఇ,కె విటమిన్లూ, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉండి, కొవ్వులను వేగంగా కరిగించి బరువుని నియంత్రణలో ఉంచుతాయి. □

# చిన్నారులకు పోషకాహారం..

**ఏడాది నిండుతున్న బుజ్జాయిలకు ఆహారాన్ని అందించడమనేది ప్రతి తల్లికీ ఒక సవాలే. పోషకాలతో చిన్నారుల పొట్టనెలా నింపాలని సతమతమయ్యే తల్లులకు నిపుణులు కొన్ని సూచనలిస్తున్నారు. బుజ్జాయిని ఫుడీగా ఎలా మార్చొచ్చనేదీ వివరిస్తున్నారు.**



ఆహారంలో ఏదో ఒకటి కాకుండా ఆరోగ్యానిచ్చేవాటిని పిల్లలతో ఎలాగైనా తినిపించాలనే ప్రయత్నంలో చిన్నారులు అయిష్టపడుతున్నా కూడా తినిపిస్తారు కానీ ఈ పద్ధతి సరైనది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల భోజనంపై పుర్తిగా ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మరికొందరైతే ఆహారాన్ని మెత్తగా చేసి పిల్లలకు బలవంతంగా అందిస్తారు. ఈ విధానం కూడా తప్పే అంటున్నారు. ఇలా చేస్తే నమలడమనే ప్రక్రియ పిల్లలకు పరిచయం కాదు. మింగేస్తుంటారు కొత్తగా దంతాలొస్తున్న ఆ వయసులో చిన్నారులు వాటిని ఉపయోగించక పోవడంన ఆహారంతో లాలా జలం కలవక జీర్ణసమస్య ఎదురవుతుంది. ఇలా మెత్తగా చేసిచ్చే ఆహారంలో పీచు, పోషకాలు అందక, మెరుగైన జీర్ణశక్తిని కోల్పోతారు.

**సహనంతో తినిపించాలి..** పోషకాహారంవైపు చిన్నారులను అడగు వేయించడంలో కాస్తంత సహనాన్ని పాటించాలి. అలాకాకుండా ఆసక్తిగా తింటున్నారని అదే రకమైన ఆహారాన్ని ప్రతి రోజూ అందిస్తే పిల్లలు దానివైపు కన్నెత్తికూడా చూడరు. అప్పుడు మరొక కొత్తరకాన్ని తినిపించడానికి ప్రయత్నించినా అయిష్టత ప్రదర్శిస్తారు. ఈ దశనే వైద్యులు 'నియో ఫోబియో' అంటున్నారు. కొత్త ఆహారాలపై ఉండే ఈ భయాన్ని దాటించడానికి పెద్దవాళ్లు ప్రయత్నింస్తూనే ఉండాలి. సలాడ్స్ చేసేటప్పుడు వారినీ భాగస్వాములను చేయాలి. పండ్లతో రకరకాల ఫుడ్ ఆర్ట్ నేర్పించాలి. చిన్న మొత్తంలో అందించాలి. ఇవన్నీ వాళ్లలో ఆహారంపై ఆసక్తిని పెంచుతాయి.

**రంగులమయంగా కనిపించాలి..** ఆహారంపై ఆసక్తిని పెంచాలంటే వాళ్లెదుట ఉంచే బౌల్ లేదా ప్లేటు ఆకర్షణీయంగా ఉండాలి. భోజనం ప్లేటులో స్ట్రాబెర్రీలు, ఉడికించిన క్యారెట్ వంటివి వాళ్లకు కలర్‌ఫుల్‌గా కనిపిస్తాయి. ప్లేటుతోపాటు చుట్టూ వాతావరణం కూడా ప్రోత్సహించేలా ఉండాలి. కుటుంబసమేతంగా భోజనం చేయాలి. పిల్లలు వాళ్ల తల్లిదండ్రులను ఎక్కువగా అనుకరిస్తుంటారు. అందుకే పెద్దవాళ్లు పోషకాలున్న ఆహారానికి ప్రాధాన్యతనిస్తూ, వాటిని ఆస్వాదిస్తూ తీసుకోవాలి. వాటి రుచిని మాటల్లో చెబుతుండాలి. ఇప్పుడు చిన్నారులను తప్పక ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే ఫుడీగా మారుస్తాయి. □

# ఉద్యోగం మారాల్సిందేనా?

**నచ్చిని చోట, ఉన్నతి లేని చోట పనిచేయడం కంటే ప్రత్యామ్నాయం వెతుక్కోని కెరీర్‌లో అభివృద్ధిని సాధించడం ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా మంచిదంటున్నారు. మరి, ఇంతకీ పని వాతావరణాన్ని నెగటివ్‌గా ప్రభావితం చేసే కొన్ని అంశాలేంటో తెలుసుకుందాం..**

**మిమ్మల్ని దూరం పెడుతున్నారా? ....** ఒక బృందం ప్రాజెక్ట్ మీద పని చేస్తోందంటే దానికి సంబంధించిన ప్రతి విషయం, ప్రతి అప్‌డేట్ ఆ గ్రూప్‌లో ఉన్న అందరికీ తెలిస్తేనే కలిసికట్టుగా ముందుకెళ్లగలం.. అనుకున్న సమయానికి చక్కటి అవుట్‌పుట్‌ని కంపెనీకి సమర్పించవచ్చు. అయితే బాగా పనిచేసే వాళ్లపై ఇతర కొలీగ్స్‌కి ఉండే అసూయ, సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ లోపం, గ్రూపిజం.. వంటి అంశాలు పని వాతావరణాన్ని దెబ్బతీస్తుంటాయి. ఇలాంటి చోట మీరు పని చేస్తున్నా, చక్కటి నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నా మిమ్మల్ని వేరు చేసి చూడడం, పనికి సంబంధించి మీకు ఎలాంటి అప్‌డేట్ చెప్పకపోవడం..వంటి అంశాలు మీ వ్యక్తిగత పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది క్రమంగా మీ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అంటే



అంతిమంగా మీ కెరీర్ ఉన్నతికి గండి పడ్డటే! కాబట్టి ఇలాంటి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు మీ వెనక జరిగే గ్రూపిజం, ఆఫీస్ రాజకీయాల గురించి మీ తీరు గురించి ముందుగా పై అధికారులకు తెలియజెప్పే ప్రయత్నం చేయండి. అయిన లాభం లేదనుకుంటే అందులోనే వేరే విభాగానికి మారడం లేదంటే వేరే ఉద్యోగం వెతుకోనకవడం వల్ల కెరీర్ ముందుకెళ్లచ్చు.

**ఎంత చేసినా బూడిదలో పోసిన పన్నీరే!.........** వచ్చిన ఉద్యోగం వచ్చింది. ఇక నా పనితనమేంటో చూపిస్తా.. అంటూఎంతో ఉత్సాహంగా తాము కోరుకున్న జాబ్‌లో జాయినవుతుంటారు చాలామంది. అయితే అక్కడికెళ్లి కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేస్తే గానీ తెలియదు ఆ కంపెనీ పని వాతావరణం గురించి! ఈ క్రమంలో ఎంత పని చేసినా సరైన ప్రోత్సాహకాలు లేకపోవడం, కొన్ని కంపెనీల్లోనైతే పనిచేసే వారికంటే చేయని వారికే అధిక ప్రాధాన్యమిస్తూ వారికే పై అధికారుల నుంచి ప్రోత్సాహం లభించడం..వంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇలాంటి వాతావరణం ప్రత్యక్షంగా మనం చేసే పనిపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంటుంది. 'ఛ..ఛ.. ఎంత పని చేసినా బూడిదలో పోసిన పన్నీరే! అన్న భావన కలిగేలా చేస్తుంది. నిజానికి ఆ ఫీలింగ్ వచ్చిందంటే అలాంటి చోట పని చేయలేమని అర్థం. అందుకే అక్కడే రోజులు గడిపేయడం కాకుండా సత్వరమే వేరే ఉద్యోగంలోకి మారిపోవమే మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆ సమయాన్ని వేరే కంపెనీలో కరీర్‌లో ఉన్నతి సాధించడానికి వినియోగించుకోవచ్చు.

**పనిభారమంతా మీదేనా ?...** చేసే ఉద్యోగమేదైనా సరే.. మనకు అప్పగించిన పనికే పరిమితం కాకుండా.. ఫలానా పనిని నేను చేయగలను అన్న ఆత్మవిశ్వాసంతో, యాక్టివ్‌గా ఆ పనిని స్వీకరించాలి. ఈ క్రమంలో మీలోని సృజనాత్మకతను చాటుకుంటే మరి మంచిది అయితే ఈ చురుకుదనం ఒక్కోసారి మన తలపై భారంగా మారే అవకాశాలూ లేకపోలేదు. ఎలాగూ ఈ అమ్మాయి యాక్టివ్‌గా పనిచేస్తుంది కదా అని కొంతమంది అధికారులు సహోద్యోగుల పనిని కూడా వారి నెత్తినేస్తుంటారు. దీనివల్ల మోయలేని భారం మీపై పడడంతో పాటు అంతిమంగా ఇది మీపై ఒత్తిడిని తీసుకొస్తుంది. తద్వారా మీరు చేసే పనిలో నాణ్యత లోపిస్తుంది. అందుకే ఇలా పని విషయంలో మీ తలకు మించిన భారం అనిపిస్తే 'నో' చెప్పడానికి ఎనకాడకూడదని చెబుతున్నారు నిపుణులు. కొలీగ్ రానప్పుడు అత్యవసరంగా చేయాల్సిన పనో, ఏదైనా అరుదైన సందర్భాల్లో అదనపు పనిని తీసుకోవడంలో తప్పులేదు. అంతేకానీ.. అదే నిత్యకృత్యం అయితే నిర్మొహమాటంగా నేనే చేయనని చెప్పడం..ఎంత చెప్పినా వినకుండా మీపై ఒత్తిడి తెస్తే మాత్రం ఆ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. సహోద్యోగులపై చేసే చెడు ప్రచారాలు, పనిచేసే చోట లైంగిక వేధింపులు సెలవు తీసుకున్నా పనిచేయాల్సి రావడం, పై అధికారుల ప్రోత్సాహం కరువవడం.. వంటివి కూడా అటు పని వాతావరణాన్ని, ఇటు ఉద్యోగుల కెరీర్ ఉన్నతిని దెబ్బతీస్తాయి. అందుకే ఇలాంటి విషపూరిత వాతావరణానికి టాటా చెప్పి.. కొంచెం లేటైనా సరే సౌకర్యవంతంగా, అభివృద్ధి ఉన్న చోటికి రెక్కలు కట్టుకొని వాలిపోవడమే అన్ని విధాలా శ్రేయస్కరమని చెబుతున్నారు నిపుణులు. □

# హనుమ సద్గుణాలు..



**హనుమ మాతృభక్తి పరాయణుడు** మనం ఆ సుగుణాన్ని అలవరచుకుంటే వృద్ధాశ్రమాలే ఉండవు. పావని ప్రభుభక్తిపరుడు. ప్రభువంటే రాజు, యజమాని. హనుమకి ప్రభువు సుగ్రీవుడు. సుగ్రీవాజ్ఞకు తిరుగులేదు. సీతజాడ కనిపెట్టమని ఆదేశించగా.. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి, సీతమ్మ జాడ కనిపెట్టాడు. అటు రామకార్యాన్ని, ఇటు రాజాజ్ఞను నెరవేర్చాడు. ఆ కార్యదీక్షను, ధైర్యసాహసాలను అలవరచుకోవాలి. ఆంజనేయస్వామి-స్వామిభక్తి ప్రపూర్ణుడు. స్వామి అంటే ఎవరు? సాక్షాత్తు శ్రీరాముడు. తన వినయం, విధేయత, భక్తి, సేవలతో స్వామిని అలరించాడు.

ఆంజనేయుడిపట్ల అంత నమ్మకం ఉన్నందునే తన అంగులీయకాన్ని ఇచ్చి పంపాడు రాముడు. అతడే కార్యసాధకుడన్న మహావిశ్వాసం రాముడిది. అడుగడుగునా ఎదురైన ఆటంకాలనిననటినీ అధిగమించాడు. సీతా మహాసాధ్విని కలిసి, ఆనవాలును చూపాడు. ఆ తల్లిని ఓదార్చాడు. తిరిగి రాముని చేరుకుని, ధైర్యం చెప్పి, రావణ సంహారంలో ఎన్నో విధాల సహకరించాడు. సీతారాములను కలిపాడు. అంతేనా! వారిని తన హృదయంలో స్థిరపరచుకున్న భక్తాగ్రేసరుడు అంజనీపుత్రుడు. పరోపకారానికి, లోకశ్రేయస్సుకి మరో రూపం ఆంజనేయుడు. లక్ష్మణుని బతికించడానికి ఏకంగా సంజీవని పర్వతాన్నే పెకలించుకుని వచ్చాడు. దుష్టసంహారం, చేసి, జగత్తుకు ఎనలేని మేలు చేకూర్చాడు. నిత్యం రామనామ స్మరణతో భూలోకాన్నే పునీతం చేశాడు. రామభక్త హనుమంతుని ఆరాధనతో ఇన్ని సద్గుణాలు అలవడతాయి. రామ మందిరం లేని ఊరుండదు,హనుమ లేని రామ మందిరం ఉండదు. రాముడెక్కడ ఉంటే, ఆంజనేయుడు అక్కడే ఉంటాడు మరి. అంతేకాదు, ఆంజనేయుడికి ప్రత్యేక ఆలయాలు కూడా వేలాదిగా ఉన్నాయి. పంచముఖ ఆంజనేయుడు, ప్రసన్నాం జనేయుడు, భక్తాంజనేయుడు, అభయాంజనేయుడు, బడా హనుమాన్, వీరాంజనేయుడు, శయనాంజ నేయుడు ఇలా అనేక నామాలు, రూపాలతో మందిరాలున్నాయి. □

ఆధ్యాత్మికం

# సైంధవలవణం మంచిది..



**ఉప్పు వీలైనంత తగ్గంచమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్ద పెద్ద చెఫ్‌లు ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయోగించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏమేం లాభాలున్నాయో చూద్దాం.**

పింక్‌సాల్ట్‌లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం,మెగ్నీసియం, మాంగనీస్, కాపర్, జింక్‌లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మెకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇదిముందుంటుంది. కడుపునొప్పి,మలబద్ధకం, గుండెమంట, కడుపుబ్బరం లాంటి ఇబ్బందులను నివారిస్తుంది. □

# ఈ నెల 12న 'భారతీయుడు2' రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీభాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి.



ఇక ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఇటీవల ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్ మాట్లాడుతూ..'నేను చెప్పాల్సిన మాటలన్నీ నా వాయిస్‌లో బ్రహ్మానందం చెప్పేశారు. 52 ఏళ్లక్రితం టెక్నీషియన్‌గా నా ప్రయాణం మొదలైంది. ఇన్నేళ్లుగా నాకు తోడుగా ఉన్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. మూడుతరాలు నన్ను ప్రేమిస్తూ, ప్రోత్సహిస్తూ ఇక్కడివరకు తీసుకొచ్చారు. భారతీయుడు రిలీజ్ అయినప్పుడు ఈ స్వీకెల్ గురించి ఆలోచించలేదు. భారతీయుడు భారీ హిట్ అయింది. 28ఏళ్ల తర్వాత మళ్లీ అదే దర్శకుడు, అదే పాత్ర నాకు రావడం అదృష్టం. ఇన్నేళ్లు నన్ను స్టార్‌గా నిలబెట్టారు. ఈ రుణాన్ని ఈ జన్మలో తీర్చుకోలేను. ప్రతిభను పట్టుకొచ్చి అందరికీ పరిచయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఈ మూవీసెట్‌లో కమల్‌హాసన్ ఎక్కడా కనిపించలేదని అన్నారు. జులై 12 కోసం నేను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నాను' అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ 'భారతీయుడు అయిన తరువాత చాలా సినిమాలు తీశాం. లంచం తీసుకునే వార్తలు చూస్తూనే ఉంటున్నాను. ఆ వాస్తవాలు చూసినప్పుడల్లా నాకు సేనాపతి గుర్తుకు వస్తుంటాడు. కానీ స్టోరీ సెట్ అవ్వలేదు.నేను అనుకున్నది అనుకున్నట్లుగా తీసేలా సహకారం అందించిన లైకా సుభాస్కరణ్, రెడ్ జెయింట్‌లకు థాంక్స్. జులై 12న మా చిత్రం రాబోతోంది. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ '20 యేళ్ల క్రితం బాయ్స్ సినిమా ఆడియో లాంచ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాను. ప్రతీ యూత్‌కి బాయ్స్ సినిమా ఎక్కుతుందని నన్ను హీరోగా పెట్టి శంకర్‌గారు సినిమా తీశారు. మళ్లీ 20ఏళ్ల తర్వాత ప్రతీ భారతీయుడికి ఈ భారతీయుడు2 ఎక్కుతుందని నన్ను మళ్లీ హీరోగా తీసుకొచ్చారు అన్నారు. హీరోయిన్ రకుల్‌ప్రీత్ మాట్లాడుతూ 'శంకర్ గారు, కమల్‌హాసన్ గారి సినిమాలో నటించడం గర్వంగా ఉంది. సిద్ధార్థ్ అద్భుతమైన నటుడు. ఆయనతో మళ్లీ నటించాలని కోరుకుంటున్నాను అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'కమల్‌హాసన్ సర్, శంకర్ కాంబోలోలో వచ్చిన ఈ భారతీయుడు2లో నటించడం ఆనందంగా ఉంది. నేనుచదువుకునే రోజులనుంచీ కమల్‌హాసన్ శరీరంలోని ప్రతీఅణువణువు నటిస్తుందన్నారు.

# 'కలి' టీజర్ విడుదల

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో 'రుద్ర క్రియేషన్స్' సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. కలి మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ నాగ్ అశ్విన్. కలి మూవీ టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను డైరెక్టర్ శివశేషు తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నట్లు టీజర్‌తో తెలుస్తోందని ఆయన అన్నారు. కలి మూవీ టీమ్‌కు నాగ్ అశ్విన్ బెస్ట్ విషెస్ అందచేశారు. చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, కలి మూవీ టీజర్‌ను డైరెక్టర్ నాగ్ అశ్విన్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. కలి పాత్ర నేపథ్యంలో సాగే ఇంట్రెస్టింగ్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే కలి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు. ఈ చిత్ర నిర్మాత లీలా గౌతం వర్మ మాట్లాడుతూ, నాగ్ అశ్విన్ గారు ఎంతో బిజీగా ఉన్నా మాకు టైమ్ ఇచ్చి కలి మూవీ టీజర్‌ను లాంచ్ చేసినందుకు ఆయనకు థాంక్స్ అన్నారు. కలి మూవీ టీజర్ రిలీజ్ కార్యక్రమంలో క్రియేటివ్ ప్రొడ్యూసర్స్ రాధాకృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. కలి మూవీ టీజర్ ఎలా ఉందో చూస్తే స్వార్థం నిండిన ఈ లోకంలో బతకలేక ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమవుతాడు శివరామ్. ఉరి వేసుకునే సమయానికి అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. శివరామ్ జీవితంలో జరిగిన విషయాలన్నీ ఆ వ్యక్తి చెబుతుంటాడు. తన జీవితంలో జరిగిన ఘటనలు ఆ అపరిచితుడికి ఎలా తెలిశాయని ఆశ్చర్యపోతాడు శివరామ్. పెళ్లి చేసుకుని సంతోషంగా భార్యతో ఉన్న శివరామ్ ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు? అతని ఇంటికి వచ్చిన అపరిచితుడు ఎవరు? అతనికి శివరామ్ జీవితంలో విషయాలన్నీ ఎలా తెలిశాయి? కళ్ల ముందే శివరామ్ ఉంటే అతని పోలిక ఉన్న డెడ్ బాడీ ఎలా వచ్చింది? ఇలాంటి ఆసక్తికర అంశాలతో కలి టీజర్ క్యూరియాసిటీ క్రియేట్‌చేస్తోంది. నటీనటులు: ప్రిన్స్, నరేష్‌అగస్త్య, నేహా కృష్ణన్, గౌతం రాజు, గుండు సుదర్శన్, కేదార్ శంకర్, మని చందన, మధుమణి తది తరులు. సంగీతం: జీవన్ బాబు, ఎడిటర్: విజయ్ కట్స్, సినిమాటోగ్రఫీ- నిషాంత్ కటారి, రమణ జాగర్లమూడి, పాటలు: సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రాధాకృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఫణీంద్ర, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా, సమర్పణ: కె.రాఘవేంద్ర రెడ్డి, నిర్మాత: లీలా గౌతమ్ వర్మ, రచన, దర్శకత్వం: శివ శేషు.



# 'ఆయ్' నుంచి 'అమ్మలాలో రామ్ భజన..' సాంగ్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈచిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్‌యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాను మంచి అంచనాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి 'అమ్మలాలో రామ్ భజన..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. శ్రీనివాసుడు, పద్మావతి అమ్మవారి మధ్య ప్రేమను తెలియచేసేలా సాగుతోన్న ఈ పాటను మన బుర్రకథ పంథాలో చిత్రీకరించడం వైవిధ్యంగా అనిపిస్తోంది. మన గొప్ప సంప్రదాయం, సంస్కృతికి హృదయ పూర్వక నివాళిగా నిలుస్తుంది. అది పాటలో స్పష్టంగా చిత్రీకరించబడింది. అజయ్ అరసాడ సంగీతం అందించిన 'అమ్మ లాలో రామ్ భజన..' పాటను దర్శకుడు అంజి కె.మణిపుత్ర చాలాచక్కగా రాశారు. పెంచల్ దాస్ పాటను పాడిన తీరు చాలా సహజసిద్ధంగా ఉంది. ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్) నుంచి రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఆయ్ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌తో నార్నే నితిన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటారు.



# 'బడ్డీ' నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ'

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహా జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. జులై 26న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను హిప్ హాప్ తమిళ కంపోజ్ చేసి ఐరా ఉడుపితో కలిసి పాడారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించారు. 'చూసాలే ఊసాలే నాలో నీ కలనే..దాచాలే దాచాలే నాలో ఆ కలనే..' అంటూ హార్ట్ టచ్చింగ్‌గా ఈ పాట సాగుతూ ఆకట్టుకుంది. నటీనటులు-అల్లు శిరీష్, గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్‌సింగ్, ముఖేష్ కుమార్, అలా తదితరులు నటిస్తున్నారు. టెక్నికల్ టీమ్: ఎడిటర్-రూబెన్, సినిమాటోగ్రఫీ-కృష్ణన్ వసంత్, ఆర్ట్ డైరెక్టర్- ఆర్ సెంథిల్, మ్యూజిక్-హిప్‌హాప్ తమిళ, బ్యానర్- స్టూడియో గ్రీన్ ఫిలింస్, పీఆర్‌ఓ- జీఎస్‌కే మీడియా (సరేష్-శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్- నేహా జ్ఞానవేల్‌రాజా, ప్రొడ్యూసర్- కేఈ జ్ఞానవేల్ రాజా, అధన్ జ్ఞానవేల్‌రాజా, రచన, దర్శకత్వం-శామ్ ఆంటోనీ.



# 'బచ్చలమల్లి' డబ్బింగ్ షురూ

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చలమల్లి'లో ఇంటెన్స్‌లో కనిపించబోతున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్‌దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన హీరో నరేష్ మాస్-అప్పీలింగ్ బర్త్‌డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'బచ్చలమల్లి' మూవీని ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ ఇటీవలే ఎనౌన్స్ చేశారు. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్‌ని ప్రారంభించారు. ఈ మూవీస్‌లో నరేష్ ఇంతకుముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్‌ని మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు నరేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, ప్రవీణ్, వైవాహర్ష తదితరులు ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. 'సీతారామం' చిత్రానికి మ్యూజిక్ ఇచ్చిన విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, మానాడు, రంగం, మట్టి, కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం.నాథన్ డీవోపీగా చేస్తున్నారు. చోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. నటినటులు: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరితే, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, మాటలు, దర్శకత్వం- సుబ్బు మంగదేవి, నిర్మాతలు- రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్, స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు, ఎడిషన్ స్క్రీన్‌ప్లే:విశ్వనేత్ర, సంగీతం-విశాల్ చంద్రశేఖర్, డివోపీ-రిచర్డ్ ఎం నాథన్, ఎడిటింగ్-ఛోటా కె.ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్- బ్రహ్మ కడలి, పీఆర్వో-వంశీ, శేఖర్, మార్కెటింగ్ -ఫస్ట్‌షో.





కళ్యాణి ప్రియదర్శన్ న్యూ లుక్

# 'సరిపోదా శనివారం' ఫస్ట్ లుక్

పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్ 'సరిపోదా శనివారం'లో నేచురల్ స్టార్ నాని సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్యాంగ్ లీడర్ తర్వాత నానితో ఆమెకిది రెండో సినిమా. మేకర్స్ ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రియాంక మోహన్ చారులత అనే ఇన్నోసెంట్ పోలీసుగా కనిపించింది. అందమైన చిరునవ్వు ఆకట్టుకుంది. ఖాకీ దుస్తులు ధరించి, భుజంపై బ్యాగ్‌తో నడుస్తూ కనిపించింది. సినిమాలో ప్రియాంక పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, టాక్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. మురళి జి డివొపి కాగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళనం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. నటీనటులు: నాని, ప్రియాంక అరుల్ మోషన్, ఎస్‌జె సూర్య, సాయి కుమార్, రచన, దర్శకత్వం: వివేక్ ఆత్రేయ, నిర్మాతలు: డివిడి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డివొపి: మురళి జి. ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పిఆర్వో: వంశీ-శేఖర్. మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్.




# 'డార్లింగ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో అశ్విన్ రామ్ దర్శకత్వం వహించిన యూనిక్ రోమ్-కామ్ 'డార్లింగ్' హిలేరియస్ టీజర్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత రెండు సూపర్ హిట్ పాటలు అలరించాయి. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. డిఫరెంట్ క్యారెక్టరైజేషన్‌నస ఉన్న ఓ యంగ్ కపుల్ స్టోరీ ఇది. హీరో చాలా అమాయకుడు, జీవితంలో అతని ఏకైక లక్ష్యం ఒక మంచి అమ్మాయిని పెళ్లి చేసుకుని పారిస్‌లో హనీమూన్‌కి తీసుకెళ్లడం. అయితే ఆనంది తన జీవితంలోకి భార్యగా ప్రవేశించడంతో అతని కలలు చెదిరి పోతాయి. అతని డ్రీమ్స్‌ని చెదరగొడుతూ, ప్రతిరోజూ తనకి చుక్కలు చూపిస్తూ, అతన్ని కొడుతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఈ నగరానికి ఏమైయింది టైమ్‌లో నన్ను స్టేజ్ పైకి ఇన్వైట్ చేసి అందరికీ సైకో వివేక్‌గా పరిచయం చేసింది దర్శి. కళామాతల్లికి దర్శి అంటే ఇష్టం అనుకుంటా. బలగం, మల్లేశం లాంటి సినిమాలు అందరికీ పడవు. రాసి పెట్టుండాలి అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, విశ్వక్ ఈ ఈవెంట్‌కి రావడం చాలా హ్యాపీగా ఉంది. ఎప్పుడూ నాతో ఉండే స్నేహితుడు తను. థాంక్ యూ డార్లింగ్. తను ట్రూలీ డార్లింగ్. మా టీం ఎంత గొప్ప వర్క్ చేశారో ఈ సినిమా ద్వారా మీకు తెలుస్తుంది. ఇలాంటి టీం స్నేహితులతో పని చేసినందుకు గర్వపడుతున్నాను. డైరెక్టర్ అశ్విన్ వలనే 'డార్లింగ్'గా మీ ముందు ఉన్నా. అందరూ అద్భుతంగా వర్క్ చేశారు. అందరికీ థాంక్స్ అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ థాంక్స్ విశ్వక్. ఈ నగరానికి ఏమైయింది నా ఫేవరెట్ మూవీ. డార్లింగ్ మూవీ నాకు చాలా స్పెషల్. యాక్సిడెంట్ నుంచి కోలుకున్న తర్వాత ఎలాంటి సినిమాచేయాలని ఆలోచిస్తున్నప్పుడు డార్లింగ్ కథ వచ్చింది. ఇందులో మా కెమిస్ట్రీ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో డిఫరెంట్‌దర్శిని చూస్తారు. డార్లింగ్‌ని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ, డార్లింగ్ మూడేళ్ల జర్నీ. దర్శి గారు, నిరంజన్ గారు, చైతన్య గారికి కథ నచ్చడంతో ప్రాజెక్ట్ మొదలైంది. ట్రైలర్‌లో చూసినట్లుగా డార్లింగ్ చాలా ఫన్ ఫిలిం. నభా, దర్శి ఈ సినిమా యాక్టింగ్ వర్క్ షాప్ చేశారు. టీం అందరికీ థాంక్ యూ. నిర్మాత చైతన్య మాట్లాడుతూ, డార్లింగ్‌లో ఎలాంటి కొత్త ఎలిమెంట్స్ చూపించామో థియేటర్స్‌కి వచ్చి ఆడియన్స్ చెప్పాలని కోరుకుంటున్నాం. ఇది చాలా మంచి ప్రొడక్ట్. కథని నమ్మి తీసిన సినిమా.



# 'ఆల్ఫా'గర్ల్స్‌గా ఆదిత్యచోప్రా

యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఫస్ట్ ఫీమేల్ లీడ్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆలియాభట్ అరుదైన ఘనత దక్కించుకున్నారు ఆదిత్య చోప్రా. సినీ ఇండస్ట్రీలో రెయిజింగ్ స్టార్, యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్ శార్వరి ఈ చిత్రంలో మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. వారిద్దరూ స్పై యూనివర్స్‌లో సూపర్ ఏజెంట్స్‌గా కనిపించనున్నారు. ఈ స్పెషల్ ప్రాజెక్టులో వాళ్లిద్దరినీ ఆల్ఫాగర్ల్స్‌గా పరిచయం చేయనున్నారు ఆదిత్య చోప్రా. యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థలో ఆలియా, శార్వరి నటిస్తున్న సినిమాకు 'ఆల్ఫా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఆల్ఫా అనే టైటిల్ మగవారు మాత్రమే కాదు, మహిళలూ అర్హులేఅని సమాజానికి గట్టిగా చాటి చెప్పాలనే ధ్యేయంతో ఈ టైటిల్‌ని ఖరారు చేశారు ఆదిత్య చోప్రా. టైటిల్ రివీల్ వీడియోలో ఆలియా చెప్పిన డైలాగ్‌కి అద్భుతమైన స్పందన వస్తోంది. 'గ్రీక్ ఆల్ఫబెట్‌లో మొదటి అక్షరం, మన ప్రోగ్రామ్ మోటో, అన్నిటికన్నా ముందు, అన్నిటికన్నా వేగం, అన్నిటికన్నా స్థైర్యం.. నిశితంగా గమనించండి.. ప్రతి నగరం ఒక అడవే. ప్రతి అడవినీ ఏలేది.. అల్ఫా! అంటూ ఆలియా చెప్పిన డైలాగ్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. ఫస్ట్ ఫీమేల్ లీడ్ సినిమా ఆల్ఫాను యాక్షన్ స్పెక్టకల్‌గా చేయాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నారు ఆదిత్య చోప్రా. ఆల్ఫా సినిమాను శివ్ రవైల్ తెరకెక్కిస్తున్నారు. గతంలో యష్‌రాజ్ ఫిల్మ్స్‌లో ది రైల్వేమెన్ సినిమాతో పేరు తెచ్చుకున్నారు శివ్ రవైల్. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ స్పై యూనివర్స్ ఐపీగా పేరుంది యష్‌రాజ్ ఫిల్మ్ ఆదిత్య చోప్రాకి. స్పై వెర్స్ చిత్రాలు ఏక్ థా టైగర్ టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్3 ఆయన తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ చిత్రాలే. ప్రస్తుతం ఆలియా - శార్వరి ఆల్ఫాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు ఆదిత్య చోప్రా.





ఇఎన్‌సి అడ్మిన్‌కు ఫోన్‌చేసి నీటిపారుదలలో బదలీలకు సన్నాహాలు చేప ట్టాలని ఆదేశిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## నీటిపారుదల శాఖ ఉద్యోగుల బదలీలకు సన్నాహాలు చేపట్టండి

### ఇఎన్‌సికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోన్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ ఉద్యోగులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధశాఖల జనరల్ బదలీ ప్రక్రియలోనే కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా బదలీ చేసేందుకు సన్నాహాలు చేపట్టాలని ఇఎన్‌సి అడ్మిన్‌కు ఫోన్ చేసి తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జలసౌధలో సాగునీటి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్షచేసి బయటకు వస్తుండగా ఒక్కసారిగా ఆ శాఖలో పనిచేసే సాంకేతికసిబ్బందితోపాటు మినిస్టిరియల్ స్టాఫ్ ఆయనకు అడ్డుపడి తమకు జనరల్ బదలీలో అవకాశం కల్పించాలని కోరారు. ఉత్తమ్‌కుమార్ తమ సిబ్బందికి ప్రస్తుత ఆర్డర్ వర్తించదని తెలుసుకొని ఆయన ఆశ్చర్యపోయారు. ఉద్యోగులు చాలామంది మారుమూల ప్రాంతాల్లో ఒకేచోట పనిచేస్తున్నారని వారిలో ఉద్యోగతృప్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్నామని కొంతమంది ఎఇఇలు కూడా తెలిపారని వీలైనంత తొందరలోనే డిపిసి వేసి పదోన్నతలుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ బండి శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎల్ నాగరాజు మంత్రితో మాట్లాడుతూ టిఎ బిల్లు, పెండింగ్‌లో ఉన్న డిఎలు మంజూరు చేయాలని పెరుగుతున్న ధరల కారణంగా జీవనవ్యయాలు పెరిగిపోతున్నాయని వారు తెలిపారు.

## సినీ పరిశ్రమలో దోపిడి

### ఆదుకోవాలని జూనియర్ ఆర్టిస్టుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమలో ఆర్థిక దోపిడీ ఒక మహమ్మారిలా వ్యాపించిందని సినీ ఆర్టిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలపై దృష్టి సారించాలని తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్టుల యూనియన్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చిత్ర పరిశ్రమలో ప్రధానంగా జూనియర్ ఆర్టిస్టులు అడుగడుగునా సమస్యలు, వంచనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సభ్యత్వం లేని వారిని షూటింగ్‌లకు పంపుతూ కొందరు ఏజెంట్లు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించింది. దీంతో అసలైన ఆర్టిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ఏజెంట్ల వ్యవహారంలో వేలాది మంది జూనియర్ ఆర్టిస్టులు పూట గడవని దుస్థితిలో కాలం గడుపుతున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకుని వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.

## మానవీయతకు చిహ్నాలు బోనాల పండుగ

### రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి



గురువు కరాటే కళ్యాణిని సత్కరిస్తున్న కోలేటి దామోదర్‌గుప్తా, దైవజ్ఞశర్మ, లలితారావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 8, ప్రభాతవార్త :** తెలంగాణలో బోనాలు, బతుకమ్మ సామాజిక దృక్పథంలో మానవీతను కూడుకున్నవని, తరతరాలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారని రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మికతలకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అద్భుత ప్రదర్శినలిచ్చిన కళాకారులను అభినందించారు. మన తల్లి అమ్మవారికి ప్రతీక.. ఆమెను ప్రేమాభిమానాలతో గౌరవించుకొని, పూజించికొని ఆశీస్సులు పొందుదాయమని చిన్నారులకు సూచించారు. సమస్త జీవరాసికి మూలభూతమైన అమ్మవారిని ఘనంగా పూజించడం ఆనవాయితీ అని భారతీయతను, సంస్కృతిని, గోవును ప్రేమిద్దాం, అభిమానిద్దాం, పాటించి దైవానికి దగ్గరగా ధన్యులమౌదామని దైవజ్ఞశర్మ అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రాష్ట్ర పండుగగా జరుపుకొనే బోనాల జాతర కళాకారులను ప్రదర్శనలతో వేదికను ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, ప్రత్యేక ఆహ్వానితులు బహుముఖ ప్రజ్ఞాశీలి కరాటే కళ్యాణి, దైవజ్ఞశర్మ, సంస్థ అధ్యక్షురాలు లలితరావు తదితరులతో కలిసి వివిధ కళల 18మంది గురువులను ఘనంగా సత్కరించి, కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.



విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరుద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## డిఎస్సీ కింద 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

### కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగుల అరెస్టు

### సిఎం జోక్యం చేసుకోవాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డిఎస్సీ కింద 25 వేల టీచర్ పోస్టులు పెంచి భర్తీ చేయాలని, పరీక్షలకు 3 నెలలు సమయం కేటాయించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు, విద్యార్థులు సోమవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారు రోడ్డు మీద బైఠాయించారు. కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్ళడానికి ప్రయత్నించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో అనేక మంది నిరుద్యోగులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పిఆర్‌సి కమిటీ రిపోర్ట్‌లో పేర్కొందని, సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పగిళ్ళ సతీష్, రాందేవ్, నిఖిల్, ప్రీతమ్, స్వాతి, శశి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహబూబ్‌నగర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి

### ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాలపై సమీక్ష

### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ఫోకస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. సీఎం సొంత జిల్లా కావడంతో పాలమూరు అభివృద్ధికి ఫోకస్ పెంచారు. ఇందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరుగుతున్న మొదటి సమీక్ష సమావేశం కావడంతో ప్రజాప్రతినిధులే కాదు నాయకులు, ప్రజల్లోనూ ఉత్సాహం నెలకొన్నది. ఉమ్మడి జిల్లాలోని 14నియోజకవర్గాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి తయారు చేశారు. ప్రధానంగా ప్రాజెక్టులు, విద్యా, వైద్యం అనే అంశాలపై సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి సాగు,తాగు నీరు అందించేందుక చర్యలు చేపట్టారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాకు సాగునీటి, తాగునీటి కోసం ఉద్దేశించి రూ.35200కోట్ల భారీ అంచనా వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుంచి నీటి తోడి ఆరు ఎత్తిపోతల పథకాలకు అంజనగిరి, వీరాంజనేయ, వెంకటాద్రి, కురుమూర్తి రాయ,ఉదండాపూర్, లక్ష్మీదేవిపల్లి జలాశయాలకు నీటి ఎత్తిపోయండం ఉద్దేశం. రోజుకు 1.5టీఎంసీల చొప్పున 90 టీఎంసీలు ఎత్తిపోయాలన్నదే ప్రాజెక్టు లక్ష్యం. 2023 సెప్టెంబర్ 3న నార్లాపూర్ పంప్‌హౌజ్ వద్ద చేపట్టిన మొదటి పంప్ డ్రైరన్ విజయవంతమైంది. తొమ్మిది మోటార్లకు గానూ మొదటి మోటారు డ్రైరన్ ఇంజినీర్లు విజయవంతంగా పూర్తి చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్,నల్గొండ జిల్లాలోని 71మండలాలకు 1226 గ్రామాలకు తాగునీరు, 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించేందుకు డిజైన్ చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు వేగవంతం చేసే దిశగా సర్కారు అడుగులు వేయనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు మంగళవారం సిఎం ప్రాజెక్టు విషయంపై ప్రధానంగా సమీక్షించనున్నట్లు తెలిసింది.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు**

మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి మహబూబ్‌నగర్‌కు హెలీక్యాప్టర్‌లో బయలు దేరారు. 12.30గంటలకు మహబూబ్‌నగర్‌కు చేరుకుంటారు. 12.45గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నూతన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. 1.45గంటల నుంచి 4.45గంటల వరకు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో సమీక్ష. 4.45గంటలకు కలెక్టరేట్ నుంచి ఏఎస్ఎన్ గార్డెన్‌కు బయలుదేరుతారు. 5 గంటల నుంచి 5.45 గంటల వరకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమీక్ష. సాయంత్రం 6గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా తిరిగి బేగంపేటకు బయలుదేరి 6.30 గంటలకు చేరుకుంటారు.

## ఆరోగ్య సమాజమే వైద్యుల ధ్యేయం కావాలి

### రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 8, ప్రభాతవార్త :** సమాజహితం కోసం నిబద్ధత, వైద్యవృత్తిని అంకిత భావంతో పనిచేస్తున్న వైద్యోనారాయణ హరి .... వైద్యులు దైవంతో సమానమని, ఆరోగ్య సమాజమే వైద్యుల ధ్యేయం కావాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అందుకునే పురస్కారం ఒక మనిషికి ఆక్సిజన్ వంటిదని, మన సేవాధర్మాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ప్రజలకు తద్వారా సమాజానికి తమకు వీలైనంత ఎక్కువగా సముచిత సేవలందించాలని వకుళాభరణం వైద్యులను కోరారు. డాక్టర్లు ఆయా విభాగాల్లో అత్యున్నత ప్రమాణాలు, సేవానిరతి, నైపుణ్యత, ప్రజాసేవలను గుర్తించి జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని మథర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున రావు నిర్వహణలో వైద్యరత్న-2024 అవార్డులతో సత్కరించడం ఎంతో సబబుగా ఉందని వారి సేవలను అభినందించారు. మథర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరం ఏపి ప్రభుత్వ మాజీ విప్ రుద్రరాజు పద్మనాభరాజు సభాధ్యక్షతన జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసి డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి.చిన్నారెడ్డిలు విశిష్ట అతిథులు ప్రొఫెసర్ డి.కె.రెడ్డి, దైవజ్ఞశర్మ, సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయి నాథ్, సాయి కుమార్ తదితరులతో కలిసి వైద్యరంగంలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులను ఘనంగా సత్కరించి వైద్యరత్న పురస్కారాలను ప్రదానం శుభాభినందనలు తెలిపారు.



వైద్యరత్న అవార్డుగ్రహీతలతో వకుళాభరణం, చిన్నారెడ్డి, పద్మరాజు, మల్లికార్జున్‌రావు, దైవజ్ఞశర్మ తదితరులు

## బదలీ అయిన ఉపాధ్యాయుల విడుదలకు చర్యలు తీసుకోవాలి

### విద్యా శాఖ ముఖ్య కార్యదర్శికి యుఎస్‌పిసి, జాక్టో నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల బదలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను విడుదల చేసి పాఠశాలల్లో అవసరాలకి అనుగుణంగా సర్దుబాటు చేయాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ), జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్(జాక్టో) నేతలు సోమవారం సచివాలయంలో బుర్రా వెంకటేశంని కలిసి సమస్యలను వివరించారు. పలు అవాంతరాలను అధిగమించి ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను సజావుగా పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యా శాఖ అధికారులకి యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు అభినందనలు తెలిపారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియలో సమయాభావం, సాంకేతిక సమస్యల వలన కొందరు ఉపాధ్యాయులు నష్టపోయారని.. ఎస్‌జీటీ వెబ్ ఆప్షన్స్ సందర్భంలో అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేస్తూ ఖాళీలను బ్లాక్ చేయటం, సమయం తక్కువగా ఇవ్వటం, బదలీ అయిన అందరినీ రిలీవ్ చేయకపోవడం వలన పలువురు ఉపాధ్యాయులకి నష్టం కలిగిందన్నారు. పదోన్నతుల్లో నాన్ జాయినింగ్ లెఫ్ట్ ఓవర్ ఖాళీలకి రెండవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని, మల్టీజోన్-1, 1లలో ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని కోరగా.. అందుకు సంబంధించి నిర్ణయం తీసుకున్నామని త్వరలోనే షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారని యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు జంగయ్య,చావ రవి, సదానందంగౌడ్, అశోక్ కుమార్, నాగిరెడ్డి, లింగారెడ్డి, పోచ్య తదితరులు తెలిపారు.

## ఎసిబి అధికారులమంటూ ఎంపిడిఒకు టోకరా!

### రూ. 5లక్షలు వసూలు చేసిన కేటుగాళ్లు

### పోలీసులకు బాధితుడి ఫిర్యాదుతో నిందితులను పట్టుకున్న పోలీసులు

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

**తాండూరు, జులై 8, ప్రభాతవార్త :** ఏసీబీ అధికారుల మంటూ ముగ్గురు కేటుగాళ్ళు ఏకంగా ఎంపీడీఓకే టోకరా పెట్టారు. మీపై ఏసీబీకి ఫిర్యాదు వచ్చిందంటూ రూ.5లక్షలను వసూళ్ల చేశారు. తేరుకున్న బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చాకచక్యంగా నిందితులను గుర్తించి కటకటాలకు తరలించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పోలీస్‌స్టేషన్‌లో వెలుగులోకి వచ్చింది. ఇందకు సంబందించిన వివరాలను సోమవారం తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి మీడియాకు వెల్లడించారు. తాండూరు పట్టణం ముత్యాలగల్లికి చెందిన బండి లక్ష్మప్ప సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో ఎంపీడీఓగా పనిచేస్తున్నారు. గత నెల 18న గుర్తు తెలియని వ్యక్తులు లక్ష్మప్పకు ఫోన్ చేసి.. ఏసీబీ డిఎస్పీ అధికారులమంటూ.. మీపై ఏసీబీకి ఫిర్యాదు వచ్చిందని.. మీకు సంబందించిన పూర్తి సమాచారం మావద్ద ఉందని..నిందితులు సదరు అధికారికి రూ. 5లక్షలను డిమాండ్ చేశారు.

డబ్బులు ఇవ్వకుంటే మీపై కేసు నమోదు చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన ఎంపీడీఓ నిందితులు ఇచ్చిన 5 వేర్వేరు నెంబర్లకు ఫోన్ ఫే, గూగుల్ ఫే ద్వార రూ.5లక్షలను పంపించాడు. అనుమానం వచ్చిన ఎంపీడీఓ వెంటనే తాండూరు పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. నిందితులకు డబ్బులను పంపించిన ఫోన్‌పే, గూగుల్ పే నెంబర్ల ద్వార నిందితుల గురించి ఆరా తీశారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్‌కు చెందిన తరుణ్‌గౌడ్, అదే గ్రామానికి చెందిన ముజాహిద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా కొట్టాలపల్లి గ్రామానికి చెందిన నూతేటి జయక్రిష్ణగా పోలీసులు గుర్తించారు. సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు తాండూరు పోలీసులు మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో తరుణ్‌గౌడ్, ముజాహిద్ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు నూతేటి జయక్రిష్ణ పరారీలో ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులు ఒక్కొక్కరి వద్ద రూ. 50వేల చొప్పున రూ.1లక్ష నగదుతో పాటు రెండు సెల్ ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులపై ఆంధ్రప్రదేవ్ రాష్ట్రంలో 31కేసులు, తెలంగాణలో 3కేసులు ఉన్నాయని వెల్లడించారు. నిదితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహారించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ అంజద్, కానిస్టేబుళ్ల శివ, షబ్బీల్, సాయప్ప, మహేష్‌లను డిఎస్పీ అభినందించి రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

## మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా సదస్సులు

### 17 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ

### రాష్ట్ర వామపక్ష పార్టీల తీర్మానం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదదాడులకి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులను నిర్వహించాలని వామపక్ష పార్టీలు తీర్మానం చేశాయి. రాష్ట్రంలో బీజేపీ ఓట్లు- సీట్లు పెరిగిన నేపథ్యంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు సంబంధించిన సంస్థలు మైనారిటీల మీద దాడులు మరింత విస్తృతంగా చేస్తున్నాయని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. వామపక్ష పార్టీల సమావేశం సోమవారం ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశంలో సీపీఎం తరపున ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున ఈటీ నరసింహ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నుంచి రమ, రాంచందర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి గోవర్ధన్, ఎంసీపీఐ నుంచి వనం సుధాకర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి ఎం శ్రీనివాస్, ఆకుల పాపయ్య, ఎస్‌యూసీఐ(యూ) నుంచి రవితేజ, ఆర్ఎస్‌పీ నుంచి జానకిరాములు పాల్గొన్నారు. మెదక్ పట్టణంలో 4 గంటలపాటు ఆస్తుల విధ్వంసం చేయడంతోపాటు బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, జనగామ తదితర ప్రాంతాల్లో గోరక్షణ పేరుతో దాడులు చేశారని ఆక్షేపించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### దోమల నివారణ, డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు సీజనల్ వ్యాధుల, డెంగ్యూ జ్వరాల భారీన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోక్ అధికరులను అదేశించారు. ఈమేరకు సోమవారం సచివాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు , డిప్యూటీ కమిషనర్లు, ఆరోగ్యవిభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను పూర్తిస్థాయిలో అరికట్టడం, దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించడం, స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు, నాలాల్లో స్ప్రే ఆపరేషన్స్ చేపట్టడం , స్థానిక ప్రజా ప్రతినిధులు, మీడియా సహకారంతో డెంగ్యూ జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్, ప్రతికాలనీలో వాలంటీర్స్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుని ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని 268 బస్తీ దవాఖానాలను ప్రతిరోజు డిప్యూటీ కమిషనర్లు, సహాయక మెడికల్ అధికారులు సందర్శించి రోజువారీగా నమోదువుతున్న డెంగ్యూ జ్వరాల వివరాలను సేకరించి వాటి తీవ్ర పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జూన్ చివరకు 148 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదయ్యాయని గత సంవత్సరంతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఈసంవత్సరం కూడా కేసులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



జిహెచ్ఎంసి అధికారులతో సమావేశమైన దానకిశోక్,చిత్రంలో కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్అండ్‌బి భవన్‌లో సోమవారం మల్‌రెడ్డి రాంరెడ్డి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ కుమార్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్య తదితరులు మల్‌రెడ్డి రాంరెడ్డిని సత్కరించారు. ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్స్ మధుసూదన్‌రెడ్డి, మోహన్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు సమక్షంలో రాంరెడ్డి నియామకపత్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం పరితపించి, ప్రతి పేదోడి గుండెల్లో బతికున్న అమరుడు వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్లను ప్రకటించడం గర్వంగా ఉందన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం మరింత బాధ్యత పెంచిందన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

## డ్రగ్స్ కేసులో 'మా' సపోర్టు కావాలి

### అధ్యక్షుని కలిసి లేఖ సమర్పించిన నటి హేమ

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త :** బెంగళూరు డ్రగ్ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటి హేమపై మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) చర్యలు తీసుకుని అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసింది. బెయిల్‌పై బయటకు వచ్చిన ఆమె తాజాగా మూవీ అధ్యక్షులు మంచు విష్ణువర్ధన్‌కు ఒక లేఖ రాసింది. అంతేకాకుండా విష్ణును కలిసి స్వయంగా లేఖను అందచేసింది. దీంతో పాటు, తన డ్రగ్ పరీక్షకు సంబంధించిన రిపోర్డును కూడా దీంతో జత చేసింది. తాను దాదాపు దశాబ్ద కాలంగా మా అసోసియేషన్‌లో సభ్యురాలిగా ఉన్నానని, బైలా ప్రకారం ఎటువంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా సభ్యత్వం నుండి తొలగించడం సరికాదని లేఖలో పేర్కొంది. ఇటీవల తాను డ్రగ్ పరీక్ష చేయించుకుంటే అందులో నెగిటివ్ వచ్చిందని, త్వంలోనే పోలీసులు జరిపిన పరీక్షల వివరాలు బయటకు వస్తాయని తెలిపింది.

## ఎసిబి వలలో హవేలీ ఘనపూర్ ఎస్ఐ

**హావేలిఘనపూర్, జులై 8, ప్రభాత వార్త:** మెదక్ జిల్లా హవేలీఘనపూర్ ఎస్ఐ ఆనంద్‌గౌడ్ లంచం కేసులో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టు బడ్డాడు. గత నెల 27న గంగులు అనే వ్యక్తికి చెందిన ఇసుక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అన్ని పత్రాలు ఉన్నా వదిలిపెట్టేందుకు ఎస్ఐ లంచం డిమాండ్ చేశాడు. దీంతో గంగులు ఏసీబీని ఆశ్రయించాడు. ఇవాళ అతడి నుంచి ఎస్ఐ ఎజెంట్ మస్తాన్ రూ.20వేలు లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఐ ఆదేశం మేరకే తాను డబ్బును తిసుకున్నట్లు మస్తాన్ తెలిపారు. దీంతో ఎస్ఐపై కేసు నమోదైంది. ఇటీవల మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఏసీబికి పట్టుబడిన విషయం తెలిసిందే.



ఎబిసి చిక్కిన ఎస్ఐ ఆనంద్‌గౌడ్

## అప్‌గ్రెడేషన్ తర్వాత పదోన్నతులు పొందని భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్ఎల్‌టిఎ-టిఎస్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణలో జూన్‌లో జరిగిన భాషా పండితుల అప్‌గ్రేడేషన్ తరువాత పదోన్నతులు పొందని భాషా పండితులకి పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయం సంస్థ-తెలంగాణ రాష్ట్రం (ఎస్ఎల్‌టీఏ- టీఎస్) పాఠశాల విద్య డైరక్టర్‌కి విజ్ఞప్తి చేసింది. ఇందుకి సంబంధించి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గౌరీశంకర్, నాయకులు మద్రిపల్లి రమేష్, కానుగుల భద్రయ్య సోమవారం పాఠశాల విద్య డైరక్టర్‌ని సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 8630 తెలుగు, హింధీ, ఉర్ధూ భాషా పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్‌గా ఉన్నతీకరించే క్రమంలో జిల్లాల వారీగా ఎదురైన వివిధ సమస్యలను పరిశీలించాలని కోరారు. 317 జీవో, స్పౌజ్ కేటగిరీ, వీడో కేటగిరీ, ముచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్, రోస్టర్ పాయింట్స్ మొదలగు అంశాలను పరిశీలించి, క్రోడీకరించడంలో ఏర్పడిన అసంతులనం వలన పండితుల పదోన్నతులలో కొందరు పదోన్నతి పొందలేకపోయారని తెలిపారు. కావున జిల్లాల వారీగా తుది జాబితాలో జరిగిన లోపాలను గుర్తించి, పరిశీలించి సరిదిద్ది పదోన్నతి కోల్పోయిన వారికి సత్వర న్యాయం చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో పదోన్నతులు పొందని భాషా పండితులు ఎందరు ఉన్నారో వారికి సరిపడ స్కూల్ అసిస్టెట్ భాషల ఖాళీలు ఆయా జిల్లాల్లో ఉన్నాయన్నారు.

# ఛాంపియన్ ట్రోఫీకి నో!



## ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

## భారత్ షాక్‌తో టెన్షన్‌లో పాక్

## దాయాది దేశానికి వెళ్లేందుకు ఇష్టపడని కేంద్రం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసింది. ఇప్పుడు ఐసిసి తన తదుపరి టోర్నమెంట్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఐసిసి టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (సిసిబి) ఎలాంటి లోటుపాట్లను అనుమతించ దలుచుకో లేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. దీని కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు షెడ్యూల్ ప్రతిపాదనను కూడా పంపించింది. దీని ప్రకారం ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ 2025 ఫిబ్రవరి 19వ తేదీ నుండి నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య లాహోర్‌లో మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా చేసేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇంతలోనే పాకిస్థాన్‌కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు పెద్ద షాక్ ఇచ్చింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు టెన్షన్‌లో పడినట్లు సమాచారం. క్రికెట్‌లో భారత్ జట్టు అత్యున్నత స్థాయిని కలిగి ఉంది. టోర్నమెంట్‌లో టీమిండియా ఎక్కడ ఆడినా కరెన్సీ వర్షం కురుస్తుంది. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ అవకాశాన్ని వదులుకోవాలను కోవడం లేదు.

అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా తన శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్‌ను ఒప్పించేందుకు ఒకే వేదికలో మ్యాచ్‌లను ఆడించేందుకు ప్లాన్ చేసింది. ఇది ఇలా ఉండగా, టీమిండియాను పాకిస్థాన్‌కు పంపించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సుతారమూ ఇష్టం లేదు. ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్ క్రికెట్ బోర్డుతో ఇంకా ఎటువంటి చర్చలూ జరపలేదు. అయితే అక్కడకు టీమిండియా వెళ్లేందుకు ఆసక్తి లేదనేటట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు భారత్ క్రికెట్ బోర్డు సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం కూడా టీమిండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఎంతమాత్రం కనిపించడం లేదు.

టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడానికి రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలే ప్రధాన కారణం. భారత్, పాకిస్థాన్ మధ్య చాలా కాలంగా వైరం కొనసాగుతోంది. భారత్‌లో తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అన్ని సంబంధాలను రద్దు చేయాలని కేంద్రం గతంలోనే నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా ఆటగాళ్ల భద్రతపై భారత్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. అందువల్లే ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. 2008 నుండి భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. గత 16 ఏళ్లలో రెండు జట్ల మధ్య ఒకే ఒక సిరీస్ జరిగింది.



# పాక్‌లో ముక్కోణపు సిరీస్

## దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ:** వన్డేల్లో ముక్కోణపు సిరీస్ (ట్రై సిరీస్) చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జరగనుంది. టీ 20 క్రికెట్ ఎక్కువైన తర్వాత వన్డేల పైనే ఆసక్తి చూపించడం మానేశారు. దీంతో ట్రై సిరీస్‌ను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ ట్రయాంగిల్ సిరీస్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మళ్లీ శ్రీకారం చుట్టింది. పాక్ వేదికగా 2025లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో ముక్కోణపు రిసీస్‌ను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారికంగా వెల్లడించింది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఫిబ్రవరి నెలలో ఈ సిరీస్ జరగనుంది. ఈ ముక్కోణపు సిరీస్‌కు షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రకటించింది. ఈ సిరీస్‌లో భాగంగా మొత్తం 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన నుండి 14వ తేదీ వరకూ ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లపై ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో పాక్-న్యూజిలాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. అలాగే 10వ తేదీన ముల్తాన్‌లో న్యూజిలాండ్-దక్షిణాఫ్రికాకు మధ్య, 12వ తేదీన పాకిస్థాన్-దక్షిణాఫ్రికాకు మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 14వ తేదీన ఫైనల్ జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రాక్టీస్‌గా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ ముక్కోణపు సిరీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మరోపక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. 2017 తర్వాత మొదటిసారి ఈ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీ నిర్వహించనున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, క్రికెట్ సౌతాఫ్రికా (సిఎస్ఎ) ఛైర్మన్ మిస్టర్ లాసన్ నైడూ, న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జెడ్‌సి) ఛైర్మన్ మిస్టర్ రోజర్ ట్వోస్ కలిసి మార్చి 15వ తేదీన చర్చలు జరిపారు. ఈ చర్చల్లో పాక్ క్రికెట్ బోర్డు ట్రై సిరీస్‌ను ప్రతిపాదించింది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 2008లో బంగ్లాదేశ్‌లో ముక్కోణపు సిరీస్‌లో ఆడింది. ఈ సిరీస్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి.



## పవర్ లిఫ్టింగ్‌లో తెలంగాణ అమ్మాయికి స్వర్ణం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ పోటీల్లో సత్తా చూపిన తెలంగాణ అమ్మాయికి పసిడి పతకం లభించింది. దక్షిణాఫ్రికాలోని పోచఫ్‌స్ట్రూమ్ వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గిరిజన అమ్మాయి తేజావత్ సుకన్యాబాయి స్వర్ణ పతకాన్ని సాధించింది. మహిళల 76 కిలోల విభాగంలో పోటీ పడ్డ సుకన్య భారత్ దేశానికే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది.

## ప్యారిస్ డైమండ్ లీగ్‌లో రికార్డు బద్దలు కొట్టిన అవినాష్



**న్యూఢిల్లీ:** భారత్ స్టీపుల్ ఛేజ్ రన్నర్ అవినాష్ సేబుల్ ప్యారిస్ డైమండ్ లీగ్ బద్దలు కొట్టాడు. పారిస్‌లో జరిగిన పురుషుల 3000 మీటర్ల పందెంలో అవినాశ్ కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనపరిడాడు. ఈ పందెంలో 8 నిముషాల 9.91 సెకన్లలో ఆరవ స్థానంలో నిలిచి తన స్వంత 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ జాతీయ రికార్డును బద్దలుకొట్టాడు. 29 ఏళ్ల అవినాష్ 2022లో తన మునుపటి మార్కు 8:11.20ని దాదాపు ఒకటిన్నర సెకన్ల తేడాతో ఈ సారి మెరుగ్గా చేశాడు. కెన్యాకు చెందిన అమోస్ సెరెమ్ 8:02.36ని ఫొటో ఫినిష్ చేసిన తర్వాత ఇథియోపియాకు చెందిన అబ్రమ్ సిమ్ వ్యక్తిగత సమయం 8:02.36తో మొదటి స్థానంలో నిలిచాడు. మరోకెన్యా, అబ్రహం కిబివోట్ 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మరియు 2022 కామన్‌వెల్త్ గేమ్స్‌లో స్వర్ణ విజేత 8:06.70 సమయంతో మూడోస్థానంలో నిలిచాడు.

## వరల్డ్ ఛాంపియన్‌లో పాక్ జైత్ర యాత్ర

### ఇంగ్లండ్‌పై నాల్గవ విజయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో పాకిస్థాన్ ఛాంపియన్స్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. కాగా పాక్‌కు ఇది వరుసగా నాలుగో విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. పాక్ బ్యాటర్లలో షోయాబ్ మక్సూద్ 64 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, షోయబ్ మాలిక్ 21 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మీకర్ 2 వికెట్లు పడగొట్టగా, మాగ్‌డి, స్కోఫీల్డ్ తలా వికెట్ సాధించారు. ఇక 197 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 117 పరులకే కుప్పకూలింది. పాక్ బౌలర్లలో స్పిన్నర్ అజ్మల్ 4 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, రజాక్ రెండు, సోహైల్ ఖాన్, మాలిక్ తలా వికెట్ సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ఫిల్ మాస్టర్డ్ 30 పరుగులతో అధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు.

## యూరో కప్‌లో సెమీస్ బెర్తులు ఖరారు



**న్యూఢిల్లీ:** జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ-2024లో సెమీ ఫైనల్ బెర్త్‌లు అధికారికంగా ఖరారయ్యాయి. స్విట్జర్లాండ్‌తో ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం సాధించిన ఇంగ్లండ్ మూడో జట్టుగా సెమీస్‌కు అర్హత సాధించింది. అలాగే మరో మ్యాచ్‌లో టర్కీని ఓడించి నెదర్లాండ్స్ నాలుగో జట్టుగా సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇంగ్లండ్-స్విడ్జర్లాండ్ మ్యాచ్ నిర్ణీత సమయానికి 1-1తో సమమైంది. కానీ పెనాల్టీ షూటౌట్‌లో ఇంగ్లండ్ 5 గోల్స్ చేయగా, స్విస్ జట్టు 3 గోల్స్‌కే పరిమితమై ఓటమి చవి చూసింది. మరోవైపు నాలుగో క్వార్టర్స్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 2-1తో టర్కీని ఓడించింది. కాగా యూరో కప్ సెమీ ఫైనల్స్‌లో నెదర్లాండ్స్ అడుగు పెట్టడం 20 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇక సెమీ ఫైనల్స్ బెర్త్‌లకు ఇప్పటికే ఫ్రాన్స్, స్పెయిన్‌లు ఖరారు చేసుకున్నాయి. ఇక ఈ నెల 9వ తేదీన జరిగే తొలి సెమీ ఫైనల్లో స్పెయిన్-ఫ్రాన్స్, 10వ తేదీన జరగనున్న రెండో సెమీఫైనల్లో ఇంగ్లండ్-నెదర్లాండ్స్ మధ్య పోటీ జరగనున్నాయి.

# ఉద్యోగ కల్పనపై నిర్మలమ్మ ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 8:** జులై 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై, ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవలే వెల్లడించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న యూనియన్ బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పన వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు.

అంతేకాకుండా ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో నిర్ణయించిన జిడిపిలో 5.1శాతం ద్రవ్యలోటు లక్ష్యానికి కట్టుబడి ఉంటుందని దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి



సంబంధించిన విస్తారమైన ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్, సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన ఉంటుందని భారతదేశ ప్రధాన ఆర్థిక వేత్త శాంతను సేన్ గుప్తా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది వేగంగా వృద్ధి చెందుతున్నప్పటికీ, ఉద్యోగాల కల్పనలో మాత్రమే వెనకబడింది. రాబోయే దశాబ్దంలో 7శాతం జిడిపి వృద్ధి కూడా ఉద్యోగ అవసరాలను పూర్తిగా తీర్చలేకపోవచ్చని ప్రముఖ ఆర్థిక వేత్త ఒక నోట్ ద్వారా తెలిపారు. 7శాతం వృద్ధిరేటు 80 లక్షల నుంచి 90 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది. నిజానికి కావాల్సిన ఉద్యోగాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని అభిప్రాయపడ్డారు. ఈ యేడాది జరిగిన జాతీయ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. మిత్రపక్షాల సహాయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. పోస్ట్ పోల్ సర్వేలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణంగానే బిజెపి అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయిందని వెల్లడించాయి. అంతేకాకుండా ప్రతిపక్షం కూడా దేశంలో నిరుద్యోగ సమస్య గురించి చెబుతూనే ఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్‌లో ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ఉండే ప్రతిపాదనలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య..

**న్యూఢిల్లీ, జులై 8:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ ప్లాట్‌ఫామ్ జెరోదాలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ దృష్టికి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియావేదికగా తమ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. యాప్‌లో సోమవారం ఉదయం ప్లేస్ చేసిన ఆర్డర్లు ఎగ్జిక్యూట్ కాలేదని జెరోదా యూజర్లు ఫిర్యాదు చేశారు. క్యాన్సిల్ చేసి డబ్బు వాపస్ తీసుకోవడానికి వీలు కాలేదని తెలిపారు. ఆర్డర్ ప్రాసెసింగ్‌లో ఉన్నందున డబ్బు ఉపసంహరించుకోలేరని చూపినట్లు వివరించారు. వీటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను యూజర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో జెరోదా కీవర్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. సాంతికేక సమస్య తలెత్తినట్లు జెరోదా సైతం ధ్రువీకరించింది. తమ యూజర్లలో కొంతమంది ఆర్డర్ స్టేటస్‌ను కొంతసేపు తెలుసుకోలేకపోయారని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించామని వెల్లడించింది. ఇప్పుడంతా సజావుగానే సాగుతోందని తెలిపింది. సమస్య తలెత్తిన ఆర్డర్ల స్టేటస్‌లను



అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ సమస్యపై విచారణ వ్యక్తం చేసిన సంస్థ, యూజర్లకు క్షమాపణలు చెప్పింది. గత తొమ్మిది నెలల్లో జెరోదాలో ఇలా సాంకేతిక సమస్యలు తలెత్తడం ఇది ఆరోసారి. జూన్‌లో యూజర్లు రెండు సార్లు సమస్యను ఎదుర్కొన్నారు. కొన్నిసార్లయితే, అసలు యాప్ పనిచేయకుండా పోయింది. జూన్ 3న మార్కెట్లు రికార్డు గరిష్టాల వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఆ రోజు కూడా జెరోదాలో సమస్య తలెత్తింది. దీంతో యాప్ పనితీరుపై యూజర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## పాక్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో భారీ అగ్ని ప్రమాదం..



**ఇస్లామాబాద్, జులై 8:** కరాచీలోని పాకిస్థాన్ స్టాక్ ఎక్ఛేంజ్ (పిఎస్ఎక్స్) భవనంలో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. 4వ అంతస్తులో భారీగా మంటలు చెలరేగినట్లు తెలిసింది. అగ్నిమాపక దళానికి చెందిన పలు వాహనాలు మంటలను ఆర్పే పనిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ట్రేడింగ్ కార్యకలాపాలు నిలిపివేసినట్లు నివేదికలు వెలువడ్డాయి. కరాచీ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ కూడా కార్యకలాపాలు నిలిపివేసినట్లు పేర్కొంది. ఈ ప్రమాదం నుంచి వ్యాపారులందరూ సురక్షితంగా రక్షించబడినట్లు వార్తలు వచ్చాయి. పరిస్థితి అదుపులో ఉందని, ఉద్యోగులు తమ కార్యాలయాల్లోకి తిరిగి ట్రేడింగ్ ప్రారంభం కావడానికి ఒక గంట ముందు మంటలు చెలరేగగా, భవనం లోపలికి వెళ్లేందుకు అనుమతించామని ఎక్ఛేంజ్ నోటీసులో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం తిరిగి ట్రేడింగ్ ప్రారంభమైనట్లు వెల్లడించింది. అయితే అనేక బ్రోకరేజ్ సంస్థలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు రిపోర్టు చేశాయి. కరాచీలోని ఆరిఫ్ హబీబ్ వద్ద సంస్థాగత ఈక్విటీ సేల్స్ హెడ్ బిలాల్ ఖాన్ ఈ మేరకు వెల్లడించినట్లు ఒక నివేదిక తెలిపింది. ఉద్యోగులను అనుమతించలేదని డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ సిఇఒ హుమాయున్ జావేద్ తెలిపారు. బ్రోకరేజ్ హౌస్‌లలో ఒకదానిలో ఈ మంటలు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఇంట్రాడేలో కాస్త కోలుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొగా, ఐటిసి, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు దన్నుగా నిలిచాయి. ఇటీవల ఈక్విటీలు గరిష్టాలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపుతుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 36.22 పాయింట్ల నష్టంతో



79,960.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 3.30 పాయింట్లు నష్టపోయి 24,320.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

## పిసి జ్యుయెల్లర్స్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 8:** పిసి జ్యుయెల్లర్స్ షేర్లు సోమవారం ఇంట్రాడేలో 10శాతం ర్యాలీ చేశాయి. దీనికి అసలు కారణం కంపెనీ బకాయిల చెల్లింపుల కోసం సమర్పించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదం తెలిపడమే. ఇదే విషయాన్ని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజీలకు వెల్లడించింది. గతంలో ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రుణ చెల్లింపులకు ఇలాంటి ప్రతిపాదనను ఆమోదించిన సంగతి విదితమే. వాస్తవానికి జ్యుయెల్లరీ బ్యాంకుల కన్సార్టియంకు తన రుణ బకాయిలను చెల్లించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ మార్గాన్ని ఎంచుకుంది. కంపెనీ రుణాల చెల్లింపుకు మార్గం సుగమం కావడంతో సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేరులన లాభంతో రూ.56 రేటు వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఆ తర్వాత క్రితం ముగింపు ధర నుంచి 10శాతం పెరిగి గరిష్టంగా రూ.56.19కి చేరి అప్పర్ సర్క్యూట్ తాకాయి. ఇన్వెస్టర్లు కంపెనీ షేర్లను కొనేందుకు భారీగా ముందుకు రావడంతో ఈ పరిస్థితి నెలకొంది. స్టాక్ రేటు పెరుగుదల తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,600 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ కింద నగదు చెల్లింపులతో పాటు ఈక్విటీ రూపంలో రుణ చెల్లింపు ఉంటుందని వెల్లడైంది. దీనితో పాటు బ్యాంకుల వద్ద ఉన్న సెక్యూరిటీలు, తనఖా ఆస్తుల విడుదలకు సంబంధించిన నిబంధనలు కూడా చేర్చబడ్డాయి. గడచిన యేడాది కాలంలో పిసి జ్యుయెల్లర్స్ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 72 శాతం రాబడిని అందించింది. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.48.49 కోట్లుగా ఉంది. కంపెనీ మొత్తం రుణాల వివరాలనుపరిశీలిస్తే, 2021-22 వార్షిక నివేదిక ప్రకారం ఎస్‌బిఐకి రూ.1,060 కోట్లు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు రూ.530 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.478కోట్లు, ఇండియన్ బ్యాంకు రూ.226 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే కంపెనీ పైన పేర్కొన్న బ్యాంకులతో సహా దేశంలో మొత్తం 14 బ్యాంకుల నుంచి రుణాలను పొందింది. మార్చి 2024 చివరి నాటికి కంపెనీలో ప్రమోటర్లు 54.53శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 45.47 శాతం వాటాను పబ్లిక్ ఇన్వెస్టర్లు హోల్డ్ చేస్తున్నారు.



# వాణిజ్యం

## శాంసంగ్ ఉద్యోగుల సమ్మె

**సియోల్, జులై 8:** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజంచరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతనపెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలంకావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్‌కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 యేళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్కరోజు సమ్మె జరిగింది. తాజాగా జులై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్‌కు 38 కిలో మీటర్ల దూరంలోని హ్వాసియోంగ్‌లోని శాంసంగ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5వేల మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్



కుక్ తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కనపెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3శాతం వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదటచెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28వేల మందికిపైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులుఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికిప్రథమార్థం పనితీరు సంబంధిత బోనస్‌లను ప్రకటించడం ద్వారా కార్మికులసమ్మె ప్రయత్నాన్నిభగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కానీ వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75శాతం గతంలోసాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగాఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత ఛైర్మన్, ప్రస్తుత అధినేత జేవైలీ తండ్రి లీ కున్ హీ యూనియన్ల ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.